RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



09 జనవరి 2025 గురువారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:188

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

### స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి

### త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం

### జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**

రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ౹ాతీుయిఖఎష్ట్రుఋుఅ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు. మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ %తీవఎషీ% ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది.. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది ... భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. ప్రధానమంత్రి %జూఎ ఎబంబఎ% పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది.. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. %ఇస్త్ర తీవఎషీ% పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని... దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, జిల్లా కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ డివిజన్ లో పర్యటించిన మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి







**కూకట్ పల్లి ప్రజాబలం ప్రతినిధి :హైదరాబాద్ జనవరి08** :-కూకట్ పల్లి జోన్ కూకట్ పల్లి మూసాపేట్ సర్కిల్ లో గల పలు డివిజన్ లో పర్యటించిన మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి

సమస్యలను అడిగి తెలుసుకొని అక్కడిక్కడే పరిష్కారం చేసున్న మేయర్.

క్షేత్ర స్థాయిలో మౌళిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేయాలని అధికారులకు ఆదేశాలు.

బాలానగర్ డివిజన్ లో వినాయకనగర్, రాజీవ్ గాంధీ నగరాల్లో గల నాల పనులను పరిశీలన ప్రమాదాలు సంభవించకుండా భద్రత చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు.

లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు.అల్లపూర్ డివిజన్ లో పలు పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించిన మేయర్.సఫ్దర్ నగర్ సీవారేజ్ లైన్, రోడ్డు కు , రాజీవ్ గాంధీ నగర్ సి బ్లాక్ లో సివరేజ్ పనులకు, కాంపౌండ్ వాల్ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్, కమ్యూనిటీ హాల్ సర్వేనంబర్ 18 స్థలంలో నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగు అధికారులకు ఆదేశాలు

క్యాబా మజీద్ వద్ద మురికి నీరు కాల్వ పనులకు కూడా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన మేయర్.

ఈ సందర్భంగా మేయర్ క్షేత్ర స్థాయిలో ఎదుర్కుంటున్న సమస్యలను తెలుసుకొని ఆక్కడికక్కడ పరిష్కారం చేసిన మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి.

## నాతో పాటు న్యాయవాదిని అనుమతించండి - హైకోర్టులో కేటీఆర్ లంచ్ మోషన్ పిటిషన్



హైదరాబాద్, జనవరి 8ఫార్ములా-ఈ కార్ రేసు కేసు విచారణలో వేగం పెంచారు. దీంతో మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్ విచారణకు న్యాయస్థానం అనుమతించింది. ఏసీబీ విచారణకు తన న్యాయవాదిని అనుమతించాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.గురువారం విచారణకు రావాలని ఏసీబీ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలోఆయన న్యాయస్థాన్ని ఆశ్రయించారు.

ఈ నెల 6న కేటీఆర్‌ను ఏసీబీ విచారణ చేయాల్సింది.కానీ తన న్యాయవాదిని అనుమతించనందున హాజరుకాలేనంటూ ఆయన ఏసీబీ కార్యాలయానికి వచ్చి మరీ తిరిగి వెళ్లడంతో విచారణ జరగలేదు. దాంతో ఏసీబీ అధికారులు అదే రోజు కేటీఆర్‌కు? మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈ నెల 9న విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొన్నారు. ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ ఏ1గా ఉన్నారు.

**ఏసీబీ విచారణకు అరవింద్‌కుమార్ హాజరు** : ఈ కేసులో ఏ2గా ఉన్న అరవింద్‌కుమార్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. హెచ్?ఎండీఏ నుంచి ఎఫ్ఈవోకు హెచ్?ఎండీఏ చీఫ్ ఎగ్జిక్యూటివ్ బీఎల్ఎన్ రెడ్డి ద్వారా అరవింద్ కుమార్ నిధులు బదిలీ చేశారన్న ఆరోపణలున్నాయి. మరోవైపు ఇదే కేసులో బీఎల్ఎన్ రెడ్డి ఈడీ విచారణకు హాజరయ్యారు. 45కోట్ల 71 లక్షలు విదేశీ సంస్థకు బదిలీ చేసిన వ్యవహారంలో మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ దర్యాప్తు చేస్తోంది.

## సింగరేణికి స్పెషల్ క్యాంపెన్ 4.0 పురస్కారం

వార్త 12 లో

ప్రజాబలం

09 జనవరి 2025 గురువారం

# వికసిత్ భారత్ సాధనలో ప్రవాస భారతీయుల పాత్ర

09 జనవరి 1915న ప్రవాసీ భారతీయుడైన మహాత్మాగాంధీ దక్షిణ ఆఫ్రికా నుంచి తిరిగి తన జన్మ భూమికి చేరిన రోజుకు గుర్తుగా ప్రతి ఏట 09 జనవరిన "ప్రవాసీ భారతీయుల దినోత్సవం లేదా ప్రవాసీ భారతీయ దివస్ లేదా నాన్-రెసిడెంట్ ఇండియన్స్ డే"గా 2003 నుంచి పాటించడం జరుతున్నది. ప్రవాసీ భారతీయుల నైపుణ్యాలు, మేధస్సు, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం, సంపదలను తమ జన్మభూమి అభివృద్ధికి వినియోగించడాన్ని ప్రోత్సహించడం, ప్రవాసాలను సాదరంగా ఆహ్వానించడం, భారత అభివృద్ధికి కృషి చేసిన ప్రవాసీలను సన్మానించడం లాంటి అంశాలను చర్చించే వేదికగా ప్రవాసీ భారతీయుల దినోత్సవం ఉపయోగపడుతున్నది. ప్రవాసీ భారతీయ దివస్ నేపథ్యంలో న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రిత్వ శాఖ "వికసిత్ భారత్ సాధనకు ప్రవాసీ భారతీయుల పాత్ర" అనబడే ప్రత్యేక సదస్సును 07 - 09 జనవరి వరకు నిర్వహించడం కూడా కొనసాగుతున్నది. ప్రవాసీ భారతీయులతో పాటు భారతీయ మూలాలు కలిగిన వ్యక్తులు (పరసన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజిన్, పిఐఓ) కూడా భారత దేశంలో పెట్టుబడులు పెట్టి దేశాభివృద్ధికి చేయూతనివ్వడం నిరంతరం కొనసాగాలని ప్రభుత్వం, పౌర సమాజం కోరుకుంటున్నది. సంస్కృతులు, వాణిజ్యం, టెక్నాలజీ, ఇన్నొవేషన్, సృజన మెండుగా ఉన్న దేశభక్తి కలిగిన ప్రవాసీ భారతీయులు 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనకు దోహదపడాలనే సదుద్దేశంతో ఎన్ఆర్ఐలను ప్రోత్సహిస్తూ రెడ్ కార్పెట్ ఆహ్వానం పలుకుతోంది. 2024 వివరాల ప్రకారం 15 మిలియన్ల ప్రవాసీ భారతీయులు, మరో 20 మిలియన్ల భారత మూలాలు కలిగిన పిఐఓలు పలు అభివృద్ధి చెందిన దేశాల్లో స్థిరపడి ఉన్నారు. అత్యధిక ప్రవాసీ భారతీయులు కలిగిన దేశంగా అమెరికా ప్రసిద్ధిగాంచింది. అమెరికాలో 44.6 లక్షలు, యూఏఈలో 35 లక్షలు, మలేసియాలా 29.14 లక్షలు, కెనడాలో 28.76 లక్షలు, సౌథీ అరేబియాలా 24.64 లక్షల ప్రవాసీ భారతీయులు ఉన్నారని తెలుస్తున్నది. 'మేధో వలస' లేదా 'బ్రెయిన్ డ్రేయిన్' అనబడే పదాన్ని తొలిసారి యూకెలో 1960లో ప్రయోగించారు. నైపుణ్యం, ఉన్నత విద్య ప్రమాణాలు కలిగిన యువత ఉన్నత భవితకు తమ దేశాన్ని వదిలి అభివృద్ధి చెందిన దేశాలకు వలస పోవడాన్ని 'మేధో వలస లేదా హూమన్ క్యాపిటల్ ఫ్లైట్' అని అంటున్నారు. అభివృద్ధి చెందుతున్న యువభారతం నుంచి ఆకర్షణీయ వేతనాలు, ఉద్యోగ అవకాశాలు, ఉన్నత ప్రమాణాలు కలిగిన యూనివర్సిటీల విద్యా బోధనలు, అత్యాధునిక శాస్త్ర సాంకేతిక పరిశోధనలకు అవకాశాలు, ఉత్తమ జీవనశైలి, సులభ వీసా విధానాలు, రూపాయి విలువ పతనం, రాజకీయ స్థిరత్వం లాంటి కారణాలతో భారత యువత లక్షల సంఖ్యలో ప్రతి ఏట అభివృద్ధి చెందిన దేశాలకు వలస పోవడం, అక్కడే స్థిరపడి ప్రవాసీ భారతీయులుగా మారడం జరుగుతోంది. ఉన్నత విద్యకు మాత్రమే కాకుండా నైపుణ్యం, సృజనశీల మేధస్సు కలిగిన వ్యక్తులుకూడా విదేశాలకు వెళ్లి అక్కడే స్థిరపడడం కూడా కొనసాగుతున్నాయి. భారత్‌లో విద్యా ప్రమాణాలు తగ్గడం, పరిశోధనాలయాల కొరత, నిరుద్యోగం, వేతన వ్యత్యాసాలు, రాజకీయ అస్థిరత్వం, జీవనశైలి ప్రమాణాలు తగ్గడం, ఆర్థిక అవకాశాలు మూతపడడం లాంటి కారణాలు కూడా యువత విదేశీ పయనాలకు దోహదపడుతున్నాయి. అమెరికాలో 12 శాతం శాస్త్రవేత్తలు, 38 శాతం వైద్యులు, 36 శాతం నాసా ఉద్యోగులు ప్రవాసీ భారతీయులే అని తెలిసి ఆశ్చర్యపోతున్నాం. అంతే కాకుండా మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల్లో 34 శాతం, ఐబిఎంలో 28 శాతం, ఇంటెల్‌లో 17 శాతం, గూగుల్‌లో 12 శాతం ఉద్యోగులు ప్రవాసీ భారతీయులే అని తెలుసుకోవాలి. మేధో వలసలో ప్రథమ స్థానం భారత్ చేజిక్కించుకుంది. 2022 ఏడాదిలో 7.7 లక్షల యువత విద్య కోసం విదేశాలకు వెళుతున్నారు. 2024లో దాదాపు 1.8 మిలియన్ల భారతీయ యువత చదువుల నిమిత్తం విమానయానం చేసారని తెలుస్తున్నది. 2014 నుంచి నేటి వరకు 23,000 మిలియనీర్లు భారత్‌ను వదిలి విదేశాలకు వెళ్లి స్థిరపడ్డారు. మేధో వలసను తగ్గించడానికి మన యూనివర్సిటీ విద్యా ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయి వరకు పెంచడం, తిరిగి వచ్చే ప్రవాసీ భారతీయులకు పన్ను రాయితీలను ఇవ్వడం, పేటెంట్ పొందే వారికి పన్నులు తగ్గించడం లాంటివని కల్పించాలని సూచిస్తున్నారు. భారత దేశ అమూల్య వనరు అయిన మేధావులు, నైపుణ్యం కలిగిన టెక్నోక్రాట్లు, ప్రొఫెషనల్స్ దేశాన్ని వదిలి వెళ్లడం జన్మభూమికి తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తున్నది. అదే విధంగా నిరంతరం మేధో వలస కొనసాగితే దేశ సామాజిక-ఆర్థిక సమగ్రాభివృద్ధికి తీవ్రమైన విఘాతం కలుగుతుందని తెలుసుకోవాలి. మేధో వలస వల్ల స్వదేశంలో ఇన్నొవేషన్, పరిశోధనలు, సుస్థిరాభివృద్ధి కుంటుపడుతుంది. మేధో వనరు వలస వల్ల దేశానికి కొంత ఆర్థిక చేయూత లభిస్తే అది కొంత వరకు ఊరటను ఇస్తుంది. ఒక మొక్కను నాటి, సకల పరిచర్యలు చేసి, నీరు పోసి, ఎరువు వేసి పెంచిన తర్వాత పండ్లు లభించే స్థాయిలో దానిని మరోకరు ఇవ్వడం ఎంత బాధను కలిగిస్తుందో అంతే నష్టాన్ని మేధో వలస కూడా జన్మభూమికి చేస్తుందని తెలుసుకోవాలి. మేధో వలస వల్ల అభివృద్ధి చెందిన దేశాలకుపెట్టుబడి పెట్టకుండానే 'రెడీ టు యూజ్ స్కిల్డ్ యూత్' ఉచితంగా లభిస్తున్నది. 18వ ప్రవాసీ భారతీయ దినం వేదిక భారత దేశానికి, ప్రవాసీ భారతీయులకు మధ్య వారధిగా నిలవాలని, ప్రవాసీ పౌర సమాజం తిరిగి తమ దేశంలో మేధోపరమైన, ఆర్థికపరమైన పెట్టుబడులు పెట్టి భారతాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి చేర్చడానికి తమ వంతు కృషి చేయాలని కోరుకుందాం. మన ప్రవాసీలను ప్రేమతో ఆలింగనం చేసుకుందాం.

# జనం మెచ్చిన నాయకుడు జననేత మైనంపల్లి హనుమంతరావు ఘనంగా జన్మదిన వేడుకలు...





**మనోహరాబాద్, జనవరి 8 (ప్రజాబలం న్యూస్):-** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో జనం మెచ్చిన నాయకుడు జననేత మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జన్మ దిన వేడుకల్లో భారీగా తరలివచ్చిన ప్రజాప్రతినిధులు కార్యకర్తలు నాయకులు... ముందుగా ర్యాలీగా వస్తు కళ్ళకల్ బంగారం దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించి అమ్మవారి దీవెనలు పొందినారు. అనంతరం మనోహరాబాద్ మండల కేంద్రంలోని తాజా మాజీ సర్పంచుల పోరం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షుడు చిటుకుల మహిపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన స్టేజి వద్ద బర్త్డే కేకును కట్ చేసినారు ఘనంగా శాలవాలతో సన్మానించినారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు, ఈ జన్మదిన వేడుకల్లో చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా నాయకులు చిటుకుల మహిపాల్ రెడ్డి వీరితోపాటు కాంగ్రెస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, భారీగా పాల్గొని విజయవంతం చేశారు.

# కేంద్ర మరియు రాష్ట్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
## జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ దిశ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్









**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 8:**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు పరుస్తూ బలహీనవర్గాల ప్రజలకు చేయూతనందించడంతో పాటు, జిల్లాను అభివృద్ధి దిశగా నడిపించడమే కాకుండా సమస్యలను చర్చించడానికి కాకుండా పరిష్కరించడానికి సమావేశమవ్వాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ దిశ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ తెలిపారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ దిశ సమావేశానికి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ దిశ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ హాజరై అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు మేడ్చెల్ ఎంఎల్ఎ మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎంఎల్ఎ మర్రిరాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ ఎంఎల్ ఎ బండాం లక్ష్మారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎంఎల్ఎ వివేకానంద, శేర్ లింగంపల్లి ఎంఎల్ఎ అరికెపూడి గాంధి, మెంబరు సెక్రటరీ జిల్లా కలెక్టరు గౌతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ ఈటెలరాజేందర్ జిల్లాలోని అన్ని శాఖల ద్వారా కేంద్ర, రాష్ట్ర పథకాల అమలును, పురోగతిన సమీక్షించారు. జిల్లాలో సంక్షేమ శాఖల వారీగా నిర్వహిస్తున్న పథకాల ద్వారా ఎంత మందికి లబ్దిచేకూరుతుందో, అవసరమైన సలహాలను, సూచనలకు అధికారులకు తెలపారు. అధికారులు చేసే పనుల ద్వారా వ్యవస్థ పై ప్రజలకు విశ్వాసం కల్పించాలన్నారు. ఎక్కువగా పరిష్కారం కాని సమస్యల పై దృష్టి కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అనే వ్యత్యాసం చూపకుండా ప్రజలకు సత్ఫలితాలు చేకూరేలా చూడాలన్నారు.

తదుపరి జరిగే దశ సమావేశంలో జహెచ్ఎంసి అధకారులను కూడా భాగస్వామ్యులను చేయాలన చైర్మన్ సూచంచారు.

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పథకం ద్వారా జీల్లాలో గ్రామణ పేదలకు 18014జాబ్ కార్డులు అందించి 19378 మందికి రూ. 144.62 లక్షల వేతనలు అందించామని డిఆర్డిఎ పిడి సాంబశవరావు వివరించారు. వనమహొత్సంలో జిల్లా వందశాతం లక్ష్యాలను సాధించామన్నారు. దీన్ దయాల్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ కింద జిల్లాలో 50 మందికి ఎస్ హెచ్ జి గ్రూపుల వారికి బ్యాంకు రుణాల ద్వారా రెడి టూఈట్ భాగంలో పచ్చళ్లు, స్నాక్స్ ప్రాసెస్ మిషినరీ యూనిట్లను 3.69 కోట్ల రూపాయలతో అందజేసామన్నారు. జాతీయ సామాజక సహాయ పథకం కింద వృద్దాప్య, వితంతు, వికలాంగుల వంట 11 కేటగిరిలకు గాను కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి నెల 14.630 మంది కి రూ. 40,35,550/- ఫింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో దుండిగల్, కండ్లకోయ,రాయలపూర్, తుర్కపల్లిలో సంసద్ ఆదర్స్ గ్రామ్ యోజన కింద అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ పథకం క్రింద 61 గ్రామాలలో మరుగుదొడ్ల వినియోగం పై ప్రజల్లో అవగాహన, సెప్టిక్ ట్యాంక్ ల నిర్వహణ, ప్లాస్టిక్ బహిష్కరణ వంటి అంశాల పై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. జాతీయ పట్టణ జీవనోపాధ మిషన్ కింద మెప్మా ద్వారా పట్టణ పేదల పేదరికం తగ్గించేందుకు వీధి వ్యాపారాల పథకం లో 3305 మందికి ఉపాధికల్పించడం జంగిందన్నారు.

సమగ్ర శిక్షా అభియాణ్ పథకం కింద జల్లాలో 505 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలో 85,998 మంది విద్యార్థులు చదువుతున్నారని వీరికి మధ్యాహ్న భోజనుం, యూనిఫాం అందంచడం జరుగుతుందన జిల్లా విద్యాశాఖ అధాకారి తెలిపారు.

ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం క్రింద జల్లాలో సూక్ష్మ పంశ్రమలు సేవా మరియు ఉత్పత్తిరంగంలో 86యూనిట్లు పూర్త చేసామని475.14 లక్షలరూణాలు సబ్సిడితో అందించామని జిల్లా పరిశ్రమశాఖ అధికారి ప్రశాంత్ తెలిపారు.

జిల్లాలోని వివిధ శాఖల పథకాల పురోగతి వివరాలు తెలిపిన అనంతరం చైర్మన్ వారి వారి శాఖలకు సంబంధించిన సలహాలు సూచనలు అందజేస్తూ ఏలాంటి సమస్యలు ఉన్న కలెక్టరు ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైన నిధులకు, పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని జల్లా అధకారులకు సూచించారు. అదే విధంగా ప్రభుత్వ పథకాల ద్వారా ప్రతి పేదవారికి లబ్ది చేకూర్చేందుకు జల్లాయంత్రాంగం అన్ని వేళల కృషి చేయాలని అందుకు అవసరమైన పూర్తి సహాకారం అందిస్తామని చైర్మన్ ఈటెల రాజేందర్ తెలిపారు. ఎంపల్ఎలు తమ తమ నియోజకవర్గాల సమస్యలను చైర్మన్, కలెక్టరు దృష్టికి తెస్తూ తగిన సలహాలను సూచనలను వివరించారు. ప్రజా ప్రతినిధుల సలహాలను, సూచనలను తప్పక పరిగణిస్తూ, సమస్యలను పరిష్కరిస్తామని జిల్లాను అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళతామని జిల్లా కలెక్టరు గౌతం తెలపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు తీసుకుంటున్న చర్యలు
## హర్షనీయం జిల్లా కలెక్టర్



**మెదక్, 08-01-2024 ప్రజాబలం ప్రతినిధి జిల్లా** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటులో స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు కృషి మరువ లేనిదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో మహిళలందరికీ సభ్యులు జిల్లా కలెక్టర్ ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు నియోజకవర్గ అభివృద్ధిలో విశేష కృషి చేస్తున్నారని మెడికల్ కళాశాలలో మున్సిపల్ కౌన్సిల్ మెదక్ అధ్వర్యంలో మెడికల్ కాలేజి నందు మహిళా సంఘాల ద్వారా సరస్వతి స్లమ్ సమాఖ్య అద్వర్యంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేయడంలో శాసన సభ్యులు కృషి మరువలేనిది అన్నారు శాసనసభ్యులు గారి ఆధ్వర్యంలో క్యాంటీన్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు.. , దానికి సంభంధించిన ఆర్డర్ కాపీ ఈరోజు మహిళా ఈ సంఘ సభ్యులకు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సరస్వతి స్లమ్ సమాఖ్య అధ్యక్షులు, క్యాంటిన్ సభ్యులు శ్రీమతి పి.అనిత, ఎ. సంధ్యారాణి, అమీన బేగం, జి. ఉద్వితి, శాఫియా బేగం, పి.డి. మెప్మా శ్రీమతి ఇందిరా గారు, టి.యం.సి. శ్రీమతి జి. సునిత గారు మరియు కమ్యూనిటీ ఆర్గనైజర్లు పాల్గొనడం జరిగింది.

# రజక వృత్తిదారులకు అధునాతన లాండ్రీలు మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ..

మినిస్టర్ క్వార్టర్స్ బంజారాహిల్స్ లో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ని వెనుకబడి తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ రాష్ట్రంలో రజక వృత్తిదారుల యొక్క సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నదని హామీ ఇచ్చారు. అదేవిధంగా మండల,పట్టణ ప్రాంతాలలో ఆధునాతన లాండ్రీలు రజక వృత్తిదారులకు ఏర్పాటు చేసి అందిస్తామని మంత్రి గారు తెలిపారు. తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మంత్రిగారి దృష్టికి రజకుల సమస్యలను వివరించారు, ఉచిత విద్యుత్తు పథకం బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని,విద్యుత్ అధికారుల యొక్క వేధింపులను ఆపాలని ఈ సందర్భంగా తెలిపారు. దీనితోపాటు, రాబోయే బడ్జెట్లో రజకవృత్తిదారుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రజక వృత్తి ఆధునీకరణ ఉపాధి కల్పనకై రజక ఫెడరేషన్ ద్వారా సంక్షేమ పథకాలను రూపొందించి వృత్తిదారులని ఆర్థికంగా బలోపేతం చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సి మల్లేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మరియాల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగుల జీవితాల్లో వెలుగులు నింపిన విద్యాబాంధవి

మానవ హక్కులంటే, సమాజంలోని అన్ని వర్గాల హక్కులని, ముఖ్యంగా బలహీన వర్గాలు, మహిళలు, పిల్లల హక్కులని, వాటి సాధనకు అక్షరమే ఆయుధమని నమ్మిన సమాజ సేవకురాలు, ఆధునిక భారత మొదటి ముస్లిం మహిళా విద్యావేత్త ఫాతిమా షేక్ . సావిత్రీబాయి పూలేతో కలిసి అణగారిన వర్గాల మహిళలు, పిల్లలకు అక్షరజ్ఞానం ప్రసాదించిన విద్యాదాత. ఆధునిక భారత విద్యారంగానికి మార్గదర్శకురాలు. మనువాద, అగ్రవర్ణ భావజాలికులు సంప్రదాయం పేరుతో శూద్రులకు విద్యను నిరాకరించినప్పుడు, దళిత, ఆదివాసీ, మైనారిటీ వర్గాల మహిళలు, పిల్లల విద్యాహక్కు కోసం గళమెత్తిన ధీరవనిత. సావిత్రీబాయి, జ్యోతిరావు పూలేతో కలిసి విద్యాభివృద్ధికి పాటుపడిన త్యాగమయి. జ్యోతిరావ్ పూలే నేతృత్వంలోని సత్యశోధక్ (సత్యాన్వేషణ) ఉద్యమంలో అగ్ర భాగస్వామి. 1848 లో దళితపిల్లలు, మహిళల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించడానికి ప్రయత్నించినప్పుడు, 'మత వ్యతిరేక చర్య'గా పేర్కొంటూ జ్యోతిరావు, సావిత్రీబాయి పూలేలను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఇంటినుండేగాక, గ్రామం నుండి కూడా బహిష్కరించినప్పుడు, ఫాతిమా షేక్ , ఆమె సోదరుడు ఉస్మాన్ షేక్ వారికి సహాయం చేసి ఆదుకున్నారు. పూలే దంపతులు ఉస్మాన్ షేక్ ఇంట్లోనే ఉంటూ, అదే ఇంట్లో పాఠశాల నడిపేవారు. పూలే ఆలోచనల నుండి ప్రేరణ పొందిన ఉస్మాన్ తన సోదరిని సావిత్రీబాయితోపాటు, ఉపాధ్యాయురాలిగా శిక్షణ ఇప్పించాడు. సావిత్రీబాయితో పాటు, ఫాతిమా కూడా నాటి అగ్రవర్ణ, ఆధిపత్య వర్గాల నుండి సామాజిక పరంగా అనేక అవమానాలను, కష్టనష్టాలను ఎదుర్కొన్నారు. ఎందుకంటే వారుదుర్మార్గమైన బ్రాహ్మణీయ కుల వ్యవస్థ నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాడుతున్నందున, ఆధిపత్య కులాలకు చెందిన వారు సహించలేక పోయారు. వారిపై రాళ్లురువ్వడం, ఆవు పేడచల్లడంతో పాటు హింసాత్మకంగా వ్యవహరించారు. ముఖ్యంగా బాలికా విద్యను ప్రోత్సహిస్తున్నందుకు మతోన్మాదులు ఆమెను తీవ్రంగా వ్యతిరేకించారు. ఫాతిమా, సావిత్రిబాయి కలిసి పూలే ప్రారంభించిన విద్యా సంస్థలను ముందుండి నడిపారు. విద్యాభివృద్ధి జరగాలంటే విద్యాసంస్థలు సజీవంగా ఉండాలి. వాటిని నిర్మూలించడానికి మనువాదులు విశ్వప్రయత్నాలు చేసినప్పుడు వాటిని కాపాడుకోడానికి ఫాతిమా చేసిన కృషి అనుపమానమైనది. అడుగడుగునా పూలే దంపతులకు అండగా నిలిచి, సత్యశోధక్ ఉద్యమంలో ముఖ్య భూమిక నిర్వహించారు. సావిత్రీబాయి తన భర్తజ్యోతిరావుపూలేకి రాసిన లేఖలలో, ఫాతిమా షేక్ పై సావిత్రి కురిపించిన ప్రేమాభిమానాలు మనకు కనిపిస్తాయి. పూలే దంపతులు నిర్వహించే కార్యక్రమాలకు ఫాతిమా షేక్ అందించిన సహాయ సహకారాలు అనుపమానమైనవి. ఫాతిమా నాకు ఎంతగానో సహకరించింది. ఆమె సహకారంతోనే నేను ఇన్ని సేవా కార్యక్రమాలను కొనసాగించగలిగాను. అని రాశారు సావిత్రి. సుదీర్ఘ పోరాటం తర్వాత సావిత్రీబాయి ఈనాడు తగిన గుర్తింపును పొందగలిగినా, ఫాతిమా షేక్ ఇంకా విస్మృత విద్యావేత్తగానే మిగిలిపోయారు. దేశ చరిత్ర నుండి విస్మరించబడి, తగిన గుర్తింపు లేని వారి జాబితాలోనే ఉండిపోయారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బడుగు, బలహీన వర్గాల మహిళల హక్కులకోసం పోరాడిన అతికొద్దిమందిలో ఆమె ప్రథమురాలు. దళిత, మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలు, పిల్లలకు విద్య నేర్పించాలని ఆమె ఎంతగానో తపన పడ్డారు. ముస్లిం మైనారిటీలు అనుసరించే ఇస్లాం ధర్మం స్త్రీ విద్యను వ్యతిరేకించనప్పటికీ, ఇస్లాం తెలియని ముస్లింల నుండి, అగ్రకుల హిందువులనుండి ఆమె తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. ఆధిపత్య భావజాలం కల సమాజంలో ఫాతిమా షేక్ ఒక ముస్లిం మహిళగా అనేక ఆటుపోట్లు, అవమానాలు చవిచూశారు. అయినా సరే, అకుంఠిత దీక్షతో ఆమె దళితులు, ఆదివాసీలు, స్త్రీలు, పిల్లల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసి, ఆధునిక భారతదేశంలోని మొదటి ముస్లిం మహిళా విద్యావేత్తగా చరిత్రలో నిలిచి పోయారు. 2014లో, మహారాష్ట్ర ప్రభుత్వం ఫాతిమా షేక్ సేవలలను గుర్తించి, సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ , జాకీర్ హుసేన్, అబ్దుల్ కలామ్ లతోపాటు ఫాతిమా షేక్ సంక్షిప్త పరిచయాన్నీ తమ రాష్ట్ర పాఠ్యపుస్తకాలలో పొందుపరిచింది. 2021లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకూడా ఎనిమిదవ తరగతి టెక్స్ట్ బుక్ లో ఫాతిమా షేక్ పై పాఠాన్ని ప్రవేశపెట్టి ఆమె సేవలకు తగిన గుర్తింపును కలిగించింది. అక్షరాన్ని అమితంగా ప్రేమించి, అణగారిన వర్గాలను, ముఖ్యంగా మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి, అహర్నిశలూ అలుపెరుగని పోరు సలిపిన ఫాతిమా షేక్ విస్మృత చరిత్రను వెలికి తీసి భావితరాలకు అందించవలసిన చారిత్రక అవసరం నేటితరం మేధావులపై ఎంతైనాఉంది. ఆదిశగా గట్టి ప్రయత్నం చేస్తున్న ప్రముఖ చరిత్రకారుడు నసీర్ అహ్మద్ కు అభినందనలు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి టిఎన్ఆర్

టీఎన్ఆర్ గా జన బాహుళ్యానికి చేరువై, అతి తక్కువ సమయంలో ప్రజాదరణ పొందిన బహుముఖ ప్రజ్ఞుడు తుమ్మల నరసింహారెడ్డి. దర్శకుడు కావాలనుకుని సినీ పరిశ్రమలో కాలూని, కొన్నాళ్లు రచయితగా ఎల్బీ శ్రీరాం వద్ద పని చేసి, తర్వాత మీడియా లోకి వెళ్లి, యూట్యూబ్‌లో తనదైన శైలిలో ఇంటర్వ్యూలు చేస్తూ గుర్తింపు పొందడమే కాకుం డా, ఒక నటుడిగా అవకాశాలు చేజిక్కిం చుకుని, తెలుగు ప్రేక్షకులకు చేరు వైన ప్రతిభాశాలి ఆయన. టి. ఎన్. ఆర్ అంటే వెంటనే గుర్తుకు వచ్చేది ఐడ్రీమ్ మీడియాలో "ఫ్రాంక్లీ స్పీకింగ్ విత్ టిఎన్ఆర్. టి.ఎన్.ఆర్.గా పేరొందిన తుమ్మల నరసింహా రెడ్డి (1976 జనవరి 9 – 2021 మే 10) తెలుగు ఇంటర్వ్యూ హోస్ట్, సినిమా జర్నలిస్టు, నటుడు. "ఫ్రాంక్లీ స్పీకింగ్ విత్ టి ఎన్ ఆర్" పేరిట ఆయన నిర్వహించిన ఇంటర్వ్యూ సీరీస్ ద్వారా ప్రాచు ర్యం పొందాడు. పలువురు తెలుగు సినీ నటీనటులు, సాంకేతిక నిపుణులు, ఇతర ప్రముఖులను "ఫ్రాంక్లీ స్పీకింగ్ విత్ టిఎన్ఆర్ " షోలో భాగంగా ఇంటర్వ్యూ చేయ గా వాటిలో పలు వీడియోలు యూట్యూబ్‌లో విశేష ప్రాచుర్యం, ప్రేక్షకుల ఆదరణ, అగణిత వ్యూలు పొందాయి. తుమ్మల నరసింహారెడ్డి 1976 జనవరి 9న జన్మించాడు. స్వగ్రామం తెలంగాణ లోని నూతన మంచిర్యాల జిల్లా పావునూరు. తండ్రి రాజిరెడ్డి గ్రామ సర్పంచ్ గా మూడు సార్లు ఎన్నికైనాడు. హైదరాబాద్‌లోనిశ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో, వివేకవర్ధిని కళాశాలలో చదువుకుని డిగ్రీ పొందాడు. టి.ఎన్.ఆర్. దర్శకత్వంపై ఆసక్తితో డిగ్రీ పూర్తికాగానే సినిమా రంగం లోకి వచ్చాడు. 1992లో దేవదాస్ కనకాల వద్ద దర్శకత్వం గురించి నేర్చుకున్నాడు.

సినిమా రచయిత ఎల్. బి. శ్రీరామ్ వద్ద సహాయ రచయితగా పని చేశాడు. ఆ తర్వాత టెలివిజన్ జర్నలిస్టుగా పలు టెలివిజన్ ఛానళ్ళలో పని చేశాడు. ఈటీవీలో ప్రసారమైన నేరాలు – ఘోరాలు కార్యక్రమానికి సంబంధించి కొన్ని ఎపిసోడ్స్ కు దర్శకత్వం వహించాడు. ఎన్ టీవీలో క్రైమ్ స్టోరీస్, క్రిమినల్ వంటి కార్యక్రమాలు రూపొందించి నిర్వహించాడు. ఐడ్రీమ్ మీడియాలో "ఫ్రాంక్లీ స్పీకింగ్ విత్ టిఎన్ఆర్" అన్న ఇంటర్వ్యూ సీరీస్‌లో ఇంటర్వ్యూయర్‌గా తెలుగు సినిమా ప్రముఖులను ఇంటర్వ్యూలు చేశాడు. ఈ కార్య క్రమం లోని పలు ఇంటర్వ్యూలకు యూట్యూబ్‌లో మిలియన్ల కొద్దీ వ్యూలు లభించాయి. 2018 అక్టోబరు నాటికే టిఎన్ఆర్ ఇంటర్వ్యూలకు కోట్ల వీక్షణలు లభించినట్టు పత్రికా కథనాలు. మొదట్లో దర్శకుడు తేజతో చేసిన ఇంటర్వ్యూ వైరల్ కావడంతో "ఫ్రాంక్లీ స్పీకింగ్ విత్ టిఎన్ఆర్" ప్రారంభమైంది. రామ్ గోపాల్ వర్మ, కృష్ణ వంశీ, విజయ్ దేవరకొండ, మోహన్ బాబు వంటి సినిమా ప్రముఖులతో టిఎన్ఆర్ చేసిన ఇంటర్వ్యూలు బాగా ప్రాచుర్యం పొందాయి. 4 – 8 గంటల సుదీర్ఘ మైన సమయం ప్రేక్షకుల ఆసక్తి కోల్పోకుండేలా టి.ఎన్.ఆర్. పలువురు సినిమా ప్రముఖులను ఇంటర్వ్యూలు చేశాడు. కృష్ణవంశీ, తనికెళ్ళ భరణి వంటివారిని 4 గంటల పైచిలుకు ఇంటర్వ్యూలు చేశాడు. తాను గురువుగా భావించే ఎల్. బి. శ్రీరామ్ తో చేసిన ఇంటర్వ్యూ ఏకంగా 8 గంటల పాటు చేసి రికార్డు సృష్టించాడు.

ఇంటర్వ్యూయర్‌గా ప్రాచుర్యం పొంది, తన ప్రతిభను బహిర్గత పరిచాక, ఆయనకు నటన అవకా శాలు పెరిగాయి. నేనే రాజు నేనే మంత్రి, జార్జ్ రెడ్డి, సుబ్రహ్మణ్య పురం, ఉమామహేశ్వర ఉగ్రరూ పస్య, జాతిరత్నాలు, ది రోజ్ విల్లా, నేడే విడుదల వంటి సినిమాల్లో టి.ఎన్.ఆర్. పాత్రలు పోషించాడు. కమెడియన్ సత్య హీరోగా సందీప్ కిషన్ నిర్మాతగా వివాహ భోజనంబు సినిమాలోనూ నటించాడు టిఎన్ఆర్. సర్కస్ సత్తిపండు, జై భజరంగ్ దళ్ , పిట్టల దొర వంటి ఎన్నో సినిమా లకు సహాయక దర్శకుడిగా పని చేశాడు. దర్శకుడిగా ఒక మంచి విలువ లున్న సినిమాను తీయాలని మదిలో తలచి, అందుకు స్క్రిప్ట్ కూడా రెడీ చేసుకుని, ఆపై కొందరు నటీనటులతో సంప్రదింపులు కూడా జరిపి, కరోనా పాజిటివ్ రావడంతో హాస్పిటల్ లో చేరి, దర్శకునిగా రాణించాలనే కోరిక తీర కుండానే చివరి శ్వాస వరకు పోరాడుతూ కన్ను మూశాడు. సిని మాలలో మంచి మంచి పాత్రలు వేస్తూ తనకంటూ నటుడిగా ప్రత్యేక గుర్తింపు సంపాదించు కుంటున్న సమయం లోనే కోవిడ్ కోరలకు బలై, ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందు తూ, కేవలం 46 ఏళ్ళకే టిఎన్ఆర్ 2021 మే 10న తనువు చాలించాడు

# తెలంగాణ తొలి ఉద్యమ పూర్వాపరాలు

తెలంగాణ ప్రజలకు అన్ని రంగాలలో జరుగుతున్న అన్యాయానికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు మాత్రమే పరిష్కారమని, రాష్ట్ర సాధనకై పోరాటం తప్పదనే భావన తెలంగాణ యువతలో అంకురించింది. అలా తెలంగాణ తొలి ఉద్యమం తెలంగాణా హక్కుల పరిరక్షణ ఉద్యమంగా మొదలైంది. తెలంగాణా రక్షణలను అమలు చెయ్యాలని కోరుతూ 1969, జనవరి 9 న ఖమ్మం పట్టణంలో బి.ఎ. స్టూడెంట్, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ నాయకుడైన రవీంద్రనాథ్ గాంధీచౌక్ దగ్గర నిరవధిక దీక్ష ప్రారంభించాడు. తొలి దశ ఉద్యమ ప్రారంభ పూర్వా పరాలు తెలుసుకునే ప్రయత్నం ఇది. ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలు కలిసి ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు కావడంలో కీలకమైనది పెద్దమనుషుల ఒప్పందం. 1956లో తెలుగు మాట్లాడే ప్రాంతాలన్నీ ఏకమై ఒకే రాష్ట్రంగా ఏర్పడటానికి రాయలసీమ, తెలంగాణ ఆంధ్ర ప్రాంతాల నాయకులతో కలిసి. 1956, ఫిబ్రవరి 20 న ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇదే పెద్దమనుషుల ఒప్పందం. న్యూ ఢిల్లీలో పెద్దమనుషుల ఒప్పందంపై సంతకాలు చేసిన వారు తెలంగాణ తరపున, బూర్గుల రామ కృష్ణారావు, కె.వి.రంగారెడ్డి, మర్రి చెన్నారెడ్డి, జె.వి. నరసింగరావుబీ ఆంధ్ర తరపున నీలం సంజీవరెడ్డి, బెజవాడ గోపాలరెడ్డి, అల్లూరి సత్యనారాయణ రాజు, గౌతు లచ్చన్న ఉన్నారు. తెలంగాణ అభివృద్ధికి, తెలంగాణ సమానత్వ పరిరక్షణకు సంబంధించిన నిబంధనలు ఏర్పరచుకున్నారు. ఈ ఒప్పందాన్ననుసరించి 1956, నవంబర్ 1 న ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. ఆంధ్ర ప్రాంతానికి చెందిన నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, ఈ ఒప్పందం అమలు విషయమై కొద్దికాలంలోనే తెలంగాణా ప్రజల్లో అసంతృప్తి తగిలింది. ఒప్పందాన్ననుసరించి ఉప ముఖ్యమంత్రి పదవిని తెలంగాణా వాసికి ఇవ్వలేదుబీ అసలు ఆ పదవినే సృష్టించలేదు. అయితే 1959లో దామోదరం సంజీవయ్య ముఖ్యమంత్రి కాగానే ఉప ముఖ్యమంత్రిగా తెలంగాణ ప్రాంతానికి చెందిన కొండా వెంకట రంగారెడ్డి (కె.వి.రంగారెడ్డి) ని నియమించాడు. అయితే మళ్ళీ 1962 నుండి 1969 వరకు ఉపముఖ్యమంత్రి పదవి లేదు. 1969లో తెలంగాణ ప్రాంతానికి చెందిన జె.వి.నర్సింగరావును ఉప ముఖ్యమంత్రిగా నియమించారు. ఈ విధంగా రాజకీయ పదవుల విషయంలో తమకు అన్యాయం జరిగిందని తెలంగాణ వారు భావించారు. అలాగే ఆంధ్ర ప్రాంతం నుండి తరలి వచ్చిన ప్రజలు తెలంగాణ ప్రాంతంలో భూములు కొని, వ్యవసాయం చేసారు. ఇది తమ భూముల ఆక్రమణగా కొందరు తెలంగాణా ప్రజలు భావించారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ఉపాధ్యాయుల నియామకాల్లో తమకు అన్యాయం జరిగిందనే భావన కూడా తెలంగాణా ప్రజల్లో బలంగా కలిగింది. తెలంగాణ విద్యాసంస్థల్లో కూడా తమకు తగినన్ని సీట్లు రాలేదని విద్యార్థుల్లో అసంతృప్తి నెలకొని ఉంది. ఈ నేపథ్యం లోనే "తెలంగాణ తొలి ఉద్యమం"... "తెలంగాణ హక్కుల పరిరక్షణ ఉద్యమం"గా మొదలైంది. తెలంగాణ రక్షణలను అమలు చెయ్యాలని కోరుతూ 1969, జనవరి 9 న ఖమ్మం పట్టణంలో బి.ఎ. స్టూడెంట్, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ నాయకుడైన రవీంద్రనాథ్ గాంధీ చౌక్ వద్ద నిరవధిక దీక్ష ప్రారంభించాడు. ఆరోజు జరిగిన ఊరేగింపులో హింసాత్మక ఘటనలు జరిగాయి. మరుసటి రోజు ఉద్యమం నిజామాబాదుకు పాకింది. జనవరి 10 న హైదరాబాదులోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన విద్యార్థుల సమావేశంలో – తెలంగాణా రక్షణల అమలుకై జనవరి 15 నుండి సమ్మె చెయ్యాలని ప్రతిపాదించారు. అయితే, జనవరి 13 న అదే విశ్వవిద్యాలయంలో జరిగిన ఒక సమావేశంలో విద్యార్థులలోని ఒక వర్గం "తెలంగాణ విద్యార్థుల కార్యాచరణ సమితి"గా ఏర్పడి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే తమ ధ్యేయంగా ప్రకటించారు. జనవరి 13న ఉస్మానియా యూనివర్సిటీలో "తెలంగాణ విద్యార్థుల కార్యాచరణ సమితి" ఏర్పడింది. ఆ రోజు మొట్టమొదటి సారిగా ప్రత్యేక తెంగాణ సాధనను తమ లక్ష్యంగా విద్యార్థులు ప్రకటించుకున్నారు. విద్యార్థుల కార్యాచరణ సమితి మెడికల్ విద్యార్థి మల్లిఖార్జున్‌ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకుంది. విద్యార్థులు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధం కావాని మల్లిఖార్జున్ పిలుపునిచ్చారు. అదే రోజున పురప్రముఖులు కొందరు "తెలంగాణా పరిరక్షణల కమిటీ"ని ఏర్పాటు చేసారు. జనవరి 18 న విద్యార్థుల్లోని రెండు వర్గాలు (తెలంగాణ రక్షణల కోసం ఉద్యమించిన వారు, ప్రత్యేక తెలంగాణ కోరేవారు) వేరువేరుగా హైదరాబాదులో ఊరేగింపులు జరిపారు. ఈ రెండు ఊరేగింపులు ఆబిడ్స్ లో ఎదురైనపుడు ఘర్షణ చెలరేగింది. పోలీసులు లాఠీఛార్జి చెయ్యవలసి వచ్చింది. అదేరోజు శాసనసభలోని ప్రతిపక్ష పార్టీలు తెలంగాణా రక్షణల అమలు కొరకు ప్రభుత్వాన్ని వత్తిడి చేసాయి. ఉద్యమ కారుల కోరికలను చర్చించడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం జనవరి 19 న అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఆ సమావేశం ఒక ఒప్పందానికి వచ్చింది. తెలంగాణలో పనిచేస్తున్న ఆంధ్ర ఉద్యోగులను వెనక్కి పంపించాలి. పెద్దమనుషుల ఒప్పందం లోని తెలంగాణ రక్షణలను అమలు చెయ్యాలి. అయితే ప్రత్యేక తెలంగాణ వాదులు ఈ ఒప్పందానికి సమ్మతించలేదు. ప్రత్యేక రాష్ట్రమే తమ ధ్యేయమని, అది నెరవేరే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని ప్రకటించారు. జనవరి 24న సదాశివపేటలో కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 14 మంది గాయపడ్డారు. గాయపడ్డ వారిలో 17 ఏళ్ల శంకర్ మరుసటి రోజు గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. 1969 తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శంకర్. కాల్పులకు నిరసనగా కొండా లక్ష్మణ్ బాపూజీ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ప్రత్యేక తెలంగాణ కాంగ్రెస్ సమితిని ఏర్పాటు చేశారు. అఖిలపక్ష కమిటీ ఒప్పందాన్ని అమలు చేస్తూ జనవరి 22న ప్రభుత్వం ఒక ప్రభుత్వ ఉత్తర్వును జారీ చేసింది. దీని ప్రకారం ఫిబ్రవరి 28 కల్లా స్థానికులు కాని ఉద్యోగులని వారి వారి స్థానాలకు వెనక్కి పంపివేస్తారు. తెలంగాణ రక్షణల అమలుకై మిగులు నిధుల అంచనాకు ఢిల్లీనుండి ఒక బృందం వస్తుంది. ఈ హామీలతో ఉద్యమానికి ఆద్యుడైన ఖమ్మం విద్యార్థి రవీంద్ర నాథ్ తన దీక్షను విరమించాడు. దీనితో తెలంగాణ రక్షణల అమలు ఉద్యమం ఆగిపోయింది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం రెండవ దశలోకి ప్రవేశించింది. జనవరి 28న వరంగల్లులో కాళోజీ నారాయణరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ముఖ్యమంత్రి రాజీనామా చెయ్యాలని, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని తీర్మానం చేసారు. 1969 ఫిబ్రవరి 28 న యువకులు, మేధావి వర్గాలు కలిసి హైదరాబాదులో తెలంగాణ ప్రజాసమితి ని స్థాపించారు. జూన్ 4న తెలంగాణ పరిస్థితి తీవ్రతను తెలుసుకున్న ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ హైదరాబాద్ నగరానికి వచ్చి విద్యార్థి నాయకులు, తెలంగాణ ప్రజా సమితి నాయకులతో చర్చలు జరిపింది. తెలంగాణ తొలి ఉద్యమ కాలంలో మొత్తం 95 సార్లు కాల్పులు జరిగాయి. హైదరాబాద్, వరంగల్ నగరాల్లో కర్ఫ్యూ విధించారు. ఉద్యమంలో 369 మంది చనిపోగా, ప్రభుత్వ లెక్కలు మాత్రం 57 మంది చనిపోయినట్టుగా చెప్పాయి. తెలంగాణ ప్రజా సమితి నేతతో కేంద్రం చర్చలు జరిపింది. సెప్టెంబర్‌లో చెన్నారెడ్డి ఢిల్లీలో చర్చలు జరిపి వచ్చిన తర్వాత విద్యార్థులు తరగతులకు హాజరు కావాలని చెన్నారెడ్డి, విద్యార్థి నాయకుడు మల్లికార్జున్ ఒక ప్రకటన చేశారు. చదువులు కొనసాగిస్తూనే ఉద్యమంలో పాల్గొనాని విజ్ఞప్తి చేశారు. ఈ విధంగా ఉద్యోగులను, విద్యార్థును ఉద్యమం నుంచి పక్కకు తప్పించారు. మర్రి చెన్నారెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రజాసమితి 1971 లో పార్లమెంటుకు జరిగిన మధ్యంతర ఎన్నికలలో 10 సీట్లు సాధించడం, ఆ ఎన్నికల్లో ఇందిరా గాంధీకి సంపూర్ణ ఆధిక్యత రావడంతో తెలంగాణా ప్రజాసమితి మద్దతు కీలకం కాకపోవడం, 1971 సెప్టెంబర్ 24 న బ్రహ్మానంద రెడ్డి రాజీనామా చేసాక కొద్దిరోజులకు చెన్నారెడ్డి తెలంగాణా ప్రజా సమితిని రద్దు చేయడం, ఆ పార్టీని జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయడం క్రమానుగతంగా జరిగి పోయాయి. అలా తొలి దశ ఉద్యమం నీరు గారి పోవడం తెలిసిందే... 2001 ఏప్రిల్ 27న కేసిఆర్ నేతృత్వంలోని తెరాస ఉద్యమ పార్టీ ఏర్పాటు కావడం, సుదీర్ఘ మలి ఉద్యమ పోరాటాల, అత్మ బలిదానాల ఫలితంగా, భారత ప్రభుత్వం 2 జూన్ 2014 ను తెలంగాణ నిర్మాణ దినంగా ప్రకటించడం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరగడం అందరికీ తెలిసిందే.

## మండలాలు అభివృద్ధి పథంలో నడవాలి అంటే సంబంధిత మండల అభివృద్ధి అధికారులు పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు .




మెదక్ 08 జనవరి 2025. ప్రజాబలం ప్రతినిధి మండలాలు అభివృద్ధి పథంలో నడవాలి అంటే సంబంధిత మండల అభివృద్ధి అధికారులు పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు .

బుధవారం రోజున సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్ , డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, అన్ని మండలాల ఎంపీడీవోలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఏపి.ఎమ్ లు సీసీలు, మున్సిపల్ కమిషనర్ తో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి మండల అభివృద్ధి, పారిశుద్ధ్య పనులు త్రాగునీరు , మహిళలకు సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు భూమిని గుర్తించుట, బాల్య వివాహాల నిర్మూలన, మైక్రో ఎంటర్ప్రైజెస్ పార్కుల ఏర్పాటు
మండల అభివృద్ధి పై చర్చించారు .

.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మండలాలు అభివృద్ధిపథంలో నడిస్తేనే జిల్లా అభివృద్ధి పథంలో ముందుంటుందని దీనికి మండల ప్రజా పరిషత్ అధికారుల పాత్ర చాలా కీలకమని గ్రామాలలో పారిశుద్ధ్య పనుల పై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలు ఎవరూ కూడా ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు బాల్య వివాహాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్ ఏర్పాటులో భాగంగా భూమిని గుర్తించడంలో కృషి చేయాలన్నారు , సమావేశంలో చర్చించిన అంశాలను పరిగణలోకి తీసుకొని దూర దృష్టితో ఆలోచించి సమస్యల పరిష్కార దిశగా కృషి చేయాలన్నారు

# జారుగుబల్లపై రూపాయి పతనం!

భారత బడా బూర్జువా వర్గం, దానికి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలక ప్రభుత్వాలు సామ్రాజ్యవాదంతో రాజీపడి దేశ సహజ వనరులను కట్టబెట్టటమే కాక, దేశ కరెన్సీ అయిన రూపాయి విలువను కూడా అమెరికా సామ్రాజ్యవాదుల దయకు వదిలి వేశా రు. దాని ఫలితమే రూపాయి విలువ పతనమై నేడు డాలర్‌కి 85.7 రూపాయిలుగా ఉంది. ఇది అమెరికా డాలర్ ఆధిపత్యానికి నిదర్శనం. అధికార మార్పిడి జరిగిన తర్వాత 1947లో ఒక డాలర్‌తో రూపాయి మారకం విలువ 3.50 రూపాయల ఉంది.1948 నుండి 1980 వరకు కొంచెం అటుఇటుగా ఉంది. ఆర్థిక సంస్కరణలు ప్రారంభమైన తర్వాత రూపాయి విలువ పతనం ఎక్కువగా జరిగింది. అధికార మార్పిడి దగ్గర నుంచి 2022 వరకు రూపాయి విలువ 79 సార్లు పడిపోయింది. నేడు రూపాయి విలువ పతనం తారస్థాయికి చేరింది. సామ్రాజ్యవాదం ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదంపై ఎక్కువగా ఆధారపడటం, నూతన ఆర్థిక విధానాల అమలు, ఎగుమతి, దిగుమతుల్లో ఉన్న వ్యత్యాసం, పెద్ద నోట్ల రద్దు, కరోనా సంక్షోభం, ఉక్రెయిన్ -రష్యా యుద్ధం, తాజాగా ముడి చమురు ఉత్పత్తిని తగ్గించాలన్న ఒపెక్ దేశాల నిర్ణయం రూపాయి విలువ పతనానికి కారణంగా ఉంది. ప్రపంచ చమురు వినియోగించే దేశాల్లో 3వ స్థానంలో ఉన్న భారత్‌కు 85% చమురు దిగుమతిగా ఉంది. చమురే కాకుండా ఫార్మా, టెక్నాలజీ, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్ తదితర రంగాలకు అవసరమైన ముడిసరుకులు, వంటనూనెలు, ఆహారధాన్యాలు, పప్పులు, లోహాలను భారతదేశం దిగుమతి చేసుకుంటున్నది. ఈ దిగుమతులకు చెల్లింపులు డాలర్లలోనే జరపాలి. రూపాయి విలువ తగ్గిన ప్రతిసారి దిగుమతుల కోసం చెల్లించాల్సిన మొత్తం పెరుగుతూ ఉంటుంది. రూపాయి విలువ పడిపోవటం వల్ల దిగుమతి అయ్యే అన్ని వస్తువుల ధరలు పెరుగుతాయి.ధరల పెరుగుదల భారం ప్రజలపైనే పడుతుంది. డీజిల్ ధరలు పెరిగితే, రవాణా చార్జీలు పెరిగి ఉప్పు, పప్పు, ఆహార ధాన్యాల ధరలు పెరుగుతాయి.

అంతేకాకుండా ప్రయాణ ఖర్చులు, ఆటోచార్జీలు, బట్టలు, పిల్లల స్కూలు ఫీజులు, ఫోన్లు, టివిలు, ల్యాప్ టాపుల, వాహనాల ధరలు పెరుగుతాయి. పేద, మధ్యతరగతి ప్రజలకు భారంగా మారుతుంది. రూపాయి పతనం ఫలితంగా బడ్జెట్ లెక్కలు, అంచనాలు మారిపోతాయి. విదేశాలకు ఎగుమతి చేసే వారికి మాత్రం ఆదాయం పెరుగుతుంది. ప్రపంచ దేశాలపై ఏ దేశ పెత్తనం ఉంటుందో, ఆ దేశ కరెన్సీ ఆధిపత్యం చలాయిస్తుంది. 1947 దాకా ప్రపంచ ఆధిపత్యం బ్రిటన్ చేతుల్లో ఉంది. దాని ఫౌండ్ కరెన్సీ, ఇతర దేశాల కరెన్సీపై ఆధిపత్యం చలాయించింది. బ్రిటన్ బలహీనపడిన తర్వాత అమెరికా ప్రపంచ పోలీసుగా వ్యహరిస్తూ, తన డాలర్ కరెన్సీ ఆధిపత్యాన్ని ఇతర దేశాలపై నెలకొల్పింది. డాలర్ ఆధిపత్యం: చమురును డాలర్లలో చెల్లించాలనే ఒప్పందం కుదరటానికి ముందు అమెరికా కరెన్సీ విలువ ఆ దేశం వద్దనున్న బంగారం నిల్వలతో ముడిపడి ఉంది. 1974 లో సౌదీ అరేబియా తదితర దేశాలు చమురు ఉత్పత్తిని పరిమితం చేయటంతో ప్రపంచ వ్యాప్తంగా చమురు ధరలు పెరిగాయి. దీంతో అమెరికా రంగంలోకి దిగింది. సౌదీ అరేబియా డాలర్లలోనే చమురు అమ్మకాలు జరపాలని, మిగులు ఆదాయాన్ని అమెరికా ప్రభుత్వ బాండ్లలో మదుపు చేయాలని, దానికి బదులుగా సైనిక, ఆర్థిక సహాయం అందిస్తామని ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ద్వారా సౌదీ అరేబియాను తన వ్యూహంలో అమెరికా ఇరికించింది. అప్పటి నుండి చమురు ఉత్పత్తి దేశాల్లో డాలర్లలోనే చమురు విక్రయం కొనసాగింది. ముడి చమురుకు ఉన్న ప్రాధాన్యత రీత్యా ఈ ఒప్పందం తర్వాత డాలరు ప్రాధాన్యత బాగా పెరిగింది. ముడి చమురుకు అన్ని దేశాలు డాలర్లలో చెల్లించాల్సి వచ్చింది. ఫలితంగా ప్రపంచ వాణిజ్యంలో డాలర్ ప్రాచుర్యం పొందింది.

అంతర్జాతీయ మార్కెట్లో వస్తువుల అమ్మకాలు, కొనుగోళ్లు డాలర్లలోనే కొనసాగటంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అమెరికాకు ఆధిపత్యం ఏర్పడింది. డాలర్ గిరాకీ వల్ల ఇతర దేశాల కరెన్సీలతో పోలిస్తే దాని విలువ బాగా పెరిగింది. అందరికీ డాలర్లు అవసరం కాబట్టి, దానినే తన ఆయుధంగా వాడుకునేందుకు అమెరికాకు అవకాశం ఏర్పడింది. ఉక్రెయిన్‌తో యుద్ధం వలన రష్యా మీద ఆర్థిక ఆంక్షలు విధించటం డాలర్ ఆయుధీకరణకు నిదర్శనం. అమెరికాకు ఎదురు తిరిగే దేశాలకు డాలర్లు చిక్కకుండా చేస్తే వాటి ఎగుమతులు, దిగుమతులకు విఘాతం ఏర్పడుతుంది. పెట్టుబడులు ఆగిపోతాయి. డాలర్ మారకంలో ఆయా దేశాల కరెన్సీ విలువ పడిపోయి విదేశీ రుణాలపై అసలు, వడ్డీల చెల్లింపులు మోయలేని భారంగా మారుతుంది. ఆయా దేశాల డాలర్ నిల్వలు సాధారణంగా పశ్చిమ దేశాల బ్యాంకుల్లో భద్రపర్చటం జరుగుతుంది. అందువల్ల అమెరికా తనకు నచ్చిన దేశానికి కావాల్సినంతమేర డాలర్ల ప్రవాహాన్ని పంపనూవచ్చు, నచ్చనప్పుడు ఆ దేశపు బ్యాంకు ఎకౌంట్లను స్తంభింపచేసి డాలర్ల కొరత సృష్టించవచ్చు. ప్రస్తుతం మూడోవంతు ప్రపంచ దేశాలు అమెరికా నుండి ఇటువంటి సమస్యలనే ఎదుర్కొంటున్నాయి.

ఇతర దేశాల మెడలు వంచి అవి తన పెత్తనానికి లోబడి ఉండేలా చేయటానికి కూడా డాలర్ పెత్తనం అమెరికాకు తోడ్పడుతుంది. అమెరికాకు ఆయా దేశాలు చేసే ఎగుమతులు కుదించుకుపోతే, ఆ దేశాల దగ్గర ఉన్న డాలర్ నిల్వలు తరిగిపోతాయి. ఫలితంగా ఇబ్బందులు ఎక్కువ అవుతాయి. తమ దేశీయ అవసరాలకు కావలసిన దిగుమతులను అవి డాలర్ ప్రమేయం లేని వ్యాపారం ద్వారా పొందవచ్చు కాని ఇప్పటికే ఆ దేశాలు ఐఎంఎఫ్ లేదా ప్రపంచ బ్యాంకు దగ్గర పొందిన రుణాలు డాలర్లలోనే చెల్లించాల్సిన ఉంది. అప్పుడు డాలర్ల అవసరం ఆ దేశాలకు తప్పదు. ఆ విధంగా ఐఎంఎఫ్ అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని మద్దతుగా ఉంది. అంతర్జాతీయ వాణిజ్యం డాలర్లలోనే సాగాలనే నిబంధన లేకపోతే చాలా దేశాలు తమ తమ సరుకులను తక్కిన దేశాలతో తేలికగా మార్చుకోవచ్చు. డాలర్‌పై ఆధారపడటం అనేది తగ్గితే అది అంతర్జాతీయ వాణిజ్యాన్ని సులభం చేస్తుంది. అది అమెరికాకు ఇష్టం ఉండదు.

బ్రిక్స్ ఏర్పాటు: వాణిజ్యంలో అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని అడ్డుకునేందుకు బ్రెజిల్, రష్యా, చైనా, భారత్, దక్షిణాఫ్రికా దేశాలు బ్రిక్స్ దేశాల కూటమిగా ఏర్పడ్డాయి. ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, యునైటెడ్ ఎమిరేట్ సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నాయి. ఇంకా 30 దేశాలు బ్రిక్స్‌లో చేరాలనే ఆలోచన చేస్తున్నాయి. ఐఎంఎఫ్‌కు ప్రత్యామ్నాయంగా ప్రత్యేక ఆర్థిక వ్యవస్థ దీని ఏర్పాటు లక్ష్యం. అంతర్జాతీయ వాణిజ్యం ఆయా దేశాల కరెన్సీలలోనే జరగాలనే డిమాండ్ ను బ్రిక్స్ ముందుకు తెచ్చింది. బ్రిక్స్ దేశాల జనాభా 310 కోట్లకు పైగా ఉంది. ఇది ప్రపంచ జనాభాలో 41%, ప్రపంచ వ్యవసాయంలో 45% కలిగి ఉన్నాయి. బ్రిక్స్ దేశాలు, తమ ద్వైపాక్షిక సంబంధాల్లో జోక్యం చేసుకోని, సమానత్వంతో కూడిన, పరస్పర ప్రయోజనాల ఆధారంగా నిర్వహించు కుంటాయి. అంతర్జాతీయ బ్యాంకులకు దీటుగా ప్రత్యేక అభివృద్ధి బ్యాంకును నెలకొల్పేందుకు బ్రిక్స్ దేశాలు సన్నద్ధమవుతున్నాయి. వీటి ప్రయోజనాలు వీటికి ఉన్నా, అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని అడ్డుకోగలిగితే ప్రపంచ వాణిజ్యంలో మార్పులు సంభవిస్తాయి. డాలర్ ఆధిపత్యాన్ని సహించని రష్యా, చైనాలు డాలర్‌కి ప్రత్యామ్నాయంగా ఆ దేశాల కరెన్సీలోనే చెల్లింపులు జరపాలని నిర్ణయించాయి. బ్రిక్స్ వేదికగా సమర శంఖం పూరించాయి. పెట్రోల్ విక్రయంలో డాలర్‌కు సౌదీ అరేబియా స్వస్తి చెప్పటం బ్రిక్స్‌కి బలం చేకూరుతుంది. ఇక నుంచి డాలర్లతో పాటు చైనా యువాన్, ఐరోపా సమాఖ్య (ఇయు)యూరో, జపానీస్ యెన్ ల లోను చెల్లింపులు స్వీకరిస్తామని చెప్పింది.

వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు కలిసి ఉమ్మడి కరెన్సీ వెలువరించే ప్రయత్నంలో ఉన్నాయి. ఆ కరెన్సీ స్వభావం గురించి ఉమ్మడి అభిప్రాయ రావాల్సి ఉంది. డాలర్ ప్రమేయం లేకుండా అంతర్జాతీయ వాణిజ్యం జరగాలన్న అభిప్రాయం వ్యక్తమవుతున్న నేపథ్యంలో, అలా వ్యతిరేకిస్తున్న దేశాలను బెదిరించటానికి ట్రంప్ పూనుకున్నాడు. అమెరికాకు ఆ దేశాలు ఎగుమతి చేసే సరుకులపై 100% సుంకాన్ని విధిస్తామనే బెదిరింపులు చేస్తున్నాడు.

ట్రంప్ బెదిరించగానే ప్రపంచంలో మూడవ అతిపెద్ద 'ఆర్థిక' వ్యవస్థగా చెప్పుకుంటున్న భారతదేశం డాలర్ రహిత వాణిజ్యం పట్ల ఆసక్తిలేదని ప్రకటించటం అమెరికా సామ్రాజ్యవాదానికి మోడీ లొంగుబాటును వెల్లడి చేస్తున్నది. భారత రూపాయి విలువ పతనానికి అధికార మార్పిడి జరిగిన దగ్గర నుంచి నేటి వరకు పాలక ప్రభుత్వాలు అనుసరించిన, అనుసరిస్తున్న సామ్రాజ్యవాద అనుకూల విధానాలతో, డాలర్ ఆధిపత్యాన్ని వ్యతిరేకించకపోవటం, దేశం స్వయం సమృద్ధిని సాధించే విధానాలు అనుసరించకపోవటం, పెద్ద ఎత్తున చేసిన విదేశీ అప్పులకు డాలర్ల రూపంలో చెల్లించటమే కారణం. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించటం ద్వారానే రూపాయి పతనం ఆగుతుంది.

# ఆగని రేషన్ బియ్యం దందా

విజయవాడ, జనవరి 8, సీజ్ ద షిప్ డ్రామా ముగిసింది. రేషన్ బియ్యం పట్టుబడిన స్టెల్లా నౌక కాకినాడ పోర్టు విడిచిపోయింది. రేషన్ బియ్యం అక్రమాలు మాత్రం ఆగలేదు. కొద్ది నెలల క్రితం చోటు చేసుకున్న హంగామాతో రేషన్ బియ్యం ధర మాత్రం కిలోకు రెండు రుపాయలు పెరిగింది ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డు కట్ట వేస్తామంటూ చేసిన హంగామా ప్రకటనలకే పరిమితం అయ్యింది. ఊరురా రేషన్ బియ్యం అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి.

పోర్టుల్లో తనిఖీలు, మిల్లుల్లో సోదాలతో రేషన్ బియ్యం స్మగ్లింగ్‌కు అడ్డు కట్ట పడుతుందని భావించినా అందుకు భిన్నంగా క్షేత్ర స్థాయిలో పరిస్థితి ఉంది. గతంలో దొంగచాటుగా సాగిన వ్యవహారం ఇప్పుడు బహిరంగంగానే సాగుతోంది. ఊరురా మొబైల్ డెలివరీ యూనిట్లలోనే బియ్యం కొనుగోళ్లు సాగుతున్నాయి. గతంలో సివిల్ సప్లైస్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేస్తారనే భయం కాస్తో కూస్తో ఉండేది. ప్రస్తుతం ఆ భయం కూడా పోయింది.ఏపీలో మూడు నెలల క్రితం రేషన్ బియ్యం అక్రమ తరలింపు వ్యవహారాలపై జరిగిన హంగామాతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ బియ్యం వ్యాపారానికి అడ్డుకట్ట పడుతుందని భావించారు. కాకినాడ పోర్టులో పవన్ కళ్యాణ్ సీజ్ ద షిప్ ఎపిసోడ్‌తో ఈ దందాకు అడ్డుకట్ట పడినట్టే అనుకున్నారు. పవన్ కళ్యాణ్ స్వయంగా తనిఖీలు చేసిన స్టెల్లా నౌకకు సైతం కస్టమ్స్ క్లియరెన్స్ లభించడంతో సోమవారం బయల్దేరి వెళ్లిపోయింది.రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ బియ్యం వ్యాపారాల సిండికేట్లు చేతులు మారినట్టు ప్రచారం జరుగుతోంది. ప్రతి జిల్లాలో మండలాల వారీగా రేషన్ దుకాణాలను నడిపించే అక్రమ సిండికేట్లలో కొత్త ముఖాలు ప్రవేశించాయి. ఇప్పటి వరకు ఈ తరహా దందాలు నడిపిన వ్యక్తుల చేతుల్లోంచి కొత్త వ్యక్తులు వాటిని దక్కించుకున్నారు. ప్రతి మండలంలో ఉన్న రేషన్ దుకాణాలను అధికార పార్టీల నేతల అనుచరులు తమ నియంత్రణలోకి తీసుకున్నారు. ప్రభుత్వం పేదల కోసం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం తినడానికి వినియోగించే సన్న రకాలు కాకపోవడంతో రేషన్ బియ్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతోంది.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ లెక్కల ప్రకారం కోటి 55లక్షల కుటుంబాలు ఉంటే అందులో కోటి 48లక్షల మందికి రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రతి ఒక్కరికి నెలకు 5 కేజీల చొప్పున బియ్యం పంపిణీ జరుగుతోంది. ప్రస్తుతం ఉన్న కార్డులకు బియ్యం పంపిణీ కోసం ఏటా 30లక్షల టన్నుల బియ్యం అవసరం అవుతున్నాయి.

వీటిలో 80శాతానికి పైగా పక్కదారి పడుతున్నాయి. ప్రభుత్వం ఒక్కో కిలో బియ్యం సేకరించి కార్డులకు అందించడానికి రూ.43.50ఖర్చు చేస్తుంటే ఆ బియ్యాన్ని రూ.10-12కు అమ్మేస్తున్నారు. రాష్ట్రంలో రేషన్ బియ్యం హడావుడి మొదలయ్యాక ఆ ధర రూ.2మేరకు పెంచి కొనుగోలు చేస్తున్నారు.ప్రస్తుతం ఏపీలో కోటి 48లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నవాయి. వీటిలో 92లక్షల కార్డులకు కేంద్ర ప్రభుత్వం నుంచి రేషన్ అందుతోంది. మరో 56లక్షల కార్డుల్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. రేషన్ కార్డులకు అందించే బియ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.5700కోట్లను వెచ్చిస్తోంది. కేంద్రం ఇచ్చే వాటాతో కలిపితే అది రూ.13వేల కోట్లకు చేరువలో ఉంటుంది. రేషన్ కార్డులతోనే ఆరోగ్యశ్రీ, ఫీజు రియింబర్స్‌మెంట?, డిబిటి పథకాలను ముడిపెట్టడంతో ఏదో ఒక మార్గంలో రేషన్ కార్డును దక్కించుకుకుంటున్నారు.చౌక ధరల దుకాణాల ద్వారా ప్రభుత్వం అందించే బియ్యాన్ని 90శాతం మంది ఆహారంగా వినియోగించడం లేదు. ప్రభుత్వం బోనస్ కలిపి రైతుల నుంచి కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని పేదలకు ఆహారంగా సరఫరా చేస్తోంది. ఇలా కిలోకు రూ.43.50 ఖర్చవుతోంది. ఒక కుటుంబంలో నలుగురు సభ్యులు ఉంటే వారికి 20కిలోల బియ్యం ప్రభుత్వం రైస్ కార్డుపై ఇస్తోంది. అంటే నెలకు ఒక్కో కుటుంబానికి రూ.870 ఖరీదైన బియ్యం అందుతోంది.అదే బియ్యాన్ని కార్డు దారుడు తీసుకోకుండా రేషన్ దుకాణాలు, మొబైల్ వాహనాలకే వదిలేస్తే కిలోకు రూ.10-12 కార్డుదారుడికి చెల్లిస్తున్నారు. కార్డులో నలుగురు సభ్యులు ఉంటే బియ్యంకు బదులుగా రూ.200 వారికి ఇస్తున్నారు.ఏడాదికి సగటున రూ.10,440 విలువైన బియ్యాన్ని రూ.2400కు అమ్మేసుకుంటున్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి నెల 3,24, 797 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డులకు చెల్లిస్తున్నారు. ఇందులో బీపీఎల్ కార్డులు, ఏపిఎల్ కార్డులు, అంత్యోదయ అన్న యోజన కార్డులు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, మిడ్ డే మీల్స్, అన్నపూర్ణ స్కీమ్, అదనపు ఏపిఎల్ కార్డులు ఉన్నాయి. మొత్తం 3.24లక్షల మెట్రిక్ టన్నుల బియ్యంలో 80శాతం పైగా తిరిగి బ్లాక్ మార్కెట్లకే వెళుతోంది. ఏడాదికి రూ.25లక్షల టన్నుల బియ్యం ఇలా పోర్టుల నుంచి తరలిపోతోంది. దీని ద్వారా నేతలు కళ్లు చెదిరేలా సంపాదిస్తున్నారు.రేషన్ కార్డు దారుల నుంచి రూ.10కు కొనుగోలు చేసే బియ్యాన్ని దళారులు రూ.16-18కు మండల, జిల్లా స్థాయి విక్రేతకు అందిస్తారు. ప్రతి జిల్లాలో రేషన్ బియ్యం మాఫియాను నియంత్రించే నాయకులు ఉన్నారు. రేషన్ వాహనాలు, దుకాణాల నుంచి బియ్యాన్ని నేరుగా వీరికి అందిస్తారు. ఒక్కో మండలంలో నెలకు సగటున 250-300 మెట్రిక్ టన్నుల బియ్యం బ్లాక్ మార్కెట్లకు తరలిపోతోంది. ప్రతి నెల రెండున్నర లక్షల కిలోల నుంచి 3లక్షల కిలోల బియ్యాన్ని రేషన్ మాఫియా సొమ్ము చేసుకుంటుంది.జిల్లా స్థాయి మాఫియా నుంచి మద్యం తయారీ దారులు, ఎగుమతి దారులకు చేరే సరికి దాని ధర గరిష్టంగా రూ.36-38కు చేరుతోంది. రేషన్ కార్డుదారుడికి రూ.10 దక్కితే అదే బియ్యం మీద దళారులు కిలోకు రూ.26-28వరకు సంపాదిస్తున్నారు. ఫలితంగా అన్ని రాజకీయ పార్టీలకు రేషన్ బియ్యం మిఠాయిలా మారింది.ప్రభుత్వం మారిన వెంటనే రేషన్ బియ్యం అక్రమ ఎగుమతులపై ఉక్కుపాదం మోపుతామని ప్రకటించింది. వాస్తవానికి రేషన్ దుకాణాలు, బియ్యం తరలింపు దందా మాత్రమే చేతులు మారింది. గత ఆర్నెల్లలో గతంలో ఉన్న వారి స్థానంలో కొత్త దళారులు పుట్టుకొచ్చారు. ఒక్కో రేషన్ దుకాణంలో ప్రతి నెల లక్షల రుపాయలు ఆదాయం కనిపిస్తుండటంతో చోట మోట నాయకులు తమ ప్రాంతంలో రేషన్ దందా కోసం ముఖ్యమైన నేతల్ని ఆశ్రయిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొబైల్ డెలివరీ యూనిట్లతో బియ్యం రవాణా చేస్తుండటంతో బ్లాక్ మార్కెటింగ్ యథేచ్ఛగా సాగుతోంది.

## పక్క దారి పడుతున్న కందిపప్పు

నెల్లూరు, జనవరి 8, పేదలకు అందాల్సిన కందిపప్పు పక్కదారి పడుతోంది. చాలా ప్రాంతాల్లో కందిపప్పు సరఫరా తక్కువ అవుతోంది. దీంతో డీలర్లు కొంతమందికే ఇచ్చి.. మిగతా పప్పును వ్యాపారులకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దాదాపు 40 శాతం వరకు లబ్ధిదారులకు కందిపప్పు అందడం లేదని తెలుస్తోంది.సంక్రాంతి పండగ వేళ పేదలు కందిపప్పు కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి నెలా కార్డుదారులకు ఇచ్చే సరఫరాలో కోత విధిస్తున్నారు. డిసెంబర్ నెలలో కూడా అరకొరగా పంపిణీ చేశారు. ఈ నెలలో అయినా అందరికీ ఇస్తారని అనుకున్నారు. కానీ పూర్తి స్థాయిలో కిందిపప్పు రాలేదు. కార్డుదారులకు ప్రతినెలా బియ్యంతో పాటు అరకిలో పంచదార, కిలో కందిపప్పు ఇవ్వాల్సి ఉంది. కానీ.. రేషన్ షాపుల ద్వారా అవి సక్రమంగా అందడం లేదు.బియ్యం, పంచదార అందరికీ ఇస్తున్నా.. 50 నుంచి 60 శాతం మందికి మాత్రమే కంది పప్పు అందిస్తున్నారు. దీంతో 40 శాతానికిపై లబ్ధిదారులకు కందిపప్పు దక్కడం లేదు. రేషన్ దుకాణాలు ద్వారా రాయితీపోనూ రూ.67కే కందిపప్పు వస్తుంది. దీంతో పేదలు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే నిత్యావసరాల ధరలు భారీగా పెరగడంతో.. కందిపప్పు ఇవ్వకపోతే ఎలా అని పేదలు ప్రశ్నిస్తున్నారు.రేషన్ షాపుల నిర్వాహకులు బియ్యంతోపాటు పంచదార, కందిపప్పు ఇవ్వాలి. కానీ చాల చోట్ల బియ్యం, చెక్కర మాత్రమే అందిస్తున్నారు. కొంత మందికి మాత్రమే కందిపప్పు అందించి.. ఇక పప్పు అయిపోయిందని చెబుతున్నారు. అలా నొక్కేసిన పప్పును బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయిపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడానికి ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని రేషన్ షాపుల ద్వారా అనేక రకాల అవసరమైన సరుకులు అందజేస్తున్నారు. తెల్ల బియ్యం, గోధుమలు, ప్రోటీన్లు అధికంగా ఉండే కందిపప్పు, పంచదార, వంట నూనెను కూడా అందిస్తున్నారు. అప్పుడప్పుడు అవసరాలను బట్టి ఉప్పు, మిరపకాయలను పంపిణీ చేస్తున్నారు.అయితే.. కొన్ని చోట్ల కందిపప్పు సక్రమంగా పంపిణీ చేయడం లేదని, ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని స్పష్టం చేస్తున్నారు. షాపుల్లో తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## రేపటి నుంచి వైకుంఠ ద్వారా దర్శనాలు

### 10 రోజుల పాటు అవకాశం, భారీ ఏర్పాట్లు చేసిన టీటీడీ

తిరుమల, జనవరి 8 జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు ఏడు లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ ఈవో జె శ్యామలరావు తెలిపారు. పది రోజుల పాటు ప్రత్యేక దర్శనాలు రద్దు చేసినట్లు పేర్కొన్నారుసామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించడమే తమ అత్యంత ప్రాధాన్యత అని టీటీడీ ఈవో జె శ్యామలరావు పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో అడిషనల్ ఈవోతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈవో మాట్లాడారు. వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లపై వివరించారు. జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు ఏడు లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేసిందని తెలిపారు.జనవరి 10 నుంచి 19 వరకు 10 రోజుల పాటు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వారం భక్తుల కోసం తెరిచి ఉంటుంది.జనవరి 10న కైంకర్యాల తర్వాత, ప్రోటోకాల్ దర్శనం ఉదయం 4.30 గంటలకు ప్రారంభమవుతుంది. తరువాత 8 గంటలకు సర్వ దర్శనం ప్రారంభం అవుతుంది.వైకుంఠ ఏకాదశి రోజున(జనవరి 10) ఉదయం 9 నుంచి 11 గంటల వరకు మలయప్ప స్వామి బంగారు రథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులను అనుగ్రహించనున్నారు.అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వాహన మండపంలో మలయప్ప స్వామి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 గంటల నుంచి 6.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తారు.జనవరి 9వ తేదీ ఉదయం 5 గంటల నుంచి తిరుపతిలోని 8 కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 90 కౌంటర్లు, తిరుమలలో ఏర్పాటు చేసిన ఒక కేంద్రంలో 4 కౌంటర్లలో ఎస్ఎస్‌డి టోకెన్లు జారీ చేయనున్నారు.జనవరి 10, 11, 12 తేదీల్లో భక్తులకు 1.20 లక్షల టోకెన్లు జారీ చేసేందుకు ఈ కింద కేంద్రాలు ఏర్పాటు చేశారు.

1. ఇందిరా మైదాన్.
2. రామచంద్ర పుష్కరిణి.
3. శ్రీనివాసం కాంప్లెక్స్.
4. విష్ణు నివాసం కాంప్లెక్స్.
5. భూదేవి కాంప్లెక్స్.
6. రామానాయుడు ఉన్నత పాఠశాల, భైరాగిపట్టెడ.
7. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఓఖీ పల్లి.
8. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిరుపతిలోని జీవకోన
9. తిరుమల వాసుల కోసం బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్

జనవరి 13-19 వరకు శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్‌లో మాత్రమే అదే రోజు దర్శనానికి రోజువారీ ప్రాతిపదికన టోకెన్లు జారీ చేస్తారు. పది రోజుల వైకుంఠ ద్వార దర్శనం కోసం ఇప్పటికే 1.40 లక్షల ఎస్ఈడీ టిక్కెట్లు, 19,500 శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదలయ్యాయి.

పది రోజుల పాటు ఈ దర్శనాలు రద్దు

ప్రోటోకాల్ వీఐపీలు మినహా, వీఐపీ బ్రేక్ దర్శనం, సీనియర్ సిటిజన్లు, శారీరక వికలాంగులు, శిశు వులు ఉన్న తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐలు వంటి ఇతర ప్రత్యేక దర్శనాలు ఈ పది రోజులలో రద్దు చేశారు. తిరుమలలో పరిమిత సంఖ్యలో వసతి అందుబాటులో ఉన్నందున, దర్శన టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే వారి టోకెన్లపై పేర్కొన్న తేదీ, సమయంలో క్యూ లోకి అనుమతిస్తారు. జనవరి 9న తిరుపతిలో ఎస్ఎస్డీ టోకెన్లు జారీ చేస్తారు.జనవరి 19 వరకు శ్రీవారి మెట్టు కౌంటర్లు మూసి ఉంటాయని టీటీడీ ఈవో జె.శ్యామలరావు తెలిపారు. ఈ పది రోజుల్లో సిఫారసు లేఖలు స్వీకరించరన్నారు. పది రోజుల పాటు తిరుమలలో వసతి గదుల ఆన్‌లైన్ బుకింగ్ రద్దు చేసినట్లు పేర్కొన్నారు. సాధారణ భక్తులకు సీఆర్వోలో వసతి కేటాయిస్తారని తెలిపారు.

12 వేల వాహనాలకు పార్కింగ్

జనవరి 8 నుంచి 11 వరకు 4 రోజుల పాటు తిరుమలలో ఎంబీసీ, ఏఆర్పీ, టీబీసీ, కాటేజ్ డోనర్ స్కీమ్ కేటాయింపు కౌంటర్ల మూసివేయనున్నారు. తిరుమలలో దాదాపు 12 వేల వాహనాలకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయనున్నారు. ఎంబీసీ, ఔటర్ రింగ్ రోడ్, ఖీఃఉఊ ఏరియా, పరకామణి భవన్ సమీపంలో పార్కింగ్ స్థలాల ఏర్పాటు చేయనున్నారు. భక్తుల సౌకర్యార్థం టికెట్లపై ఎంట్రీ పాయింట్, దిగే పాయింట్, పార్కింగ్ పాయింట్, పికప్ పాయింట్ వివరాలను ముద్రించారు.

వైకుంఠ ద్వార దర్శనాల భద్రతా ఏర్పాట్లపై తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ.. యాత్రికుల భద్రత కోసం తిరుపతిలో 1200 మంది, తిరుమలలో 1800 మంది పోలీసులతో కలిపి దాదాపు 3000 మంది పోలీసులను మోహరించినట్లు తెలిపారు. తిరుపతి, తిరుమలలోని అన్ని సర్వ దర్శన టోకెన్ల జారీ కేంద్రాల వద్ద టీటీడీ సమన్వయంతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. తిరుమలలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి నిర్ణీత తేదీ, సమయాన్ని అనుసరించి వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవాలని అభ్యర్థించారు.

# కృష్ణా, గోదావరి నేతల మిస్సింగ్

విజయవాడ, జనవరి 8, అధికారం కోల్పోయాక ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల్లో వైసీపీని నడిపించే నాయకుడు లేడన్న చర్చ ఏపీ పాలిటిక్స్‌లో జోరుగా నడుస్తోంది. ఆ జిల్లాల్లో వైసీపీ పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలాగా తయారు అయిందట. వైసీపీ అధికారం చేజారిపోగానే.. బాలారిష్టాలు మొదలయ్యాయి. ఆ జిల్లాల్లో పార్టీని నడిపించే నాయకులు కరువవుతున్నారు.ఒక్కో నాయకుడిని ఏదో ఒక కేసు వెంటాడుతోంది. తెరమరుగైన కేసులను కూటమి ప్రభుత్వం తిరగతోడుతుండడంతో కొందరు వైసీపీ నేతలకు అరెస్టు భయం పట్టుకుంది. ఇందులో ప్రధానంగా మూడు కేసులు వైసీపీ నేతలను ఉక్కబోతకు గురిచేస్తున్నాయి. చంద్రబాబు ఇంటిపై దాడి, మంగళగిరి, గన్నవరం టీడీపీ కార్యాలయాల్లో విధ్వంసం కేసులో పలువురు నేతలు నిందితులుగా ఉన్నారు.ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన పలువురు నేతలు టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అజ్ఞాత జీవితమే గడుపుతున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తమ నోటికి పని చెప్పిన మాజీ మంత్రి కొడాలి నాని, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఇప్పుడు ఎక్కడున్నారో తెలియదు. మాజీ మంత్రి కొడాలిపై నమోదైన రెండు కేసుల్లో కోర్టు బెయిల్ మంజూరు చేసినా, ప్రభుత్వం ఇంకేదైనా కేసులో ఇరికించి లోపల వేస్తుందనే భయంతో కొడాలి నాని కనిపించకుండా తిరుగుతున్నారని లోకల్ టాక్.ఇక గన్నవరంలో టీడీపీ ఆఫీస్‌లపై దాడి కేసులో వల్లభనేని వంశీకి అరెస్ట్ తప్పేలా లేదు. చాలా కాలంగా ముందస్తు బెయిల్‌పై ఉన్న వంశీ.. ఇప్పుడు బెయిల్ రద్దు కావడంతో అరెస్ట్ ఖాయమనే గాసిప్ కృష్ణా జిల్లాలో బిగ్ సౌండ్ చేస్తోంది. ఇప్పటికే ఈ కేసులో వంశీ ముఖ్య అనుచరులు రిమాండ్‌లో ఉన్నారు. దీంతో వైసీపీ ఓటమి పాలైనప్పటి నుంచి వంశీ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఒకటి రెండు సందర్భాల్లో మినహా ఆయన బయట కనిపించింది లేదు. దీంతో గన్నవరంలో ఆరునెలలుగా వైసీపీ జెండా ఎక్కడా కనరావడం లేదు. దీంతో క్యాడర్ అయోమయస్థితిలో పడిపోయింది.ఎన్నికల్లో ఓటమి తర్వాత కృష్ణా జిల్లాలో కీలకమైన అధ్యక్ష బాధ్యతల్ని పేర్ని నానికి అప్పగించింది వైసీపీ అధిష్టానం. ఇంత వరకు బాగానే ఉన్నప్పటికి, పేర్ని నాని రేషన్ బియ్యం స్కాంలో ఇరుకున్నారు. కేసుల ఎఫెక్ట్‌తో స్పీడ్ తగ్గించేసి కామ్ అయిపోయారు పేర్ని నాని.గన్నవారానికి వల్లభనేని వంశీని, గుడివాడకు కొడాలి నానిని , మచిలీపట్నానికి పేర్ని నానిని ఇన్చార్జులుగా కొనసాగిస్తున్నట్లు జగన్ ప్రకటించినా కేసుల భయంతో ముగ్గురూ క్యాడర్‌కి అందుబాటులో లేకుండా పోయారు. పెడన, పెనమలూరు నియోజకవర్గాల్లో తిరిగి కొత్త వారికి ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించారు. వారు కూడా కనిపించడం లేదని వైసీపీ కార్యకర్తలు ఆందోళన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గన్నవరం నియోజకవర్గాన్ని వీడిన వల్లభనేని వంశీ, గుడివాడకు దూరమైన కొడాలి నాని ఇప్పటివరకు ఎక్కడున్నారో తెలియదు. ఎప్పుడొస్తారో కూడా తెలియని పరిస్థితి నెలకొందిఇక గుంటూరు జిల్లా బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మరియమ్మ హత్యకేసులో అరెస్టైన నందిగం సురేశ్.. తన పాత కేసుల వివరాలను దాచిపెట్టారన్న కారణంతో ట్రయల్ కోర్టు ఆయనకు బెయిల్ నిరాకరించింది. దీంతో సుప్రీంకోర్టు కూడా తాము జోక్యం చేసుకోలేమని చెప్పింది.ఇలా చెప్పుకుంటూ పోతే గుంటూరు, కృష్ణా జిల్లాల నేతలు గడప దాటి అడుగు బయట పెట్టడం లేదట. పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాలకు సైతం వారు దూరంగా ఉంటున్నారు. చివరకు పార్టీ ప్రతిష్టాత్మకంగా పిలుపునిచ్చిన రైతు సమస్యలతో పాటు విద్యుత్ చార్జీలకు పెంపుదలకు వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళనల్లోనూ వారు కనిపించలేదు.ఇలానే కంటిన్యూ అయితే భవిష్యత్తులో పార్టీ పరిస్థితి ఏంటి అని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారంట.

రాజకీయాల్లో కేసులు, అరెస్టులు సర్వసాధారణం. కానీ క్యాడర్‌కు భరోసా కల్పించలేని స్థితిలో కీలక నేతలే ఇలా సైలెంట్‌గా ఉంటే భవిష్యత్తులో పార్టీ జండా మోసేదెవరు..? పార్టీ, కార్యక్రమాలకు వచ్చేది ఎవరు, పార్టీని నడిపించేది ఎవరని కార్యకర్తలు పెదవి విరుస్తున్నారని పార్టీ ఇన్నర్ టాక్. మరి చూడాలి ఈ సమస్యని వైసీపీ హైకమాండ్ ఎలా చక్కబెడుతుందో..

# తమ్మినేని దారెటు...



శ్రీకాకుళం, జనవరి 8, ఏపీ రాజకీయాల్లో పరిచయం అక్కర్లేని పేరు తమ్మినేని సీతారాం. ఇప్పటి వరకు 5సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తమ్మినేని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కీలక శాఖలకు మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన అనుభవం ఉంది. వైసీపీ సర్కార్‌లో శాసన సభాపతిగా కూడా పనిచేశారు. రాజకీయాల్లో తలపండిన నేతగా పేరు తెచ్చుకున్నారు తమ్మినేని.. అలాంటి సీనియర్ నేతను ఇప్పుడు సోషల్ మీడియా ముప్పుతిప్పలు పెడుతుందనే గాసిప్ మొదలైంది.ఎంత అనుభవం ఉన్నా కాలం కలిసి రాకుంటే. ఎవరైనా డీలా పడాల్సిందే. అలా వైసీపీ ఓటమి తర్వాత తమ్మినేని కూడా ఇబ్బందులుపడుతున్నారు. 2024 ఎన్నికల్లో తమ్మినేని సీతారాం ఓటమి తర్వాత సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఆమదాలవలస నియోజకవర్గ బాధ్యతల నుంచి తప్పించి శ్రీకాకుళం పార్లమెంట్ పరిశీలకులుగా బాధ్యతలు అప్పగించింది హైకమాండ్. ఆమదాలవలస అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా చింతాడ రవికుమార్‌ని నియమించారు.ఇక అప్పటి నుంచి తమ్మినేనితో పాటు ఆయన వర్గం అసంతృప్తిగా ఉన్నారనే టాక్ లోకల్‌లో రీసౌండ్ చేస్తోంది. నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు జరిగినా.. ఎక్కడా తమ్మినేని కనిపించడం లేదు. ఆమదాలవలస వైసీపీ పగ్గాలను తమ్మినేని వారసుడు వెంకట చిరంజీవి నాగ్‌కి అప్పగిస్తారని లోకల్‌లో తెగ ప్రచారం జరిగింది. కానీ చివరి నిమిషంలో అధిష్టానం చిరంజీవినాగ్‌ను కాదని చింతాడ రవికుమార్‌కు బాధ్యతల్ని అప్పగిచారు. దీంతో అప్పటి నుంచి వైసీపీ అధిష్టానంపై తమ్మినేని కుటుంబం కాస్త గుర్రుగానే ఉందని గాసిప్ వినిపిస్తోంది.సోషల్ మీడియా వచ్చి దూరం అనే మాటను చెరిపేసింది. ప్రపంచాన్ని సింగిల్ విలేజ్‌గా మార్చేసింది. ఎక్కడా ఏ మూలనా ఏం జరిగినా ప్రపంచమంతా చాటి చెబుతుంది. ఈ సోషల్ మీడియా ఓడలను బండ్లను చేయగలదు. బడ్లను ఓడలను చేయగలదు. చాలా మంది సోషల్ మీడియాను బ్రహ్మాస్త్రంగా వాడుకొని పొలిటికల్ లీడర్లుగా ఎదిగిపోయారు. అయితే అప్పుడప్పుడు సోషల్ మీడియాలో నిజాన్ని అబద్ధం డామినేట్ చేస్తోంది. సత్యం డిలేట్ అయిపోయి అసత్యం ఫార్వర్డ్ అవుతుంది. ఇలా ఇప్పటి వరకు ఎంతోమంది నేతలు చిక్కుల్లో పడ్డారు.ఇది ఇలా సాగుతుంటే రెండు నెలలుగా వైసీపీ క్యాడర్‌కి సైతం తమ్మినేని టచ్‌లోకి రావడం లేదట. నిజం చెప్పాలంటే ఆయన అజ్ఞాతంలోకి వెళ్లిపోయారా అనే అనుమానం లోకల్ కార్యకర్తలకు కూడా కలిగింది. ఇక్కడే తమ్మినేనికి అసలు చిక్కువచ్చి పడింది. సీతారాం పార్టీ మారబోతున్నారనే ప్రచారం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. కొన్ని సోషల్ మీడియా సంస్థలు ఒక్క అడుగు ముందుకేసి.. తమ్మినేని జనసేన వైపు చూస్తున్నారని కొందరు.. లేదు లేదు బీజేపీ ఆఫీస్ బాట పడతారని ఇంకొందరి తమ్మినెయిల్ తగిలించి వీడియోలు వదిలేశారు. ఇక ఆ వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. తమ్మినేని కూడా టచ్‌లో లేకపోవడంతో వైసీపీ క్యాడర్ కూడా ఇదే నిజమే అని ఫిక్స్ అయ్యారట.రెండు నెలల సుదీర్ఘ విరామం తర్వాత సిక్కోలు జిల్లాకు ఎంట్రీ ఇచ్చిన సీతారాం.. సోషల్ మీడియా ప్రచారం చూసి షాక్ ఐపోయారు. తానేంటి పార్టీ మారడం ఏంటని తల పట్టుకుంటున్నారట. ఇంతలో శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ ఆమదాలవలసలో సీతారాం ఇంటికి వెళ్లడంతో ఏదో జరుగుతుందనే అనుమానం మరింత బలపడింది. తమ్మినేని పార్టీ మారబోతున్నారని.. ఆయన్ని బుజ్జగించేందుకే స్వయంగా బొత్స వచ్చారంటూ సిక్కోలు పొలిటికల్ సర్కిళ్లలో పుకార్లు షికార్లు చేశాయి.తాను పార్టీ మారడం లేదు మహా ప్రభో అంటూ తమ్మినేని క్లారిటీ ఇచ్చేశారు. తన కుమారుడి ఆపరేషన్ కోసం వేరే రాష్ట్రానికి వెళ్లాల్సిం వచ్చిందని వివరణ ఇచ్చారు. అందుకే పార్టీ క్యాడర్‌కి టచ్‌లోకి రాలేదని చెప్పుకువచ్చారు. పీకపోయినా ఎవరైనా పవన్‌కల్యాణ్ వైపు వెళ్తారా అంటూ వివరణ కూడా ఇచ్చారట. ఇటు బొత్స సత్యనారాయణ కూడా తమ్మినేని కుమారుడి ఆరోగ్యం గురించి తెలుసుకోవడానికే వచ్చానని చెప్పుకువచ్చారు.తమ్మినేని మనసులో ఏముందో గాని.. సోషల్ మీడియా మాత్రం ఆయనికి కంటిమీద కునుకులేకుండా చేసింది. వైసీపీ క్యాడర్‌నే నమ్మించేంతలా ప్రచారాన్ని ఊదరగొట్టింది. అయితే నిప్పు లేనిదే పొగ రాదనే ప్రచారం మళ్లీ మొదలైంది. మొత్తానికి ఈ ఎపిసోడ్‌లో సోషల్ మీడియా అంచనాలు తలకిందులవుతాయా. లేదంటే నిజమే అవుతాయా.? అన్నది కాలమే నిర్ణయించాలి.

# జగన్ ఎఫెక్ట్.... మై హోమ్ లీజులు రద్దు

అనంతపురం, జనవరి 8, తనకు మీడియా సపోర్ట్ లేదంటూనే.. గత ఐదేళ్లుగా పాలన చేశారు జగన్. అదే సమయంలో వైసీపీ ప్రభుత్వం నుంచి చాలా రకాల ప్రయోజనాలు పొందింది ప్రధాన మీడియా. ఏపీ ప్రభుత్వం దూకుడు నిర్ణయాలు తీసుకుంటోంది. ముఖ్యంగా గత ప్రభుత్వం అడ్డగోలుగా ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని భావిస్తోంది. అందులో భాగంగా ఏపీవ్యాప్తంగా ఉన్న లైమ్ స్టోన్ లీజుల విషయంలో పున సమీక్షిస్తోంది. అందులో భాగంగా మై హోమ్ గ్రూపునకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని భావిస్తోంది. వైసిపి ప్రభుత్వం అనంతపురం తో పాటు చాలాచోట్ల లైమ్ స్టోన్ లీజులను 50 ఏళ్ల వరకు మై హోమ్ గ్రూపునకు కేటాయించింది. వీటిని రద్దు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో ఇది సంచలన అంశంగా మారింది.మై హోమ్ గ్రూపునకు చెందినదే టీవీ 9. గత ఐదేళ్లుగా వైసీపీకి అనుకూలంగా వ్యవహరించింది ఈ మీడియా. మై హోమ్ గ్రూప్ చైర్మన్ రామేశ్వరరావు, ఆయన కుమారుడు టీవీ9 మీడియాను వైసీపీకి అప్పగించినట్లు విమర్శ ఉంది. దాని ప్రతిఫలంగా రాష్ట్రవ్యాప్తంగా అడ్డగోలు లీజులు పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి. గత ఐదేళ్లుగా టీవీ9 తెలుగుదేశం పార్టీని టార్గెట్ చేసుకుంది. చంద్రబాబుతో పాటు లోకేష్ కు వ్యతిరేకంగా కథనాలు వండి వార్చింది. ఒకానొక దశలో వ్యక్తిత్వ హననానికి కూడా పాల్పడింది. కానీ యాజమాన్యం ఎటువంటి చర్యలకు దిగలేదు. అయితే నాడు వైసిపికి టీవీ9 మీడియాను అప్పగించడమే అందుకు కారణం.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మై హోమ్ గ్రూపునకు కేటాయించిన లీజులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీంతో వెంటనే గ్రూప్ చైర్మన్ రామేశ్వరం తో పాటు ఆయన కుమారుడు చంద్రబాబును కలిశారు. లీజులను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అయితే దీనిపై చంద్రబాబు నుంచి ఎటువంటి స్పందన రాలేనట్లు సమాచారం. గతం మాదిరిగా చంద్రబాబు ఉదాసీనంగా వ్యవహరించే అవకాశం లేదు. ఈ విషయంలో పార్టీ యువనాయకత్వం ఆలోచన మరోలా ఉంది. ఇటువంటి వారి విషయంలో ఎంతవరకైనా ముందుకెళ్లాలని యువ నాయకత్వం భావిస్తోంది. అందుకే గనుల లీజు విషయంలో మై హోమ్ గ్రూపునకు డోర్ క్లోజ్ అయినట్లు సమాచారం. మరి టీవీ9 ద్వారా ఏపీ ప్రభుత్వంపై అదే దూకుడుతో ముందుకు వెళ్తారా? వెనక్కి తగ్గుతారా అన్నది చూడాలి.

# రైల్వే లైన్ కు అమరావతి రైతులు అడ్డు

విజయవాడ, జనవరి 8, అమరావతి రాజధాని నిర్మాణం పై ఫోకస్ పెట్టారు చంద్రబాబు . గత అనుభవాల దృష్ట్యా పనులు వీలైనంతవరకు వేగవంతంగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. అదే సమయంలో రోడ్డు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రం ముందుకు వస్తోంది. ఒకవైపు అమరావతి రాజధాని పనులతో పాటు సమాంతరంగా కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నది చంద్రబాబు లక్ష్యం. ఈ విషయంలో కేంద్రం కూడా సానుకూలంగా ఉండడంతో పనులను పరుగులెత్తించాలని చంద్రబాబు భావిస్తున్నారు.

కానీ దీనికి అమరావతి రైతులుఅడ్డుపడుతుండడం విశేషం. ఇన్ని రోజులు చంద్రబాబు కోసం పరితపించిన వారు ఇప్పుడు వ్యతిరేకిస్తుండడం ప్రాధాన్యత సంతరించుకుంది.అమరావతి రాజధాని నిర్మాణంలో భాగంగా గుంటూరు, విజయవాడ నగరాలను అనుసంధానం చేస్తూ రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా నంబూరు వరకు ఈ లైను నిర్మించనున్నారు. నంబూరు జంక్షన్ గా చేయనున్నారు. తద్వారా అమరావతి రాజధాని నిర్మాణానికి రెండు నగరాలు అనుసంధానం కానున్నాయి. గుంటూరు వెళ్లే అవసరం లేకుండా చెన్నై తిరుపతి కూడా వెళ్ళిపోవచ్చు. ప్రస్తుతం ఈ రైల్వే లైన్ కు సంబంధించి సర్వే జరుగుతోంది. ఎన్టీఆర్ జిల్లాలో అధికారులు భూమిని సేకరించాల్సి ఉంది. దీనికి గాను నోటిఫికేషన్ జారీ చేశారు. స్థానికంగా సమావేశాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు. అమరావతిని నిర్మించేందుకు 29 గ్రామాల పరిధిలో భూ సమీకరణ ఎలా జరిగిందో.. అలానే తమ భూములు తీసుకోవాలని ఇక్కడి రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా కంచి కర్ల మండలంలో భూసేకరణ జరుగుతోంది. అయితే ఈ లైన్ ఏర్పాట్లు భాగంగా భూములు కోల్పోతున్నవారు తమ కుటుంబంలో ఒకరికి రైల్వే ఉద్యోగం కావాలని కోరుతున్నారు. అలాగే గ్రామాల్లో రోడ్ల మరమ్మతులతో పాటు కొత్త రహదారులు వేయాలని డిమాండ్ చేస్తున్నారు.

దీంతో అధికారులకు షాక్ తగులుతోంది.ఒకవైపు వీలైనంత త్వరగా అమరావతి ప్రాజెక్టులను పూర్తి చేయాలని చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారు. ఎట్టి పరిస్థితుల్లో 2029 నాటికి పూర్తిస్థాయిలో అమరావతి నిర్మాణ పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఒకవైపు రాష్ట్ర పాలనతో పాటు సమాంతరంగా అమరావతి పై ఫోకస్ పెట్టారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే అమరావతి రైతుల నుంచి కొత్త కోరికలు వస్తుండడంతో.. ప్రభుత్వానికి షాక్ తగిలినట్లు అవుతోంది. అయితే ఈ కొత్త రైల్వే లైన్ విషయంలో రైతుల నుంచి వస్తున్న అభ్యంతరాలపై ప్రభుత్వం ఎలా ముందుకెళ్తుందో చూడాలి.

# భయం కాదు జాగ్రత్త అవసరం

అదిగో పులి అంటే ఇదిగో తోక అంటూ సామాజిక మాధ్యమాల్లో బాధ్యతారహితంగా పోస్టులు పెట్టేవారి పుణ్యమాని హెచ్ఎంపివి పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగిపోతోంది. నిజానికి అనేక ఆసియా దేశాలకు ఇది శీతాకాలం. ఇన్‌ఫ్లూయెంజా, మైక్రోప్లాస్మా, నిమోనియా వంటి వ్యాధులు ప్రబలి, జలుబు, దగ్గు, ఇతర శ్వాసకోశ వ్యాధులతో జనం బాధపడటం సహజం. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే పిల్లలూ, పెద్దలూ త్వరితగతిన ఇలాంటి వ్యాధులకు లోనవుతూ ఉంటారు. కోవిడ్ వ్యాప్తి చెందిన తొలినాళ్లలో అవగాహన లేమివల్ల ప్రజలను అప్రమత్తం చేయడంలోనూ, సరైన నిరోధక చర్యలు చేపట్టడంలోనూ జరిగిన జాప్యం లక్షలాదిమంది ప్రాణాలను బలిగొనడానికి కారణమైంది. మరో వైరస్ వ్యాప్తి చెందుతోందని తెలిస్తే, ఆందోళన చెందడం సహజం. అయితే, గత ఏడాదితో పోలిస్తే తమ దేశంలో హెచ్ఎంపివి కేసులు తగ్గాయంటూ చైనా గణాంకాలతోసహా పేర్కొంటూ ఉండగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం ఇప్పటి వరకూ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించకపోవడాన్ని బట్టి హెచ్ఎంపివి అంత ప్రమాదకరమైన వైరస్ కాదని తెలుస్తోంది. ఈ సూక్ష్మక్రిముల బారిన పడినవారు కోవిడ్ లాగానే శ్వాసకోశ వ్యాధులకు లోనవుతారని తేలినా, ఇప్పటివరకూ దీనికి వ్యాక్సిన్ కనిపెట్టకపోవడం వైద్య ఆరోగ్య శాఖ ఉదాసీన వైఖరికి ఉదాహరణ.కరోనా మహమ్మారి విలయతాండవం సృష్టించి ఐదేళ్లు గడిచినా, ఇప్పటికీ ఆ పేరు వింటే చాలు వెన్నులోంచి వణుకు పుడుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఈ మహమ్మారి వైరస్ లక్షలాది మందిని కబళించింది. దీని బారినపడి బతికి బట్టకట్టినవారు ఉన్నా, దాని ప్రభావంతో ఇప్పటికీ పడరాని పాట్లు పడుతున్నారన్నది తోసిపుచ్చలేని నిజం. మళ్లీ అలాంటి వైరస్ ఒకటి వెలుగు చూసిందనీ, మానవాళిని తుదముట్టించేందుకు ముంచుకువస్తోందని తెలిస్తే ఎలా ఉంటుంది? ఇప్పుడా పరిస్థితి ప్రజానీకానికి కంటి మీద నిద్ర లేకుండా చేస్తోంది. కరోనా వైరస్‌కు పుట్టినిల్లయిన చైనాలోనే హెచ్ఎంపివి అనే కొత్తరకం వైరస్ పుట్టి, విస్తృతంగా వ్యాప్తి చెందుతోందని, దీని బారినపడిన జనం వేల సంఖ్యలో ఆస్పత్రులలో చేరుతున్నారని సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా పోస్టవుతున్న వీడియోలను చూసి జనం బెంబేలెత్తిపోతున్నారు.తాజాగా బెంగళూరులోను, అహ్మదాబాద్‌లోను వెలుగుచూసిందన్న వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. బెంగళూరులోని ఒక ఆస్పత్రిలో ఎనిమిది నెలలు, మూడు నెలలు వయసున్న ఇద్దరు పసికందులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, హెచ్ఎంపివి జాడలు బయటపడ్డాయని ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ సంస్థ వెల్లడించింది. ఇండియాలోనే కాకుండా, అనేక దేశాల్లో జనావళి ఈ వైరస్ గురించి చర్చించుకోవడం, ఆందోళన చెందడం కొన్ని రోజులుగా జరుగుతోంది. ఇటీవల చైనాలోనూ, తాజాగా బెంగళూరు, అహ్మదాబాద్ నగరాల్లోనూ వెలుగు చూసిందని చెబుతున్న హ్యూమన్ మెటానిమో వైరస్ (హెచ్ఎంపివి) కోవిడ్ లా ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినదేమీ కాదు. దీని జాడలు 2001లోనే నెదర్లాండ్స్‌లో బయటపడ్డాయి. 2018లో ప్రపంచవ్యాప్తంగా ఆస్పత్రిపాలైన చిన్నారుల్లో మూడు నుంచి పది శాతం మంది హెచ్ఎంపివి బారిన పడినట్లు ఒక అధ్యయనంలో తేలింది. దీనిని బట్టి ఈ వైరస్ ప్రపంచానికి పాతదేనని స్పష్టమవుతోంది.చైనాలో హెచ్ఎంపివి కేసులు పెరుగుతున్నట్లుగా వస్తున్న వార్తలపై తక్షణమే స్పందించి, ప్రపంచ ఆరోగ్య సంస్థను వివరాలకోసం అడగడం భారత ప్రభుత్వం అప్రమత్తతను తెలియజేస్తోంది. దీనికి తోడు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ రంగంలోకి దిగి, జాయింట్ మానిటరింగ్ గ్రూప్ సమావేశం నిర్వహించి, హెచ్ఎంపివి వ్యాప్తి, నివారణపై తీసుకోవలసిన చర్యల గురించి చర్చించింది. దేశవ్యాప్తంగా ఆరోగ్యశాఖాధికారులు పలు ప్రాంతాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నారు. బెంగళూరులో హెచ్ఎంపివి వైరస్ సోకిన ఇద్దరు పసికందుల్లో ఒకరు ఇప్పటికే ఆస్పత్రినుంచి డిశ్చార్జ్ కాగా, మరొకరిలో వ్యాధి తగ్గుముఖం పట్టిందన్న విషయం గమనార్హం. పైగా ఈ ఇద్దరికీ విదేశాల నుంచి వచ్చినవారివల్ల ఈ వైరస్ సోకలేదన్న ఆరోగ్య శాఖ ప్రకటనను బట్టి, కోవిడ్ మాదిరిగా హెచ్ఎంపివి ఇప్పటికిప్పుడు చైనా నుంచి దిగుమతైన వైరస్ కాదన్న సంగతి స్పష్టమవుతోంది.వ్యాధులవ్యాప్తి అంతగా లేనప్పటికీ గత కోవిడ్ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని హెచ్ఎంపివి వ్యాప్తిని అరికట్టేందుకు చైనా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటోందని అక్కడి అధికార మీడియా వెల్లడించడం ఊరట కలిగించే విషయం. ఏదిఏమైనా, హెచ్ఎంపివి వైరస్ జాడలు మన దేశంలోనూ బయటపడిన నేపథ్యంలో మరింత వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం అవసరం. వ్యాధి నిర్ధారణ కేంద్రాలను ఏర్పాటు చేసి, హెచ్ఎంపివి జాడ కనిపెట్టి, ఈ మహమ్మారిని మొగ్గలోనే తుంచేందుకు ప్రభుత్వాలు నడుం బిగించాలి. ప్రజలు తమ వంతు బాధ్యతగా స్వీయ రక్షణ చర్యలు చేపట్టడం అత్యంత ఆవశ్యకం.

## ఓ వైపు చలి... మరో వైపు వైరస్

హైదరాబాద్, జనవరి 8, రెండు తెలుగు రాష్ట్రాల్లో చలిగాలుల తీవ్రత తగ్గలేదు. రోజురోజురోకూ కనిష్ట ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి.మరోవైపు హెచ్ఎంపీవీ వైరస్ భయపెడుతుంది. చలికాలంలో వైరస్ వ్యాప్తి చెందుతుందన్న భయంతో ఈ చలి ఎప్పుడు తగ్గుతుందా? అని అందరూ వెయిట్ చేస్తుంటారు. చలి తీవ్రత పెరగడంతో ప్రజలు వణికిపోతున్నారు. సాయంత్రం ఐదు గంటల నుంచి ఉదయం పది గంటల వరకూ చలి తీవ్రత అస్సలు తగ్గడం లేదు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు బయటకు రావడానికే భయపడుతున్నారు. ఉదయం విధులకు వెళ్లాల్సిన వారు సయితం చలి తీవ్రతకు ఇబ్బంది పడుతున్నారు. గీజర్ల వాడకం పెరిగిపోయింది. కరెంట్ బిల్లు కూడా తడిసి మోపెడవుతుంది. తెలంగాణలో చలి తీవ్రత బాగా పెరిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మెదక్ లో అత్యల్పంగా 9.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదయినట్లు వాతావరణ శాఖ అధికారుల తెలిపారు. పటాన్‌చెరులో 11.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఆదిలాబాద్, కుమురం భీం జిల్లాల్లోనూ చలి తీవ్రత ఎక్కువగా ఉంది. చలి మంటలతో చలి నుంచి అనేక మంది కాపాడుకుంటున్నారు. అయితే చలి తీవ్రత కారణంగా అనేక మంది వ్యాధుల బారిన పడుతున్నారు. జలుబు, దగ్గు, జ్వరం వంటి రోగాలతో ఆసుపత్రులకు వస్తున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులన్నీ ఇటువంటి రోగాలతో వస్తున్న వారితో కిటకిట లాడుతున్నాయని వైద్యనిపుణుల చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ ఏరియాలోనూ చలి తీవ్రత ఎక్కువగా ఉంది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో చలి చంపేస్తుంది. ఏపీలోని ఏజెన్సీల్లో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీంతో పాటు హెచ్ఎంపీవీ వైరస్ ఈ కాలంలో ఎక్కువగా వ్యాప్తి చెందుతుందని భావించి ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. హైదరాబాద్ వంటి నగరంలో ఉదయం పది గంటల వరకూ వీధులన్నీ నిర్మానుష్యంగాకే కనిపిస్తున్నాయి. చలి దెబ్బకు వ్యాపారాలు కూడా దెబ్బతిన్నాయని చిరు వ్యాపారులు చెబుతున్నారు. చలికి పండ్ల విక్రయాలు కూడా తగ్గాయంటున్నారు. మరో నాలుగు రోజులు చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని అధికారులు చెబుతున్నా, శివరాత్రి వరకూ చలి ఇలాగే ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు.

## ఏపీకి ప్రత్యేక హోదా..విభజన హామీలపై మోడీతో ప్రకటన చేయించండి వైఎస్ షర్మిలా రెడ్డి

విజయవాడ చంద్రబాబు గారు..మీరు మోడీ కోసం ఎదురు చూస్తుంటే, ఆయన ఇచ్చిన వాగ్దానాల కోసం రాష్ట్రం ఎదురు చూస్తోందని ఏపీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. విభజన హామీలపై చేసిన మోసాలపై నిలదీసేందుకు ప్రజానీకం ఎదురు చూస్తోంది. తిరుపతి వేదికగా మీ సమక్షంలోనే రాష్ట్రానికి 10 ఏళ్లు ప్రత్యేక హోదా అన్నారు. 10 ఏళ్లు కాదు 15 ఏళ్లు కావాలని మీరు అడిగారు. మాటలు కోటలు దాటాయి తప్పిస్తే.. చేతలకు దిక్కులేదని అన్నారు.

రాష్ట్రానికి సంజీవని లాంటి హోదా హామీని అందరు కలిసి ఆటకెక్కించారు. వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చిన పాపాన పోలేదు. ఢిల్లీని తలదన్నే రాజధాని కట్టలేదు. పారిశ్రామిక కారిడార్లు స్థాపన జరగలేదు. 10 ఏళ్లు దాటినా పోలవరం నుంచి చుక్క నీరు పారలేదు. కడప స్టీల్ కట్టలేదు. విశాఖ ఉక్కును రక్షించలేదు.

# తెలుగు రాష్ట్రాల్లో చర్చ ఎవరు బెటర్...

హైదరాబాద్, జనవరి 8, ఎన్నికల సమయంలో అన్నిరాజకీయ పార్టీలు అలివి కాని హామీలు ఇస్తాయి. ఆ హామీలను విని ప్రజలు పట్టం కడతారు. తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల అమలు విషయంలో అధికార పార్టీ గత ప్రభుత్వం పై నెపం నెట్టే ప్రయత్నం చేస్తుంది. అది ఆంధ్రప్రదేశ్ అయినా.. తెలంగాణ అయినా ఒక్కటే. గత ప్రభుత్వాలు చేసినఅప్పుల కారణంగా తాము సంక్షేమ పథకాలను అమలు చేయలేకపోతున్నామని అక్కడ చంద్రబాబు, ఇక్కడ రేవంత్ రెడ్డి పదే పదే చెబుతున్నారు. ప్రజలకు అవన్నీ అనవసరం. ఎన్నికలకు ముందు అప్పుల గురించి ముందే తెలిసినా ఎన్నికల ప్రచారంలో మాత్రం హామీలు ఇచ్చి ఇప్పుడు కోత పెట్టడం పై ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ముందు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తాము అధికారంలోకి వస్తే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి ఇరవై వేల రూపాయల పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పది వేల రూపాయలతో కలిపి తాము పది వేలు కలిపి అన్నదాత సుఖీభవ పథకం కింద త్వరలోనే రైతులకు సాయం అందిస్తామని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వం కూడా అదే మాదిరి నాడు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులను కలిపి రాష్ట్ర నిధులను చేర్చిరైతులు సాయం అందచేసింది. ఇప్పుడు చంద్రబాబు కూడా అదే తరహాలో రైతులకు పెట్టుబడి సాయాన్ని పదివేలు కేంద్రం ఇస్తే పది వేలు ప్రభుత్వం ఇస్తామని ప్రకటించడం ఎంతవరకూ సబబని ప్రశ్నిస్తున్నారు. ఇక్కడే పదివేల రూపాయలు కోత పెట్టారని రైతులు అంటున్నారు.నాడు వైసీపీ ప్రభుత్వం కూడా అప్పట్లో ఆరువేలు కేంద్ర ప్రభుత్వ నిధులు, రాష్ట్ర ప్రభుత్వం మరో ఆరు వేల రూపాయలను కలిపి పన్నెండు వేల రూపాయలను రైతులకు చెల్లించేది. కానీ చంద్రబాబు ఇరవై వేల రూపాయలు సాయం చేస్తామని ప్రకటించడంతో గత ఎన్నికల్లో రైతులందరూ కూటమి ప్రభుత్వం వైపు మొగ్గు చూపారు. దీంతో అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం చంద్రబాబు తమ ప్రభుత్వం నుంచి పదివేల రూపాయలను మాత్రమే రైతులకు ఇవ్వడమేంటన్న ప్రశ్నఎదురవుతుంది. పీఎం కిసాన్ సమ్మాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఒక్కసారిగా పదివేల రూపాయలకు పెంచింది. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం పెంచకపోతే చంద్రబాబు ఇచ్చేవారు కాదా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు. అయితే తమది కూటమి ప్రభుత్వం కాబట్టి రెండు పార్టీలూ కూటమిలో ఉన్నాయి కాబట్టి తాము కలసి సాయం అందచేస్తామని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు.మరొక వైపు తెలంగాణలో మాత్రం రేవంత్ రెడ్డి రైతులకు పన్నెండు వేల రూపాయలు ప్రకటించారు. కేవలం రైతులకు మాత్రమే కాదు వ్యవసాయకూలీలకు కూడా సాయం అందచేస్తామని ప్రకటించారు. తెలంగాణలో రైతులకు అదనంగా రెండు వేల రూపాయలు అందుతున్నాయి. తెలంగాణలోని రైతులకు కూడా కేంద్ర ప్రభుత్వం పది వేల రూపాయలు ఇస్తుండగా, రేవంత్ రెడ్డి సర్కార్ పన్నెండు వేల రూపాయలు ఇస్తుంది. అంటే ఇక్కడ అదనంగా రెండు వేల రూపాయలు చెల్లిస్తుంది. ఇక్కడ కూడా తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఎన్నికలకు ముందు పదిహేను వేల రూపాయలు రైతు భరోసా ఇస్తామని ప్రకటించింది. అయితే దానిని మూడు వేల రూపాయలు తగ్గించిందన్న విమర్శలు కూడా విపక్షాల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. కానీ ఆంధ్రప్రదేశ్ తో పోల్చుకుంటే తెలంగాణ లో రైతులకు అదనంగా రెండు వేల రూపాయలు రైతు భరోసా నిధులు జమ అవుతుండటంతో ఏపీ కంటే తెలంగాణాయే బెటర్ అన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. అంటే చంద్రబాబు కంటే రేవంత్ రెడ్డి బెటర్ అంటూ కొందరు నెట్టింట కామెంట్స్ పెడుతున్నారు.

# కనిష్టానికి వృద్ధిరేటు..

ముంబై, జనవరి 8, భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలపడుతోంది.. గతంతో పోలిస్తే ఆర్థిక వృద్ధి గాడిలో పడింది.. కాస్త మందగమనం ఉన్నప్పటికీ.. అనేక విషయాల్లో ముందంజలోనే ఉంది.. ఈ క్రమంలో ఎఫ్ వై25లో భారతదేశ జీడీపీ వృద్ధి 4 సంవత్సరాల కనిష్ట స్థాయి 6.4%కి చేరుకోవచ్చని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. మొదటి ముందస్తు అంచనాల ప్రకారం.. మందగమనం, ఆర్థిక కార్యకలాపాల గురించి హైలైట్ చేస్తుంది.. భారత ఆర్థిక వ్యవస్థ నాలుగేళ్లలో అత్యంత నెమ్మదిగా వృద్ధి చెందగలదని సూచిస్తుంది. నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (ఔూా) విడుదల చేసిన మొదటి ముందస్తు అంచనాల ప్రకారం.. భారతదేశ ఉఆఖ వృద్ధి ఎఫ్ వై24లో 8.2% నుంచి ఎఫ్ వై25లో 6.4%కి తగ్గుతుందని అంచనా వేసింది..మొదటి ముందస్తు అంచనాల మందగమనం ఆర్థిక కార్యకలాపాల మరింత పతనాన్ని హైలైట్ చేస్తుంది.. ఆర్థిక వ్యవస్థ గత నాలుగు సంవత్సరాలతో పోలిస్తే అత్యంత నెమ్మదిగా వృద్ధి చెందగలదని సూచిస్తుంది."ఎఫ్ వై 2023-24 కోసం జీడీపీ తాత్కాలిక అంచనా లో 8.2% వృద్ధి రేటుతో పోలిస్తే ఎఫ్ వై 2024-25లో వాస్తవ జీడీపీ 6.4% పెరుగుతుందని అంచనా వేసింది.. నామమాత్ర జీడీపీ 9.7% వృద్ధి రేటును సాధించింది. ఎఫ్ వై 2024-25 ఈజలో 9.6% వృద్ధి రేటు కంటే ఎక్కువ 2023-24" అని ఔూా డేటా పేర్కొంది.మార్చి 2025తో ముగిసే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇటీవలి రిజర్వ్ బ్యాంక్ అంచనా 6.6% కంటే ఈ అంచనా తక్కువగా ఉంది.. ముందస్తు అంచనా, బడ్జెట్ లెక్కల్లో కీలక పాత్ర పోషిస్తుంది.. జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో నమోదైన 5.4% జీడీపీ వృద్ధికి షాక్ ఇచ్చింది. ఈ ఆశ్చర్యకరమైన సంఖ్య ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి దాని వృద్ధి అంచనాను మునుపటి 7.2% నుంచి.. 6.6%కి తగ్గిస్తూ భారతీయ రిజర్వ్ బ్యాంక్ ప్రకటన విడుదల చేసింది..స్థిర ధరల వద్ద వాస్తవ జిడిపి ఎఫ్ వై24లో రూ.173.82 లక్షల కోట్ల నుంచి ఎఫ్‌వై25లో రూ.184.88 లక్షల కోట్లకు పెరుగుతుందని అంచనా. ప్రస్తుత ధరల ప్రకారం నామమాత్రపు ఉఆఖ గత ఏడాది రూ.295.36 లక్షల కోట్లతో పోలిస్తే 9.7% వృద్ధి చెంది రూ.324.11 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా.రియల్ గ్రాస్ వాల్యూ యాడెడ్ (ఉఀ) 6.4% వద్ద పెరుగుతుందని అంచనా వేయగా.. ఇది ఎఫ్ వై 24లో 7.2% నుంచి క్షీణత ఉండవచ్చు..మందగమనం ఉన్నప్పటికీ, కీలక రంగాలు ఆశాజనకంగా ఉన్నాయి. వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలు ఎఫ్ వై 24లో 1.4% నుంచి 3.8% పెరుగుతాయని అంచనా వేశారు.. నిర్మాణ రంగం 8.6%, ఆర్థిక, రియల్ ఎస్టేట్, వృత్తిపరమైన సేవలు 7.3% వృద్ధి చెందుతుందని అంచనా వేశారు.గృహ వ్యయానికి కీలక సూచిక అయిన ప్రైవేట్ తుది వినియోగ వ్యయం (ఖఈఅఇ) ఎఫ్ వై 24లో 4.0%తో పోలిస్తే ఎఫ్ వై 25లో 7.3% పెరుగుతుందని అంచనా వేశారు. ఇంతలో, ప్రభుత్వ తుది వినియోగ వ్యయం (ఉఈఅఇ) గత ఆర్థిక సంవత్సరం 2.5% నుంచి 4.1% వృద్ధి రేటుతో పుంజుకోవచ్చని అంచనా వేశారు.వృద్ధి క్షీణించినప్పటికీ, కొన్ని రంగాలు స్థితిస్థాపకంగా ఉండే అవకాశం ఉందని ఈ అంచనాలు పేర్కొంటున్నాయి.. మొత్తం వృద్ధి మందగించినప్పటికీ ఆర్థిక కార్యకలాపాలు కొనసాగుతాయని ఈ డేటా చెబుతోంది.

# ఫిబ్రవరి 12 నుంచి మేడారం జాతర



హైదరాబాద్, జనవరి 8, ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర, తెలంగాణ కుంభమేళాగా పేరొందిన మేడారం సమ్మక్క, సారలమ్మ మినీ జాతర తేదీ ఖరారైంది. ఫిబ్రవరి 12 నుంచి ఫిబ్రవరి 15వరకు మేడారం మినీ జాతర జరగనుందంటూ 2024 అక్టోబర్‌లోనే మేడారం ఆలయ ట్రస్టు షెడ్యూల్‌ను ప్రకటించింది. జాతరకు సంబంధించిన ఏర్పాట్లను ప్రారంభించాలని మేడారం పూజారుల సంఘం రాష్ట్ర దేవదాయ శాఖ అధికారులనుకోరింది. కాగా తాజాగా ఈ జాతర ఏర్పాట్లపై అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష చేపట్టారు. భక్తులకు సౌకర్యాలు, తదితర అంశాలపై చర్చించారు. ఈ మీటింగ్ కు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, ఇతర అధికారులు హాజరయ్యారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి సీతక్క, అధికారులను ఆదేశించారు. మేడారం పూజారుల ప్రకారం, నాలుగు రోజులపాటు జరగనున్న ఈ జాతరలో భాగంగా.. ఫిబ్రవరి 12న ఆలయ శుద్ధి, పూజలు, గ్రామ నిర్బంధంతో సహా ఆచారాలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 13 న, సమ్మక్క - సారలమ్మ దేవతలను పసుపు, కుంకుమలతో పూజిస్తారు. ఫిబ్రవరి 14, 15న మండమెలిగే కార్యక్రమం జరగనుంది. రాష్ట్రప్రభుత్వం రెండేళ్లకు ఒకసారి మేడారం జాతరను నిర్వహిస్తుండగా.. భక్తుల అభ్యర్థన మేరకు ఇటీవలి కాలంలో మినీ జాతర (మండ మెలిగే)ను నిర్వహిస్తున్నారు. కాకతీయ రాజులకు ఎదురించి పోరాడిన ఆదివాసీ మహిళలు సమ్మక్క, సారక్కలను స్మరించుకునేందుకు ఈ జాతరను నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం తాడ్వాయి మండలంలోని చిన్న మేడారం గ్రామంలో నిర్వహించే సమ్మక్క-సారక్క జాతరకు గిరిజనలతో పాటు, పలు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివస్తారు.తెలంగాణలో జరిగే ఈ అతిపెద్ద జాతరకు రాష్ట్రం నుంచి మాత్రమే కాకుండా మహారాష్ట్ర, ఒరిస్సా, చత్తీస్ఘఢ్ రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు తరలివస్తారు. వనదేవతలకు బంగారం (బెల్లం) రూపంలో తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఆ సమయంలో వనంలో కొలువైన వనదేవతకు జనం మధ్యకు రావడంతో అడవంతా జనసంద్రమవుతుంది. అయితే మహా జాతర నిర్వహించిన మరుసటి సంవత్సరం మినీ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయనుంది. మౌలిక వసతులు, తాగునీటి సౌకర్యం, టాయిలెట్లు, రవాణా, భద్రత ఏర్పాట్లతో పాటు పలు ఏర్పాట్లు చేయనుంది.

# హరీష్ రావుకు పార్టీ బాధ్యతలు



హైదరాబాద్, జనవరి 8,ఫార్ములా ఈ కారు రేసు కేసులో ఒక స్పష్టత అయితే వచ్చింది. ఈ కేసుకు సంబంధించి కేటీఆర్ అరెస్ట్ ఖాయమని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. ఏసీబీ అరెస్ట్ చేస్తే బయటకు బెయిల్ పై వచ్చేందుకు ఎంత సమయం పడుతుందో కూడా తెలియదు. దీంతో న్యాయనిపుణులతో న్యాయపరమైన అంశాలు మాత్రమే చర్చించిన కేటీఆర్ పార్టీ కార్యక్రమాలను ఎవరు తీసుకెళతారన్న దానిపై కూడా గులాబీ పార్టీ నేతలతో సమావేశమయ్యారు. నందినగర్ లోని కేటీఆర్ నివాసం నుంచే ఎర్రవెల్లి ఫాం హౌస్ లో ఉన్న కేసీఆర్ తో కూడా ఈ విషయాలను చర్చించినట్లు తెలిసింది. కేటీఆర్ అరెస్ట్ తర్వాత ఎవరి నాయకత్వంలో పార్టీ పనిచేయాలన్న దానిపై కూడా సమాలోచనలు జరిపారు. అయితే కొందరు ఈ సమావేశంలో కల్వకుంట్ల కవిత పేరు చెప్పారని తెలిసింది. అయితే కేసీఆర్ ఇందుకు అంగీకరించలేదని అంటున్నారు. కవితకు పార్టీ పగ్గాలు తాత్కాలికంగానైనా అప్పగించేందుకు కేసీఆర్ సుముఖత వ్యక్తం చేయలేదని పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. హరీశ్ రావు విషయంలోనూ ఆయన అంత సుముఖంగా లేరని చెబుతున్నారు. కవిత, హరీశ్ రావుల పేర్లు కేటీఆర్ జైలుకు వెళ్లిన తర్వాత పార్టీ కార్యక్రమాలను చేపడితే బాగుంటుందన్న సూచనలను కూడా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తోసిపుచ్చినట్లు చెబుతున్నారు. కేటీఆర్ లేని సమయంలో పార్టీ కార్యక్రమాలను ఎవరు పర్యవేక్షించాలన్న దానిపై తాను నిర్ణయం తీసుకుంటానని కేసీఆర్ నేతలకు చెప్పినట్లు తెలిసింది.కానీ నేతలు చెబుతున్న సమాచారం మేరకు కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగుతారని చెబుతున్నారు. మరొకరికి పార్టీ పగ్గాలు అప్పగించడం కంటే తానే బయటకు వచ్చి పార్టీ కార్యక్రమాలకు పిలుపునివ్వడం మంచిదన్న యోచనలో కేసీఆర్ ఉన్నారని అంటున్నారు. కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తి కావడంతో తాను ఇకబయటకు రాక తప్పదని కూడా కేసీఆర్ సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. తానే వచ్చి రాష్ట్ర వ్యాప్త పర్యటన చేసి రాష్ట్రంలో వివిధ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని కేసీఆర్ నిర్ణయించుకున్నట్లు సమాచారం. కేటీఆర్ అరెస్ట్ అయిన వెంటనే ఎర్రవెల్లి ఫాం హౌస్ నుంచి కేసీఆర్ బయటకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారని, రాష్ట్ర వ్యాప్త పర్యటనకు ముందు మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ వైఫల్యాలను కూడా ఎండగట్టేందుకు ఆయన రెడీ అవుతున్నట్లు గులాబీ పార్టీ వర్గాలు వెల్లడించాయి.

రిస్క్ తీసుకుంటున్న కేటీఆర్

ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ ను హైకోర్టు కట్టివేసింది. అరెస్టు నుంచి కల్పించిన రక్షణ కూడా ఎత్తి వేసింది. ఉదయం తీర్పు రాగానే సాయంత్రం అలా కేటీఆర్ కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే ఆయన న్యాయపోరాటం ఆయనకు రిస్క్‌గా మారుతుందని.. ధైర్యంగా నిలబడి విచారణ ఎదుర్కొంటే ప్రజల నుంచి సానుభూతి అయినా వస్తుందన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో ఉంది. ఇప్పుడు సుప్రీంలోనూ ఊరట లభించకపోతే అన్ని న్యాయపరమైన అవకాశాలను కోల్పోవడంతో పాటు కేసులో ఏదో ఉందని అందుకే ఆయనకు రిలీఫ్ దక్కలేదని ప్రజల్లో ప్రచారం జరిగే అవకాశం ఉంది. ఫార్ములా ఈ రేసు కేసులో ఎలాంటి అవినీతి లేదని కేటీఆర్ గట్టిగా వాదిస్తున్నారు. ఇందులో పస లేదని లొట్టపీసు కేసు అని హైకోర్టు క్వాష్ పిటిషన్ కొట్టివేసిన తర్వాత కూడా వ్యాఖ్యానించారు. అందుకే ఆయన న్యాయపోరాటానికి మొగ్గు చూపారు. ఈ క్రమంలో ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే సుప్రీంకోర్టు వరకూ వెళ్లడం ఎందుకని తప్పు చేయనప్పుడు ఎందుకు అలా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. నిజాయితీ పరుడు అయితే నిరూపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎద్దేవా చేస్తోంది. అయితే రాజ్యాంగపరమైన అన్ని అవకాశాలను వినియోగించుకునే హక్కు తనకు ఉందని.. అందుకే సుప్రీంకోర్టుకు పోయామని న్యాయపోరాటం చేస్తున్నామని కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. ఏసీబీ లేదా ఈడీ ఎలాంటి దూకుడు చర్యలు తీసుకున్నా కేటీఆర్ కు రాజకీయంగా ప్లస్ అవుతుందనే అంచనాలు ఉన్నాయి. అరెస్టులు చేయడం వల్ల రాజకీయంగా ఆయనకు సానుభూతి వస్తుంది తప్ప దాని వల్ల ఉపయోగం ఏమీ ఉండదని ఇప్పటి వరకూ జరిగిన రాజకీయాలతో ఎవరికైనా అర్థం అవుతుందని కాంగ్రెస్ నేతలూ బహిరంగంగానే చెబుతున్నారు. అదే కక్ష సాధింపులు అనే భావన ప్రజలకు రాకుండా న్యాయపరమైన అన్ని అవకాశాలనూ వినియోగించుకున్న తర్వాత అరెస్టు చేస్తే కేటీఆర్ తప్పు చేసినందునే న్యాయవ్యవస్థ రిలీఫ్ ఇవ్వలేదన్న అభిప్రాయం ప్రజల్లోకి వెళ్తుంది. అప్పుడు అరెస్టు చేసినా రియాక్షన్ రాదని అనుకుంటూ ఉండవచ్చు. అందుకే అరెస్టు చేయకుండా కేటీఆర్ కు అన్ని న్యాయపరమైన అవకాశాలను కల్పిస్తున్నారని భావిస్తున్నారు. పిటిషన్ వేయడానికి ఎలాంటి అభ్యంతరాలు లేవు కానీ రాజకీయంగా ఎలాంటి పరిణామాలు వస్తాయన్నదానిపైనే కేటీఆర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే ఏసీబీ సుప్రీంకోర్టులో కేవియట్ వేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఏసీబీ అధికారులు గ్రీన్ కో తో పాటు సబ్సిడరీ కంపెనీల్లో సోదాలు ప్రారంభించారు. ఈ కేసులో ఏ టుగా ఉన్న ఐఏఎస్ అధికారి అర్వింద్ కు?మార్, ఏ త్రీగా ఉన్న హెచ్ఎండీఏ మాజీ ఉన్నతాధికారి బీఎల్ఎన్ రెడ్డిలకు కూడా ఈడీ నోటీసులు జారీ చేసింది. వారు కూడా విచారణకు హాజరు కాలేదు. తమకు సమయం కావాలని కోరారు. దాంతో వారికీ మరోసారి ఈడీ నోటీసులు జారీ చేసింది. వారిని ప్రశ్నించిన తర్వాతనే కేటీఆర్ ను ప్రశ్నించాలని ఈడీ అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. విచారణలకు అయితే హాజరవుతారు కానీ.. ఏసీబీ కానీ ఈడీ కానీ సుప్రీంకోర్టులో పిటిషన్ తేలే వరకూ చర్యలు తీసుకోకపోవచ్చన్న వాదన వినిపిస్తోంది.

# మారుతోన్న డెస్టినేషన్



హైదరాబాద్, జనవరి 8, హైదరాబాద్ లో నిర్మించిన అత్యాధునిక చర్లపల్లి రైల్వే టెర్మినల్ అందుబాటులోకి వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఢిల్లీ నుంచి వర్చువల్ గా ఈ టెర్మనల్ ను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్ మీద ఉన్న ప్రయాణీకుల ఒత్తిడి తగ్గనుంది. పెరుగుతున్న ట్రాఫిక్ ను తగ్గించడంతో పాటు ప్రయాణికుల అవసరాలను తీర్చడానికి అనుగుణంగా నగర శివార్లలో చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను నిర్మించారు. రూ. 428 కోట్ల వ్యయంతో విమానాశ్రయాన్ని తలపించేలా ఈ రైల్వే టెర్మినల్ ను తీర్చిదిద్దారు.చర్లపల్లి టెర్మినల్ ప్రారంభమైన నేపథ్యంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ మీద సుమారు 50 వేల మంది ప్రయాణీకు భారం తగ్గనుంది. వారి ప్రయాణ ఇబ్బందులు తగ్గే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం చర్లపల్లి నుంచి 12 జతల రైళ్లు నడుస్తున్నాయి. కొత్త టెర్మినల్ అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో మరో 13జతల రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. మొత్తం 50 రైళ్లు ఇక్కడి నుంచి రాకపోకలు కొనసాగించనున్నాయి. ఢిల్లీ, చెన్నై, కోల్‌కతా, వైజాగ్ కు వెళ్లే రైళ్లు ఇప్పుడు చర్లపల్లి నుంచి నపడనున్నారు. సికింద్రాబాద్ స్టేషన్ లో గణనీయంగా రద్దీ తగ్గే అవకాశం ఉంటుంది.ప్రస్తుతం చర్లపల్లి నుంచి 6 ఎక్స్ ప్రెస్ రైళ్లు నడుస్తున్నాయి. ఆ రైళ్లలో గోరఖ్ పూర్-సికింద్రాబాద్ ఎక్స్ ప్రెస్, ఎంజీఆర్ చెన్నై సెంట్రల్- హైదరాబాద్ ఎక్స్ ప్రెస్, షాలిమార్ ? హైదరాబాద్ ఈస్ట్ కోస్టు ఎక్స్ ప్రెస్ రైళ్లు ఉన్నాయి. ఇప్పటి వరకు ఈ రైళ్లు సికింద్రాబాద్ స్టేషన్ నుంచి రాకపోకలను కొనసాగించగా, ఇకపై చర్లపల్లి నుంచి ప్రయాణాలను కొనసాగించనున్నాయి. త్వరలోనే మరిన్ని రైళ్లు అందుబాటులోకి రానున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.చర్లపల్లి రైల్వేస్టేషన్ లో మూడు రైళ్లకు హాల్టింగ్ అవకాశాన్ని కల్పించారు. సికింద్రాబాద్ స్టేషన్ నుంచి బయల్దేరే మూడు రైళ్లు చర్లపల్లిలో కాసేపు ఆగనున్నాయి. జనవరి 7 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్ నగర్ ఎక్స్ ప్రెస్ ఉదయం 8.20 గంటలకు సికింద్రాబాద్‌లో బయల్దేరి 8.32కి చర్లపల్లికి చేరుకుని ఒక నిమిషం ఆగుతుంది. తిరుగు ప్రయాణంలో సిర్పూర్ కాగజ్ నగర్-సికింద్రాబాద్ ఎక్స్ ప్రెస్ చర్లపల్లికి రాత్రి 7.02 గంటలకు చేరుకుంటుంది. ఇక గుంటూరు-సికింద్రాబాద్ ఎక్స్ ప్రెస్ చర్లపల్లిలో మధ్యాహ్నం 12.41కి, సికింద్రాబాద్-గుంటూరు ఎక్స్ ప్రెస్ మధ్యాహ్నం 12.50కి చర్లపల్లిలో ఆగుతాయి. అటు సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్ నగర్ ఎక్స్ ప్రెస్ సాయంత్రం 3.47కి, సిర్పూర్ కాగజ్ నగర్-సికింద్రాబాద్ ఎక్స్ ప్రెస్ ఉదయం 9.20కి చర్లపల్లిలో ఆగనున్నాయి. ఇక, సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకుని మరో 52 అదనపు రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. వీటిలో కొన్ని రైళ్లకు చర్లపల్లి స్టేషన్ లోనూ స్టాపింగ్ కల్పించారు. ఆయా ప్రాంతాలకు 18వ తేదీ వరకు ఈ ట్రైన్లు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది.

## ఫార్ములా ఈ-రేసు కేసు.. ఏసీబీ విచారణకు హాజరైన అర్వింద్ కుమార్

హైదరాబాద్ ఫార్ములా ఈ-రేసు కేసులో ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో ఆయన ఏ2గా ఉన్నారు. నిధుల బదలాయింపులో ఆయన కీలకంగా వ్యవహరించినట్లు ఆరోపణలున్నాయి. తన పరిధిలో ఉన్న హెచ్ఎండీఏ నుంచి ఎఫ్ఈవో(ఫార్ములా-ఈ ఆపరేషన్స్)కు హెచ్ఎండీఏ చీఫ్ ఎగ్జిక్యూటివ్ బీఎల్ఎన్ రెడ్డి ద్వారా నిధులు బదిలీ చేసినట్లు సమాచారం. అప్పటి మంత్రి కేటీఆర్ (ఖఫీ) ఆదేశాలతోనే నిధులు బదిలీ చేసినట్లు గతంలో అర్వింద్ కుమార్ ప్రభుత్వానికి వివరణ ఇచ్చారని సమాచారం.

# సాగు చేసే రైతులకే భరోసా

నిజామాబాద్, జనవరి 8, తెలంగాణ ప్రభుత్వం రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది. రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు రైతు భరోసా పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద ప్రతి ఎకరానికి రూ.12 వేలు ఆర్థిక సాయం చేస్తామని వెల్లడించింది. రైతు భరోసా ఇన్ని ఎకరాలకు మాత్రమే అనే పరిమితి లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ పథకం అమలుకు ప్రభుత్వం భారీ కసరత్తు చేసింది. రైతులు, రైతు సంఘాలతో సమావేశాలు నిర్వహించి...వారి అభిప్రాయాలు సేకరించారు. చివరకు ఎలాంటి పరిమితి లేకుండా సాగు చేస్తు?న్న ప్రతి ఎకరానికి రైతు భరోసా ఇస్తామని ప్రభుత్వం నిర్ణయించింది.వ్యవసాయం చేస్తున్న, సాగు చేసేందుకు అనుకూలంగా ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా కింద రూ.12 వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రాళ్లు, గుట్టలు, పరిశ్రమలకు ఇచ్చిన భూములు, రోడ్లు, వెంచర్ల వేసిన భూములకు రైతు భరోసా ఇవ్వమని స్పష్టం చేసింది. ఇలాంటి భూములున్న వారికి రైతు భరోసా దక్కదు. ఆదాయపు పన్ను చెల్లిస్తున్న వారికి పొలాలు ఉంటే వారికి కూడా రైతు భరోసా వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ పథకంపై పూర్తి విధి విధానాలు విడుదలైతే గానీ మరిన్ని విషయాలపై స్పష్టత రాదు.కేంద్ర ప్రభుత్వం రైతులకు పీఎం కిసాన్ కింద ఏడాదికి మూడు విడతల్లో రూ.6 వేలు అందిస్తుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు కింద ఏటా రూ.10 వేలు జమ చేసేంది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను రూ.15 వేలకు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా పెట్టుబడి సాయంగా రూ.12 వేలు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రైతు భరోసా నిధులను రెండు విడతలుగా జమ చేయనుంది. మొదటి విడతను 2025 జనవరి 26న గణతంత్ర దినోత్సవం నుంచి రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. అంటే తొలి విడతలో ఎకరానికి రూ.6,000 చొప్పున జమచేస్తారు. నిధులు విడుదలైన నాటి నుంచి పదిరోజుల్లో రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ అయ్యే అవకాశం ఉంది."రైతు భరోసాపై వేలాది మంది రైతుల అభిప్రాయాలను సేకరించాం. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రైతులకు ఎకరానికి రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయించాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తాం. కేసీఆర్ 200 ఎకరాలు సాగు చేస్తే 200 ఎకరాలకు పెట్టుబడి సాయం అందిస్తాం" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి వ్యాఖ్యల నేపథ్యంలో రైతు భరోసా ఇన్ని ఎకరాలకు పరిమితి లేదని స్పష్టం అవుతుంది.

రైతు భరోసా పథకం అమలు కోసం ప్రభుత్వం రూ.7,800 కోట్ల దాకా కేటాయించాల్సి ఉంటుంది. భూమి లేని వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు అందించనున్నారు. ఈ పథకానికి రూ.12,000 కోట్లు అవసరం అవుతాయని అంచనా. ఈ రెండు పథకాలకు దాదాపు రూ.20 వేల కోట్లు జనవరి 25 లోపు ప్రభుత్వం సమకూర్చుకోవాల్సి ఉంటుంది.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 1.53 కోటి ఎకరాలకు రైతు బంధు కింద నగదు జమ చేసేది. రైతు బంధు స్కీమ్ లో 69 లక్షల మంది సాయం పొందారు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం ఎన్ని ఎకరాలకు పెట్టుబడి సాయం చేయాలని అంచనా వేయగా...దాదాపు 1 కోటి 30 లక్షల ఎకరాలకు లెక్కతేలిందని అంచనా. దీంతో మొత్తం 62 లక్షల మంది రైతులకు జనవరి 26 నుంచి ఖాతాల్లో నగదు జమ కానుంది.

# ఆకలి సంగతి ఏంటీ...

మెదక్, జనవరి 8, వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థులు అర్ధాకలి మధ్య చదువును కొనసా మెదక్ జిల్లా వ్యాప్తంగా 225 ఉన్నత పాఠశాలల్లో 10,389 మంది విద్యార్థులు ఈ ఏడాది పదోతరగతి పరీక్షలు రాయనున్నారు.

ప్రతీరోజు ఉదయం 8:15 గంటలకు ప్రత్యేక తరగతులు ప్రారంభమై సాయంత్రం 5:30 వరకు కొనసాగుతున్నాయి.ఉదయం 8 గంటల వరకే పాఠశా విద్యార్థులు చేరుకుంటున్నారు. గ్రామా నుంచి వేలాది మం విద్యార్థులు ఆయా పాఠశాలలకు పదవ తరగతి చదివేందుకు వస్తున్నారు.

ఉదయం త్వరగా వెళ్లాల్సి ఉండటతో ఇంటి వద్ద ఏమీ తినకుండానే పాఠశా వస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు.పాఠశాలలో మధ్యా 12.30 గంటల వరకే మధ్యాహ్న భోజనం పూర్తి చేసుకుంటున్నారు.

తిరిగి తరగతులకు హాజరుకావడం, సాయం 5.30 గంటల వరకు చదువులు కొనసాగించడంతో నీరసించిపోతున్నారు. ఉదయం, సాయంత్రం ఫలహారం లేకపోవడంతో చదువుపై శ్రద్ధ కనబర్చడం లేదని వాపోతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రత్యేక తరగతులకు గాను ఫలహారాన్ని అందించేవారు. అయితే ఏడాది నుంచి విద్యార్థులు ఫలహారానికి నోచుకోవడం లేదు. మరో 53 రోజుల్లో పదవ తరగతి పరీక్షలు సమీపిస్తుండగా ఏకాగ్రత లోపించి అనుకున్న ఫలితాలను సాధించలేకపోతారనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మాదిరిగానే ప్రభుత్వం జిల్లా కలెక్టర్ నేతృత్వంలో నిధులు మంజూరు చేయించి విద్యార్థులకు ఫలహారం అందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.పదవ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ఫలహారం అందించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. గతంలో జిల్లా కలెక్టరే తన నిధుల నుంచి ఒక్కో విద్యార్థికి రూ.5 చొప్పున కేటాయించేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు. తాజా సమాచారం ప్రకారం కలెక్టర్ వద్ద ఎలాంటి నిధులు లేవని, ప్రభుత్వ కార్యక్రమాల విషయంలో ఖర్చయినట్లు సమాచారం. జిల్లాలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఉదయం, సాయంత్రం ఫలహారం అందించేందుకు గాను ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకువచ్చి విద్యార్థుల ఆకలిని తీర్చాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్, ఉపాధ్యాయులు కోరుతున్నారు.పదవ తరగతి ప్రత్యేక తరగతుల కోసం ప్రతిరోజు ఉద 4 కిలో మీటర్లు నడుచుకుంటూ పాఠశాలకు వస్తున్నా. ఉదయం తొందరగా రావాల్సి ఉండటంతో ఇంట్లో తినకుండానే రావడంతో ఆకలితో చదువుకు ఆటంకం కలుగుతోంది. సాయంత్రం వరకు ఆకలిని తట్టు చదవాల్సి వస్తుంది. ఉదయం, సాయంత్రం ఫలహారం అందిస్తే బాగుంటుంది.ఉదయం నుంచి సాయం వరకు ప్రత్యేక తరగతులు ఉండటం వలన అల గురవుతున్నాం. సా 4 గంటలకు అల్పాహారం ఉంటే బాగుంటుంది. చాలామంది గ్రామా నుంచి కాలినడకన వస్తున్నారు. మా అవస్థను అర్థం చేసుకొని దాతలు, అధికారులు అల్పాహారం అందించేలా చర్య తీసుకోవాలి.

## అడ్డగోలుగా ఆక్రమణలు..
## ఉందిగా జాగా...వేసేయ్ పాగా

ఖమ్మం, జనవరి 8, భద్రాద్రి జిల్లాలో రెవెన్యూ వ్యవస్థ గాడి తప్పింది. జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాల్లో ప్రభుత్వ, అసైన్డ్, సీలింగ్ భూములు, చెరువులు, నాలాలు, శిఖం భూముల ఆక్రమించుకుని విచ్చలవిడిగా నిర్మాణాలు జరుగుతున్నా రెవెన్యూశాఖ అధికారులు మొద్దు నిద్ర వీడట్లేదు. జిల్లా కార్యాలయంలోనే అధికారులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వచ్చి పోతున్నారంటే ఇక మారుమూల మండలాల పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పాల్సిన అవసరం లేదు.దీంతో ప్రతి ప్రభుత్వ శాఖలోనూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులు పేరుకుపోతున్నాయి. ఖాళీ జాగా కన్పిస్తే పాగా వేసేయ్ అన్నట్లు ఉంది జిల్లాలో పరిస్థితి. ప్రభుత్వ భూముల్లో ఆక్రమ వెంచర్లు, తప్పుడు సర్వే నంబర్లతో సీలింగ్ భూముల ఆక్రమణలు, చెరువులు నాలాలు, శిఖం భూముల పరిస్థితి దారుణంగా తయారైంది.జిల్లాలో పగలురాత్రీ తేడాలేకుండా వాగుల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. కోర్టు ఆదేశాలను సైతం అమలు చేయలేని దుస్థితిలో ప్రభుత్వ శాఖలు పనిచేస్తున్నాయన్న విమర్శలు విన్పిస్తున్నాయి. వెంగళరావు కాలనీ సమీపంలో వందల ఎకరాల ఫారెస్టు భూమిని కేటీపీఎస్ ఉద్యోగులకు అక్రమ మార్గంలో పట్టాలు చేశారని సమాచారం.రెవెన్యూ అధికారుల లెక్కల ప్రకారం పాల్వంచ పట్టణంలోని సర్వే నంబర్ 444లో మొత్తం విస్తీర్ణం 853.39 ఎకరాలుంటే, అందులో 387 .25 ఎకరాలు నిరుపేదలకు అసైన్ చేశారు. 16 ఎకరాలు ఆక్రమార్కుల చేతిలో ఉంది. సర్వేనం 817లో 2,361.37 ఎకరాల్లో 128 .07 ఎకరాలను నిరుపేదలకు పంపిణీచేశారు. 1,790 ఎకరాలు ఫారెస్టు భూమి, 85.14 ఎకరాలు ఆక్రమణలో ఉంది.సర్వే నం 999లోనూ 4,169.29 ఎకరాలకు 863.23 ఎకరాలను అసైన్ చేశారు. 1,153 ఎకరాలు ఫారెస్టు భూమి కాగా 327.38 ఎకరాలు ఆక్రణకు గురైనట్టు రెవెన్యూ అధికారులే నివేదిక ఇవ్వడం గమనార్హం. తాజాగా 444 సర్వే నంబర్ భూమిలో ఎక్కడో శేఖరంబంజర్ వద్ద ఉన్న 431 సర్వే నంబర్ డాక్యుమెంట్స్ చూపి అధికారులను తప్పుదోవ పట్టిస్తూ సుమారు పదెకరాల ప్రభుత్వ భూమిలో ఓ భూబకాసురుడు ఏకంగా వెంచర్ వేస్తున్నా అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు.హెచ్‌పీ గ్యాస్ గోదాం, ఆఫీస్‌కు భూమి అవసరం ఉందని గత నాలుగేళ్లుగా అర్జీలు పెడుతున్నా.. వారికి రెవెన్యూ అధికారులు భూమి చూపలేక పోతున్నారు. లొంగిపోయిన భూమి ఇవ్వాలన్నా, నిరుపేదలకు ఇంటిస్థలం కావాలన్నా, ప్రభుత్వ అవసరాలకు భూమి అవసరం ఉన్నా పాల్వంచ పట్టణంలో సెంటు భూమి లేదని అధికారులు చెప్తున్నారు. రియల్ ఎస్టేట్ కు, ఆక్రమ కట్టడాలకు మాత్రం భూమి ఎక్కడి నుంచి వస్తుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.రెవెన్యూ శాఖ మంత్రిగా ఉన్నా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రెవెన్యూ అధికారుల తీరుపై పలుమార్లు హెచ్చరికలు జారీచేసినా వారిలో ఎలాంటి మార్పు రాకపోవడం దారుణం. ఇకనైనా మంత్రి కల్పించుకొని ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన అవసరం ఉందని జిల్లా వాసులు కోరుతున్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించి, అక్రమ నిర్మాణాలు చేసిన వారిపై అప్పటి కలెక్టర్ రజత్‌కుమార్ షైనీ ఉక్కుపాదం మోపారు. స్థానిక కేఎస్ఎం పెట్రోల్ బంకు నుంచి కలెక్టరేట్ వరకు రోడ్డుకు ఆనుకొని ఉన్న భూమి సర్వే నం 444/1 గా గుర్తించి ఎలాంటి నిర్మాణాలు చేయరాదని ఆదేశాలు జారీచేశారు. కానీ, ప్రస్తుతం ఆ భూముల్లో నిర్మాణలు జరుగుతున్నా రెవెన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటంలేదు.

మరోవైపు నవభారత్ 444 సర్వే నంబర్‌లో సీలింగ్ భూముల్లో తప్పుడు సర్వే నంబర్లతో దొడ్డిదారిన వెంచర్ల వేసి స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నా పట్టించుకొనే నాథుడే లేడు. ఇవి కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో జరుగుతున్న అక్రమాలు.ఇక పాల్వంచ మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి మండలంలో పాల్వంచ మున్సిపాల్టీ నంబర్ చూపి తప్పుడు డాక్యుమెంట్స్‌తో ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా హెచ్ కన్వెన్షన్ నిర్మిచడమే కాకుండా ప్రభుత్వ భూమని ఆక్రమించి దర్జాగా మెటల్ రోడ్డు నిర్మించినా చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.పాల్వంచ పట్టణ పరిధిలోని గుడిపాడు మోక్షవెంకటేశ్వరస్వామి భూములు ఆక్రమణకు గురైనట్టు అనుమానించి సర్వే చేయాలని ఎండోమెంట్ అధికారులు రెవెన్యూ శాఖను కోరి నెలలు గడుస్తున్నా పట్టించుకున్న పాపాన పోలేదు

# గేమ్ ఛేంజర్ షో లేనట్టేనా

హైదరాబాద్, జనవరి 8 గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటించిన లేటెస్ట్ చిత్రం 'గేమ్ చేంజర్' మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సంగతి తెలిసిందే. విడుదలకు ఇంత తక్కువ సమయం ఉన్నప్పటికీ అడ్వాన్స్ బుకింగ్స్ పూర్తి స్థాయిలో ప్రారంభం అవ్వకపోవడంతో అభిమానులు ఇంకెప్పుడు బుకింగ్స్ ప్రారంభిస్తారు అంటూ సోషల్ మీడియా లో మేకర్స్ ని ట్యాగ్ చేస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో ఇప్పటికే ఈ చిత్రానికి టికెట్ రేట్స్ పెంచారు, బెనిఫిట్ షోస్ కి కూడా అనుమతిని ఇచ్చారు. కానీ తెలంగాణ లో మాత్రం ఇంకా అనుమతి రాలేదు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం అక్కడి ప్రభుత్వం కూడా టికెట్ రేట్స్ పెంచుకోవడానికి అనుమతిని ఇచ్చింది. టికెట్ రేట్స్ తో పాటుగా బెనిఫిట్ షోస్ కూడా ఉంటాయట. కానీ కొన్ని కఠినమైన ఆంక్షలు విధించినట్టు ఇండస్ట్రీ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. ఆ ఆంక్షలు ఏమిటో ఒకసారి చూద్దాము.ఎట్టిపరిస్థితిలోనూ ఇక మీదట తెలంగాణ లో విడుదలయ్యే పెద్ద హీరోల సినిమాలకు బ్యానర్స్ కట్టేందుకు అనుమతి లేదట. అదే విధంగా థియేటర్ల వద్ద డీజే ని ఏర్పాటు చేసి, అభిమానులు సంబరాలు చేసుకోవడానికి కూడా ఒప్పుకోరట. జనాలు ఒకే చోట గుమ్మిగూడే విధంగా ఉండరాదని నిర్మాత దిల్ రాజుకి సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. దీని గురించి మరికాస్త వివరాలు బయటపడే అవకాశాలు ఉన్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన జీవో ని విడుదల చేస్తారట. కేవలం 'గేమ్ చేంజర్' చిత్రానికే కాదు, 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకి కూడా టికెట్ రేట్స్ పెంచుతారట. మరోపక్క 'డాకు మహారాజ్' మూవీ నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ 'తమ సినిమాకి టికెట్ రేట్స్ అవసరం లేదు. ఉన్న రేట్స్ సరిపోతాయి' అని అన్నాడట. చూడాలి మరి ఏమి జరగబోతుంది అనేది. 'గేమ్ చేంజర్' చిత్రం తెలుగు రాష్ట్రాల్లో బ్రేక్ ఈవెన్ పొందాలంటే కచ్చితంగా 150 కోట్ల రూపాయలకు పైగా షేర్ వసూళ్లు రావాలి.

ప్రస్తుతం ఈ సినిమాకి ఉన్న క్రేజ్ ని చూస్తుంటే అవలీల గా వస్తుందని అంటున్నారు ట్రేడ్ పండితులు. ఓవర్సీస్ లో ఈ చిత్రానికి మొదటి రోజు 3.5 మిలియన్ డాలర్ల గ్రాస్ వసూళ్లు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. అందులో కేవలం నార్త్ అమెరికా నుండే ఈ చిత్రానికి 1.5 మిలియన్ డాలర్లకు పైగా గ్రాస్ వచ్చే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు ట్రేడ్ పండితులు. ఎన్టీఆర్ నటించిన 'దేవర' చిత్రానికి విడుదలకు ముందే అడ్వాన్స్ బుకింగ్స్ వంద కోట్ల రూపాయలకు జరిగింది. 'పుష్ప 2 ' కి అయితే వరల్డ్ వైడ్ గా 200 కోట్ల రూపాయిల వరకు అడ్వాన్స్ బుకింగ్స్ జరిగింది. మరి 'గేమ్ చేంజర్' చిత్రానికి ఏమేరకు అడ్వాన్స్ బుకింగ్స్ జరగబోతుంది అనేది ఇంకా తెలియాల్సి ఉంది. ప్రస్తుతానికి అయితే లిమిటెడ్ షోస్ ద్వారా ఈ సినిమాకి వరల్డ్ వైడ్ గా 15 కోట్ల రూపాయిల అడ్వాన్స్ బుకింగ్స్ జరిగినట్టు తెలుస్తుంది.

## నల్గొండ వర్శిటీలో గొడ్డు కారంతో లంచ్
## విద్యార్థినుల ఆందోళనలతో మార్పు...

నల్గొండ, జనవరి 8, పిల్లల చదవుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. విద్యా హక్కు చట్టం ప్రకారం.. అందరూ చదువుకోవాలన్న ఉద్దేశంతో నిర్బంధ విద్య అమలు చేస్తున్నారు. పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, కళాశాల విద్యార్థులకు కూడా కొన్ని రాష్ట్రాల్లో మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నాయి. ఇక పేదలు కూడా ఉన్నత చదవులు చదువోకోవాలని ఫీజు రీయింబర్స్ మెంట్ ఇస్తున్నాయి. ఇక యూనివర్సిటీల్లో చదువుకునే పిల్లలకే కేంద్రం యూసీసీ ద్వారా నిధులు అందిస్తోంది. భోజనంతోపాటు, చదువులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ వాటాగా సదుపాయాలు కల్పిస్తున్నాయి. ఇలాంటి నేపథ్యంలో తెలంగాణలోని ఓ యూనివర్సిటీలో విద్యార్థులను ఖైదీలకన్నా అధ్వానంగా చూస్తున్నారు. గొడ్డుకారంతో భోజనం పెడుతున్నారు. విద్యార్థులు ఈ దృశ్యాలను ఫొటోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు.నల్గొండలోని మహాత్మాగాంధీ యూనిర్సిటీ యాజమాన్యం విద్యార్థులను ఖైదీల్లా చూస్తోంది. హాస్టళ్లలో ఉండే ఆడ పిల్లలకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం గొడ్డుకారంతో పెడుతున్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు పలుమార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. అయినా యాజమాన్యం స్పందిచండం లేదు. ఖైదీలకు కూడా ఇలా గొడ్డుకారంతో భోజనం పెట్టరని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కారంతో భోజనం చేయలేక పస్తులు ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కృష్ణవేణి హాస్టల్‌లోని విద్యార్థినులు భోజనం నిర్వాహకులతో గొడవకు దిగారు.రోజూ కారంతో టిఫిన్, భోజనం పెట్టడంపై యాజమాన్యం స్పందించకపోవడంతో విద్యార్థినులు నిర్వాహకులను నిలదీశారు. ఇలాంటి అన్నం ఎలా తినాలని ప్రశ్నించారు. మీ పిల్లలకు ఇలాగే పెడతారా అని నిలదీశారు. ప్రభుత్వాలు తమ కోసం కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నా తమకు ఎందుకు ఇలాంటి భోజనం పెడుతున్నారని ప్రశ్నించారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో వీడియోలు, ఫొటోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు.మహాత్మాగాంధీ యాజమాన్యం తీరుపై నెటిజన్లు మండిపడుతున్నారు. విద్యార్థినులను పిల్లల్లా చూసుకోవాల్సిన యాజమాన్యం ఇలా గొడ్డుకారంతో భోజనం పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరుతున్నారు. నిర్వాహకులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఆలయ హుండీలో చోరీ

గురజాల పల్నాడు జిల్లా గురజాల మండలంలోని దైద బిలంలో ఉన్న శ్రీగంగా పార్వతి సమేత అమరలింగేశ్వరస్వామి హుండీని ఓ వ్యక్తి ధ్వంసం చేసి రూ.10 వేలు అపహరించాడు. ఆలయంలో దొంగతనం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంగళవారం ఉదయం వాచ్మెన్ బిలం తలుపులు తెరిచి చూడగా హుండీ ధ్వంసమైనట్లు గుర్తించి ఈవో పూర్ణ చంద్రరావుకు సమాచారం అందించారు. ఈమేరకు ఈవో పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు ఆలయానికి చేరుకొని సీసీ కెమెరాలను పరిశీలించి నిందితుడ్ని గుర్తించారు. జరిగిన ఘటనపై ఆలయ అర్చకులు మాట్లాడుతూ ప్రసిద్ధ శైవక్షేత్రం దైద అమరలింగేశ్వర స్వామి వారి వారి బిలంలో కొంతమంది దుండగులు చోరీ చేశారని , ఈ చోరీలో సుమారు పదివేల రూపాయలు నగదు దుండగులు అపహరించారని వారు తెలిపారు. జరిగిన ఘటనపై గురజాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా , గురజాల పోలీసులు కేసు నమోదు చేసారు.

## చల్లా ప్రభాకరరావు ను పరామర్శించిన ముద్రగడ పద్మనాభం



ఆలమూరు మాతృ వియోగంతో బాధపడుతున్న కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గ ప్రముఖుడు ఆలమూరు గ్రామానికి చెందిన చల్లా ప్రభాకరరావు ను మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం బుధవారం పరామర్శించారు. చల్లా ప్రభాకరరావు మాతృమూర్తి శ్రీమతి చల్లా మునీశ్వరమ్మ డిసెంబర్ 26న స్వర్గస్తులయ్యారు. ఆమె ఆలమూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గా సుదీర్ఘకాలం పని చేసారు.సోషల్ వర్కర్. ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం మాట్లాడుతూ ప్రభాకరరావు కుటుంబంతో గత మూడు తరాలుగా తమ కుటుంబానికి సన్నిహిత సంబంధాలు ఉన్నారనీ, తమ బంధువుల నీ ఆయన అన్నారు. ఆలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు,ఐక్యకాపునాడు ఉపాధ్యక్షులు,సీనియర్ న్యాయవాది జొన్న పల్లి సత్యనారాయణ, చల్లా సత్యనారాయణ( నానాజీ) చల్లా భూషణం ( బుజ్జి), కొత్తపేట న్యాయవాది, ప్రముఖ వ్యాపారవేత్త కొప్పుల వీర వెంకట సత్యనారాయణ (సూరిబాబు), శ్రీపతి వీర్రాజు,పురుషోత్తం వీర్రాజు,లంకే వెంకటరెడ్డి, ఆలమూరు మాజీ జడ్ పిటిటిసి ఆర్ శేషగిరిరావు, మాజీ ఉప సర్పంచ్ చల్లా సత్యనారాయణ, చల్లా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజుల నుండి బస్సు రావడం లేదంటూ జనగామ విద్యార్థుల నిరసన

### మంబాపూర్ రోడ్డు ప్రధాన రోడ్డ పైన బైఠాయింపు
### తాండూర్ ..హైదరాబాద్ నిలిచిపోయిన వాహనాలు
### స్థానిక నేతలు ఫోన్ లోఎమ్మెల్యేకు సమాచారం

వికారాబాద్ పెద్దముల్ మండలం జనగామ గ్రామం నుండి మంబాపూర్ తాండూర్ కు వెళ్లే కాలేజీ స్కూల్ విద్యార్థులకు వారం రోజుల నుండి బస్సు రాక ఇబ్బంది పడుతున్నాం. కాలినడక. ఆటోలలో ద్వారా వెళ్తున్నామని నేపథ్యంలో ఈ విషయం తాండూర్ డిఎంకు తెలిపిన స్పందించకపోవడంతో అందోళనకు దిగామని విద్యార్థులు, తల్లిదండ్రులు అన్నారు. మంబాపూర్ రోడ్డుపైన బైటాయించారు. తాండూర్ నుండి వికారాబాద్ హైదరాబాద్ వెళ్లే వాహనాలు అర్ధగంట ఆగిపోవడం జరిగింది. విషయంన్ని తెలుసుకున్న పెద్దముల్ పోలీసులు సంఘటన స్థలం చేరుకొని సముదాయించినారు. స్థానిక మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి ఎమ్మెల్యే తో ఫోన్లో మాట్లాడి డిఎంకు తెలపడంతో అయన బస్సు వేస్తామని హామీ ఇచ్చారు. దాంతో అందరూ శాంతించారు .

# సినిమా





## రాశిఖన్నా గ్లామర్ సూపరో సూపర్..!



గ్లామర్ షో విషయంలో ఒక్కొక్కరికి ఒక్కో స్టైల్ ఉంటుంది. రాశి ఖన్నా ఫోటో షూట్ చూస్తే అమ్మడి స్టైల్ అర్ధమవుతుంది. ఫాలోవర్స్ కి కావాల్సింది అందిస్తూ వారి అటెన్షన్ ని గ్రాబ్ చేయాలని చూస్తుంది. అందాల భామ రాశి ఖన్నా సౌత్ నార్త్ అనే తేడా లేకుండా వరుస ప్రాజెక్ట్ లు చేస్తుంది. తెలుగులో ఐడెంటిటీ వచ్చినా కూడా ఎందుకో దాన్ని సరిగా వాడుకోలేకపోయిందని చెప్పొచ్చు. మద్రాస్ కేఫ్ తో తెరంగేట్రం చేసిన అమ్మడు టాలీవుడ్‌లో ఊహలు గుసగుసలాడే సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. అప్పటి నుంచి యంగ్ హీరోలతో కలిసి నటిస్తూ అలరిస్తుంది. ఐతే స్టార్ మెటీరియల్ అయినా కూడా రాశి ఖన్నాకు ఏమాత్రం లక్ ఫేవర్ చేయలేదు. ఎన్టీఆర్, రవితేజ లాంటి స్టార్స్ తో నటించినా సరే ఎందుకో రాశి ఖన్నా స్టార్ రేంజ్ కి వెళ్లలేదు. ఐతే సినిమాలు, సీరీస్ లు ఎలా ఉన్నా కూడా అమ్మడు తన ఫోటో షూట్స్ తో ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. లేటెస్ట్ గా రాశి ఖన్నా గ్లామర్ ఫోటో షూట్ సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. గ్లామర్ షో విషయంలో ఒక్కొక్కరికి ఒక్కో స్టైల్ ఉంటుంది. రాశి ఖన్నా ఫోటో షూట్ చూస్తే అమ్మడి స్టైల్ అర్ధమవుతుంది. ఫాలోవర్స్ కి కావాల్సింది అందిస్తూ వారి అటెన్షన్ ని గ్రాబ్ చేయాలని చూస్తుంది అమ్మడు. కచ్చితంగా రాశి కాస్త సీరియస్ గా ట్రై చేస్తే ఇప్పటికి కూడా అమ్మడికి మంచి ఛాన్స్ లు వస్తాయని చెప్పొచ్చు. రాశి ఖన్నా ప్రస్తుతం హిందీ, తమిళ్ సినిమాలతో బిజీగా ఉంది. తెలుగులో పెద్దగా అవకాశాలు లేకపోయినా ఆమె ఫోటో షూట్ విషయంలో సోషల్ మీడియాలో చర్చ నడుస్తుంది.

## వింటేజ్ వెంకీని తెలివిగా వాడుకున్నారు



జనవరి 14 విడుదల కాబోతున్న సంక్రాంతికి వస్తున్నాం ప్రమోషన్లకి సంబంధించిన ఏ చిన్న అంశాన్ని వదలకుండా పబ్లిసిటీ విషయంలో దర్శకుడు అనిల్ రావిపూడి తీసుకుంటున్న జాగ్రత్తలు హైప్ ని పై స్థాయికి తీసుకెళ్తున్నాయి. బడ్జెట్, స్కేల్ పరంగా పండగ సినిమాల్లో చివరిగా ఉన్నది కాస్తా ఇప్పుడు గట్టి పోటీ అనుకునే దాకా వచ్చింది. థియేటర్లు తక్కువగా ఉన్న కొన్ని సి సెంటర్లలో ఇది కూడా కావాలని బయ్యర్లు డిమాండ్ చేస్తున్నారంటేనే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. నిన్న ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరిలతో కలిసి స్టేజి మీద వెంకీ మామ వేసిన స్టెప్పులు హోరెత్తిపోయాయి. ఇక్కడితో ఆగలేదు అనిల్ రావిపూడి. పాటల రిలీజ్ టైంలో వెరైటీ ప్రోమోలు కట్ చేయించి వదిలడం బాగా సక్సెస్ కావడంతో ఇప్పుడు రీల్స్ బాట పట్టాడు. వెంకటేష్ క్లాసిక్ సాంగ్స్ ని వాడుకుంటూ ప్రత్యేకంగా షార్ట్ వీడియోస్ చేయించాడు. ముందు జాగ్రత్తగా షూటింగ్ టైంలోనే చిత్రీకరించి సిద్ధంగా పెట్టుకోవడం ఉపయోగపడుతున్నాయి. ఎప్పుడో సూర్య ఐపీఎస్ లోని ఇళయరాజా పాటని చిన్న బిట్ గా షూట్ చేయడం అనిల్ టేస్ట్ కి నిదర్శనం. ఇంతకు ముందు బొబ్బిలిరాజా, జయం మనదేరా, చంటి గెటప్స్ ని టీమ్ తో వేయించి చేసిన ఇంటర్వ్యూ ముందు ట్రోలింగ్ అయినా తర్వాత సూపర్ హిట్ కొట్టింది. ఇంతగా వింటేజ్ వెంకటేష్ ని వాడుకున్న దర్శకులు ఈ మధ్య కాలంలో లేరు. ఎఫ్2, ఎఫ్ 3 టైంలోనూ ఇంత క్రియేటివిటీ చూపించలేదు కానీ ఇప్పుడు మాత్రం ప్రమోషన్లు డిజైన్ చేసిన విధానం మంచి ఫలితాలు ఇస్తోంది.

## కొత్త బిజినెస్ మొదలుపెట్టిన రానా భార్య..

రానా భార్య మిహీక బజాజ్ అందరికి పరిచయమే. ఈమె బిజినెస్ ఫ్యామిలీ నుంచే వచ్చింది. రెగ్యులర్ గా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది రానా భార్య మిహీక. అయితే తాజాగా మిహీక ఓ కొత్త బిజినెస్ మొదలుపెట్టింది. ఫుడ్ స్టోరీస్ అనే ఫుడ్ కి సంబంధించిన బిజినెస్ కి ఫ్రాంచైజ్ తీసుకుంది.తాజాగా మిహీక ఫుడ్ స్టోరీస్ బ్రాంచ్ హైదరాబాద్ బంజారా హిల్స్ లో ఓపెన్ చేసారు. ఈ షాప్ ఓపెనింగ్ కి రాజమౌళి, అతని భార్య రమా రాజమౌళి గెస్టులుగా వచ్చారు. రానా కూడా వీరితో వచ్చారు. అలాగే ఫరియా అబ్దుల్లా, సీరత్ కపూర్ మరికొంతమంది సినిమా సెలబ్రిటీలు కూడా ఈ ఫుడ్ స్టోరీస్ ఓపెనింగ్ కి వచ్చారు. తాజాగా రానా భార్య మిహీక రాజమౌళి, రమా రాజమౌళి, రానాలతో తన ఫుడ్ స్టోరీస్ షాప్ లో దిగిన ఫోటోలను తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ కొత్త బిజినెస్ మొదలుపెట్టినందుకు సంతోషం వ్యక్తం చేసింది.




## జపాన్‌లో ప్రభాస్ రాజాసాబ్ ఆడియో లాంచ్..



ప్రభాస్ ఆల్మోస్ట్ అరడజను సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం అయితే మారుతి దర్శకత్వంలో రాజాసాబ్, హను రాఘవపూడి సినిమాల షూటింగ్స్ తో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాలపై భారీ అంచనాలే ఉన్నాయి. రాజాసాబ్ సినిమా హారర్ కామెడీ జానర్, ప్రభాస్ మొదటి సారి హారర్ సినిమా చేయడం, ప్రభాస్ మొదటిసారి ముసలి పాత్ర చేయడంతో ఈ సినిమా కోసం ప్రేక్షకులు తెగ ఎదురుచూస్తున్నారు. రాజాసాబ్ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ది కుమార్.. ఇలా ముగ్గురు హీరోయిన్స్ నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి మోషన్ పోస్టర్, గ్లింప్స్ రిలీజ్ చేసారు. ఈ సినిమాకు తమన్ సంగీతం అందిస్తున్నాడు. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తమన్ రాజాసాబ్ గురించి ఆసక్తికర విషయాలు తెలిపాడు. తమన్ మాట్లాడుతూ.. బాహుబలి నుంచి ప్రభాస్ చేసినవన్నీ రెగ్యులర్ ఫార్మేట్ కి భిన్నంగా ఉన్నాయి కాబట్టి వాటిల్లో మాస్ సాంగ్స్, రెగ్యులర్ కమర్షియల్ సాంగ్స్ లేవు. రాజాసాబ్ కమర్షియల్ సినిమా. ఇందులో కమర్షియల్ సాంగ్స్, డ్యూయెట్ సాంగ్, ఐటెం సాంగ్ అన్ని ఉన్నాయి. ప్రభాస్ జపాన్ ఫ్యాన్స్ కోసం జపనీస్ వర్షన్ లో ఒక పాట తయారుచేస్తున్నాం. అలాగే ఆడియో లాంచ్ ని జపాన్ లో అనుకుంటున్నారు. రాజాసాబ్ ఆల్బమ్ మొత్తం డిఫరెంట్ గా ఉంటుంది. చాలా సంవత్సరాల తర్వాత ప్రభాస్ మాస్ సాంగ్స్ తో రాబోతున్నారు అని చెప్పారు.

## బాలయ్యకి జై లవకుశ చాలా ఇష్టం



ఇటీవలే స్ట్రీమింగ్ మొదలుపెట్టిన అన్ స్టాపబుల్ 4 డాకు మహారాజ్ ఎపిసోడ్ లో బాలయ్య దర్శకుడు బాబీతో జరిపిన సంభాషణలో జూనియర్ ఎన్టీఆర్, జై లవకుశ ప్రస్తావన ఉద్దేశపూర్వకంగా తేలేదనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా జరిగింది. అసలు తారక్ పేరు, ఫోటో కానీ ఉండకూడదని ముందే నిర్వాహకులు అతిథులకు చెప్పినట్టుగా వచ్చిన వార్తలు బలంగా తిరిగాయి. కొందరు ఒక అడుగు ముందుకేసి ఏకంగా ఎడిటింగ్ లో ఆ ఫుటేజ్ తీసేశారని పబ్లిసిటీ చేయడంతో రకరకాలుగా దీని గురించి మాట్లాడుతున్నారు. ఫైనల్ గా మొన్న నిర్మాత నాగవంశీ, ఇవాళ బాబీ ప్రెస్ మీట్ సాక్షిగా క్లారిటీ ఇచ్చారు. డాకు మహారాజ్ మీడియా మీట్ లో బాబీ ఒక ప్రశ్నకు సమాధానంగా మాట్లాడుతూ మీరు అనుకున్నంత డ్రామా అక్కడ జరగలేదని, స్లయిడ్స్ లో చూపించిన ఫోటోల గురించి మాట్లాడుకున్నాం తప్పించి ఇంకే ఇతర ఉద్దేశం లేదని చెప్పారు. బ్రేక్ టైంలో నాగవంశీ, బాలకృష్ణ మాట్లాడుకున్నప్పుడు తారక్ టాపిక్ వచ్చిందని, అయితే ఆన్ రికార్డు ఉండవు కాబట్టి మీకు ఆధారం చూపించలేమని అన్నారు. అంతే కాదు బాలకృష్ణకు జై లవకుశ చాలా ఇష్టమని, పలు సందర్భాల్లో తనతో వ్యక్తిగతంగా అన్నారని వివరణ ఇచ్చారు. ఇక్కడిదాకా మబ్బులు తొలగినట్టేనని బాలయ్య అభిమానులు సంతోషపడుతున్నారు.బాబీ దర్శకత్వం వహించిన సినిమాల పిక్స్ అన్నీ చూపించి ఒక జై లవకుశనే మర్చిపోవడం వల్ల ఇంత తంటా వచ్చింది. కొందరు తారక్ ఫ్యాన్స్ ఏకంగా డాకు మహారాజ్ ని చూడమని ఎక్స్ లో శపథాలు చేయడం దీని వల్ల కలిగిన పరిణామమే.

## మనకి గేమ్ ఛేంజర్ ఉంది తాతయ్య
## దిల్ రాజుకి మనవడి కాల్

ఒకప్పుడు టాలీవుడ్ మోస్ట్ సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్లలో ఒకడిగా ఉండేవాడు దిల్ రాజు. ప్రతి సినిమాతో హిట్టు కొట్టడం ఎవరికీ సాధ్యం కాదు కానీ.. రాజు ఉన్నంతలో మంచి సక్సెస్ రేట్‌తో సాగిపోయేవాడు. ఒక సినిమా తేడా కొట్టినా ఇంకో చిత్రంతో హిట్టు కొట్టేవాడు. ఆయన ప్రొడ్యూస్ చేసిన సినిమా అయినా, డిస్ట్రిబ్యూట్ చేసిన చిత్రమైనా ప్రేక్షకులకు ఒక గురి ఉండేది. అందుకే టాలీవుడ్లో రాజును జడ్జిమెంట్ కింగ్ అని పిలిచేవారు. కానీ గత కొన్నేళ్లలో ఆయన ఇమేజ్ డ్యామేజ్ అయింది. రౌడీ బాయ్స్, ఎఫ్-3, థాంక్యూ, వారిసు, శాకుంతలం, ఫ్యామిలీ స్టార్.. ఇలా వరుసగా ఆయన్నుంచి నిరాశాజనకమైన చిత్రాలు వచ్చాయి. ముఖ్యంగా థాంక్యూ, శాకుంతలం, ఫ్యామిలీ స్టార్.. దిల్ రాజు జడ్జిమెంట్‌ను ప్రశ్నార్థకం చేశాయి. వీటిలో 'ఫ్యామిలీ స్టార్' సినిమా ఫలితం తనను తీవ్రంగా ఇబ్బంది పెట్టినట్లు, అంతర్మథనంలోకి నెట్టినట్లు దిల్ రాజు తెలిపాడు."ఫ్యామిలీ స్టార్ రిజల్ట్ చూసి చాలా డిజప్పాయింట్ అయ్యాను. అప్పుడు ఏడేళ్ల నా మనవడు ఫోన్ చేసి డిజప్పాయింట్ అవ్వకు, నీ చేతిలో గేమ్ చేంజర్ ఉంది, దాంతో కొడతావ్ అన్నాడు. అది నాకు చాలా ఎమోషనల్‌గా అనిపించింది. అప్పుడే నేను ఒక ఛేంజ్ తీసుకున్నాను. ఎలా ఇన్‌స్పైర్ కావాలి, ఎక్కడ పట్టుకోవాలని అనే ఆలోచన మొదలైంది. సన్నిహితులు, శ్రేయోభిలాషులతో మాట్లాడే క్రమంలో అనుకున్న విధంగా సినిమాలు తీయలేకపోతున్నామయని అన్నారు. నాలో భయం మొదలైంది. స్టోరీ జడ్జ్‌మెంట్ పోయిందా? మళ్లీ కాంబినేషన్‌లకే వెళ్లాలా? అని ఆలోచించటం మొదలు పెట్టాను. శిరీష్ అయితే ఓవర్ లోడ్ కారణంగా సరిగా దృష్టిపెట్టలేకపోతున్నానని అన్నాడు.





# క్రీడలు



## ప్రపంచ క్రికెట్‌లో 123 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టిన పాక్



అంతకుముందు దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ లో 615 భారీ పరుగులు నమోదు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా ర్యాన్ రికెల్టన్ 259 పరుగులతో ఊచకోత కోశాడు. పాకిస్థాన్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగిన రెండో టెస్టులో పరుగుల వరద పారింది. తొలుత బ్యాటింగ్ కు దిగిన 615 పరుగుల భారీ స్కోర్ చేసింది. దానికి బదులుగా పాకిస్థాన్ 194 పరుగులకే పరిమితమైంది. ఆ తర్వాత పాకిస్థాన్ ఫాలో ఆన్ ఆడింది. రెండో ఇన్నింగ్స్‌లో పాక్ భీకర పోరాటం చేసింది. కెప్టెన్ షాన్ మసూద్ (%ూష్ఘుఅ మీుంశీశీఁ%) బలమైన సెంచరీ చేశాడు. షాన్ మసూద్ 145 పరుగులతో తన టెస్టు కెరీర్‌లో ఆరో సెంచరీని నమోదు చేశాడు. దీంతోపాటు దక్షిణాఫ్రికాలో టెస్టుల్లో సెంచరీ సాధించిన తొలి పాకిస్థాన్ కెప్టెన్‌గా కూడా షాన్ మసూద్ నిలిచాడు. మసూద్‌తో కలిసి ఓపెనర్‌కు వచ్చిన బాబర్ అజామ్ 81 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. వీరిద్దరు తొలి వికెట్‌కు 205 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. మహ్మద్ రిజ్వాన్ 41 పరుగులు, సల్మాన్ అలీ అగా 48 పరుగులతో ఫర్వాలేదనిపించారు. అయితే మిగతా వాళ్ళ చేతులెత్తేయడంతో పాకిస్థాన్ 10 వికెట్ల నష్టానికి 478 పరుగులు చేసింది. ఈ క్రమంలో పాకిస్థాన్ 123 ఏళ్ళ రికార్డును బద్దలు కొట్టింది. పాకిస్థాన్ రెండో ఇన్నింగ్స్‌లో 400 పరుగులు చేసిన వెంటనే దక్షిణాఫ్రికాలో ఫాలో-ఆన్ తర్వాత అత్యధిక స్కోరు చేసిన విదేశీ జట్టుగా నిలిచింది. అంతకుముందు 1902లో దక్షిణాఫ్రికాలో ఫాలో ఆన్ ఆడుతూ ఆస్ట్రేలియా 372 పరుగులు చేసింది. ఇప్పుడు దక్షిణాఫ్రికాపై 123 ఏళ్ల రికార్డును పాకిస్థాన్ బద్దలు కొట్టింది. ఇది కాకుండా దక్షిణాఫ్రికాలో ఫాలో-ఆన్ ఆడుతూ 400 కంటే ఎక్కువ పరుగులు చేసిన మొదటి జట్టుగా పాక్ జట్టు నిలిచింది. అంతకుముందు దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ లో 615 భారీ పరుగులు నమోదు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా ర్యాన్ రికెల్టన్ 259 పరుగులతో ఊచకోత కోశాడు. టెంబా బావుమా, కైల్ వారెన్‌లు సెంచరీల రాణించారు. ఫలితంగా సౌతాఫ్రికా 615 పరుగుల భారీ స్కోరు సాధించింది. పాక్ తొలి ఇన్నింగ్స్ లో 194 పరుగులకే 10 వికెట్లు కోల్పోయింది.

## అండర్-19 ఆడటం గొప్ప అవకాశం

2027లో బంగ్లాదేశ్, నేపాల్‌లో ఈ టోర్నీ మూడవ ఎడిషన్ జరగనుంది. షఫాలీ వర్మ దీన్ని ×జజ ప్రధాన కార్యక్రమాల కేలెండర్‌లో కీలకమైన అదనపు భాగంగా భావిస్తున్నారు. అండర్-19 మహిళల ప్రపంచకప్‌లో భారత్‌ను తొలి టైటిల్‌కు తీసుకెళ్లడం తన క్రికెట్ కెరీర్‌లో అత్యుత్తమ క్షణాల్లో ఒకటి అని ఓపెనర్ షఫాలీ వర్మ అన్నారు. 2023 జనవరిలో దక్షిణాఫ్రికాలో జరిగిన తొలి టోర్నమెంట్‌లో భారత్‌ను విజయతీరాలకు చేర్చింది. ఫైనల్‌లో ఇంగ్లాండ్‌పై ఏడు వికెట్ల తేడాతో తన జట్టును గెలిపించింది. భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం గొప్ప గౌరవం అని వర్మ అన్నారు. నిజం చెప్పాలంటే.. భారత క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక కావడం గొప్ప విషయమే. ఏజ్ గ్రూప్ క్రికెట్‌లో అత్యుత్తమ ప్రతిభ నా చుట్టూ ఉండటం నా అదృష్టమని ఆమె పేర్కొన్నారు. టీమిండియా, 15 ఇతర దేశాలు 2025 జనవరి 18 నుండి ఫిబ్రవరి 2 వరకు మలేషియాలో జరిగే రెండవ ×జజ ఖ19 మహిళల ు20 వరల్డ్ కప్‌కి సన్నాహాలు చేస్తున్నాయి. మొదటి ఎడిషన్‌లో కొందరు అత్యుత్తమ భారతీయ ఆటగాళ్లు ప్రపంచ క్రికెట్‌లో స్థానం దక్కించుకున్నారు. షఫాలీ వర్మ ఈ పోటీని యువ క్రికెటర్లు తమ ప్రతిభను ప్రదర్శించడానికి, అత్యుత్తములతో పోటీపడటానికి ఒక అనువైన వేదికగా పేర్కొన్నారు. "ఇలాంటి టోర్నీలో ఆడడం చాలా ఉపయోగకరమైనది" అని 20 ఏళ్ల షఫాలి వర్మ పేర్కొన్నారు. ఇది ప్రపంచ స్థాయిలో మీ ప్రతిభను ప్రదర్శించడానికి పెద్ద అవకాశం. ఇది యువ క్రికెటర్లకు తమ దేశాలు, సీనియర్ జట్లకు ప్రాతినిధ్యం వహించడానికి త్వరగా అవకాశం కల్పిస్తుందన్నారు. అండర్-19 యువ ఆటగాళ్లకు ఒక ముఖ్యమైన నేర్చుకునే స్థలం కూడా. ఈ టోర్నీ ద్వారా వారు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన క్రికెటర్లతో ఆడతారన్నారు. 2027లో బంగ్లాదేశ్, నేపాల్‌లో ఈ టోర్నీ మూడవ ఎడిషన్ జరగనుంది. షఫాలీ వర్మ దీన్ని ×జజ ప్రధాన కార్యక్రమాల కేలెండర్‌లో కీలకమైన అదనపు భాగంగా భావిస్తున్నారు. మహిళల ఖ19 టోర్నీ ఉంటుంది అనేది చాలా ముఖ్యం. ఇది యువ క్రికెటర్లతో పాటు సీనియర్ జట్లకు కూడా చాలా లాభకరమైనది అని ఆమె పేర్కొన్నారు. ఈ టోర్నీ అంతర్జాతీయ క్రికెట్ అభివృద్ధికి కీలకమైన కదలిక. సీనియర్ జట్లకు కొత్త ఆటగాళ్లను తీసుకొచ్చే అవకాశం ఇస్తుందని తెలిపారు.



## ఆస్ట్రేలియా పగ్గాలు మళ్ళీ స్మిత్ చేతికే

టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు చేరుకోవడానికి ఆస్ట్రేలియా సిడ్నీ టెస్టుతో పాటు శ్రీలంకతో ఆడిన రెండు టెస్టు మ్యాచ్‌లలో ఒకదానిలో విజయం సాధించాల్సి ఉంది. పాట్ కమిన్స్ కెప్టెన్సీలో ఆస్ట్రేలియా భారత్‌ను ఓడించి 10 ఏళ్ల తర్వాత బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని గెలుచుకుంది. సిడ్నీ వేదికగా జరిగిన చివరి టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఆరు వికెట్ల తేడాతో భారత్‌పై విజయం సాధించింది. ఈ విజయం తర్వాత ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్సీలో మార్పులు చోటు చేసుకోబోతున్నట్లు తెలుస్తుంది. మళ్లీ స్టీవ్ స్మిత్ టెస్టు జట్టుకు కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. సిడ్నీ టెస్టు విజయంతో ఆస్ట్రేలియా ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించింది. ఇప్పుడు ఆసీస్ శ్రీలంకతో తదుపరి టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ సిరీస్‌కి కమిన్స్ దూరం కానున్నాడు. తన కుటుంబ సభ్యులతో సమయం కేటాయించేందుకు కమిన్స్ క్రికెట్ ఆస్ట్రేలియాను కోరాడట. నివేదిక ప్రకారం కమిన్స్ తన భార్య రెండవ బిడ్డకు జన్మనివ్వబోతున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలోనే పాట్ కమిన్స్ శ్రీలంక సిరీస్ కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. దానికి ఆస్ట్రేలియా కూడా ఓకే చెప్పినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో స్టీవ్ స్మిత్ మరోసారి ఆస్ట్రేలియా పగ్గాలు చేపట్టనున్నాడు. 2018 మార్చిలో దక్షిణాఫ్రికాతో జరిగిన కేప్‌టౌన్ టెస్టు సందర్భంగా స్మిత్ బాల్ ట్యాంపరింగ్ వివాదంలో చిక్కుకున్నాడు. దాంతో అతడి కెప్టెన్సీ కూడా ఊడింది. ఈ ఘటన క్రికెట్ ఆస్ట్రేలియా చరిత్రలోనే పెద్ద మచ్చగా మిగిలిపోయింది. టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు చేరుకోవడానికి ఆస్ట్రేలియా సిడ్నీ టెస్టుతో పాటు శ్రీలంకతో ఆడిన రెండు టెస్టు మ్యాచ్‌లలో ఒకదానిలో విజయం సాధించాల్సి ఉంది. భారత్‌ను ఓడించి ఫైనల్‌కు చేరినందున శ్రీలంకతో జరిగే సిరీస్ కీలకంగా మారింది. ఫైనల్లో దక్షిణాఫ్రికాతో ఆస్ట్రేలియా తలపడనుంది. ఇక భారత్‌తో జరిగిన సిరీస్‌లో ఆస్ట్రేలియా బ్యాటింగ్ పెద్దగా రాణించలేదు. దీంతో సెలెక్టర్లు శ్రీలంకపై బ్యాటింగ్ ఆర్డర్‌పై ప్రయోగాలు చేయవచ్చు, తద్వారా దక్షిణాఫ్రికాతో టైటిల్ మ్యాచ్‌కు జట్టు పూర్తిగా సన్నద్ధమవుతోంది.

## తప్పును కప్పిపుచ్చుకున్న ఆస్ట్రేలియా



బోర్డర్-గవాస్కర్ సిరీస్ ప్రజెంటేషన్ విషయంలో సునీల్ గవాస్కర్‌ను పిలవకపోవడంపై ఆస్ట్రేలియా క్షమాపణలు చెప్పి, సమస్యను శాంతింపజేసే ప్రయత్నం చేసింది. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ వివాదంతో ముగిసింది. మైదానంలో ఆటగాళ్ల మధ్య గొడవలతో సిరీస్ హీటెక్కితే, ట్రోఫీ ఇచ్చే విషయంలో క్రికెట్ ఆస్ట్రేలియా భారీ తప్పిదం చేసింది. దీంతో క్రికెట్ ఆస్ట్రేలియాపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. సునీల్ గవాస్కర్ కూడా చాలా బాధపడ్డాడు. తప్పు తెలుసుకున్న క్రికెట్ ఆస్ట్రేలియా చివరికి క్షమాపణలతో వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టింది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా భారత్‌ను ఓడించి 3-1తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. అయితే ట్రోఫీని బహుకరించే విషయంలో సునీల్ గవాస్కర్ ని పక్కనపెట్టి అలెన్ బోర్డర్ చేతుల మీదుగా ట్రోఫీని విజేతలకు అందించారు. సంప్రదాయం ప్రకారం ఎవరు విజేత అయినా.. సిరీస్ ముగిసిన తర్వాత భారత లెజెండరీ ప్లేయర్ సునీల్ గవాస్కర్, ఆస్ట్రేలియా దిగ్గజ ఆటగాడు అలెన్ బోర్డర్ చేతుల మీదుగా విజేతలకు ట్రోఫీని అందజేస్తారు. అయితే క్రికెట్ ఆస్ట్రేలియా ఈసారి తప్పు చేసింది. అక్కడ గవాస్కర్ ఉన్నప్పటికీ, అతన్ని ట్రోఫీ ప్రజెంటేషన్ కి ఆహ్వానించలేదు. దీనిపై గవాస్కర్ బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. ట్రోఫీ ప్రెజెంటేషన్‌కు పిలవకపోవడం పట్ల తన నిరాశను వ్యక్తం చేస్తూ ఇది బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ, కప్ అందించే సమయంలో ఇద్దరం ఉండాలని, అయితే నేను భారతీయుడిని కాబట్టి నన్ను ఆహ్వానించలేదని తన బాధను వ్యక్తం చేశాడు. బోర్డర్-గవాస్కర్ సిరీస్ ప్రజెంటేషన్ విషయంలో సునీల్ గవాస్కర్‌ను పిలవకపోవడంపై ఆస్ట్రేలియా క్షమాపణలు చెప్పి, సమస్యను శాంతింపజేసే ప్రయత్నం చేసింది. క్రికెట్ ఆస్ట్రేలియా ప్రతినిధి మాట్లాడుతూ.. వేదికపై అలెన్ బోర్డర్ మరియు సునీల్ గవాస్కర్ ఇద్దరూ కలిసి ఉంటే బాగుండేదని సన్నాయి నొక్కులు నొక్కింది. అయితే ఇది క్షమాపణలు చెప్పినట్టుగా లేదని, తమ తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం మాత్రమేనని కొందరు అభిప్రాయపడుతున్నారు.

## ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి టీమిండియా జట్టు ఇదేనా?



అదే సమయంలో వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్‌గా కేఎల్ రాహుల్, రిషబ్ పంత్‌లకు జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది. రాహుల్, పంత్ జట్టులో ఉండటం వల్ల సంజూ శాంసన్ నిరాశ చెందవచ్చు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ప్రారంభం కావడానికి కొద్ది సమయం మాత్రమే మిగిలి ఉంది. ఈసారి ఈ టోర్నీని 'హైబ్రిడ్ మోడల్స లో పాకిస్థాన్, దుబాయ్‌లో ఆడాల్సి ఉంది. టోర్నీలో తొలి మ్యాచ్ ఫిబ్రవరి 19న కరాచీలో ఆతిథ్య పాకిస్థాన్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరగనుంది. భారత జట్టు ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది. ఛాంపియన్స్ ట్రోఫీకి జట్టును ప్రకటించేందుకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) జనవరి 12 (ఆదివారం)ని డెడ్‌లైన్‌గా నిర్ణయించింది. అంటే ఈ తేదీ నాటికి మొత్తం 8 దేశాలు తమ తమ జట్లను ఎంచుకోవాలి. భారత అభిమానులు కూడా తమ జట్టు ఎంపిక కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. భారత సెలెక్టర్లు ఈ తేదీలోపు జట్టును ఎన్నుకుంటారు. దానికి ముందు ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆడే అవకాశం పొందగల ఆటగాళ్లు ఎవరో తెలుసుకుందాం. ఈ టోర్నీలో భారత జట్టు కెప్టెన్సీ రోహిత్ శర్మ చేతుల్లోనే ఉంటుంది. కాగా శుభ్‌మన్ గిల్, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ స్పెషలిస్ట్ బ్యాట్స్‌మెన్‌గా జట్టులోకి రావచ్చు. యశస్వి జైస్వాల్ కూడా ఎంపిక కోసం పోటీదారు. కానీ %ూణ×% క్రికెట్‌లో శుభ్‌మాన్ రికార్డు అద్భుతమైనది. ఇటువంటి పరిస్థితిలో యశస్వి నిరాశను ఎదుర్కోవచ్చు. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ఫామ్‌ను కనబరుస్తున్న శ్రేయాస్ అయ్యర్‌కు జట్టులో స్థానం కూడా ఖాయంగా కనిపిస్తోంది. అదే సమయంలో వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్‌గా కేఎల్ రాహుల్, రిషబ్ పంత్‌లకు జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది. రాహుల్, పంత్ జట్టులో ఉండటం వల్ల సంజూ శాంసన్ నిరాశ చెందవచ్చు. ఛాంపియన్స్ ట్రోఫీలో హార్దిక్ పాండ్యా పాత్ర చాలా కీలకం కానుంది. హార్దిక్ బ్యాట్‌తో అద్భుతమైన ఆటను ప్రదర్శించడమే కాకుండా బౌలింగ్‌లో కూడా ఈ స్టార్ ఆల్ రౌండర్ నుండి బలమైన ఆటను ఆశించవచ్చు. ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు సిరీస్‌లో బంతితో, బ్యాటింగ్‌తో పటిష్ట ప్రదర్శన కనబర్చిన ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డికి కూడా జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది. అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, రవీంద్ర జడేజాలను స్పిన్ విభాగంలో చేర్చుకోవచ్చు. జడేజా-అక్షర్ కూడా చాలా ఉపయోగకరమైన బ్యాట్స్‌మెన్. దీంతో పాటు మణికట్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు కూడా జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది. అయితే కుల్దీప్ యాదవ్ ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నాడు. పునరావాసం పొందుతున్నాడు. కుల్దీప్ బౌలింగ్ ప్రారంభించాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ఫిట్‌గా ఉంటాడని భావిస్తున్నారు. ఒకవేళ కుల్‌దీప్ ఫిట్‌గా లేకపోతే లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్‌ని బరిలోకి దింపవచ్చు. ఫాస్ట్ బౌలింగ్ యూనిట్‌లో నలుగురు స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్‌లను చేర్చుకోవచ్చు. సిడ్నీ టెస్టులో గాయపడిన జస్ప్రీత్ బుమ్రా ఫిట్‌గా మారతాడని అంతా ఆశించారు. అనుభవజ్ఞుడైన ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ కూడా ఈ మెగా టోర్నీలో ఆడటం చూడవచ్చు. విజయ్ హజారే ట్రోఫీలో షమీ తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్నాడు. ఇది కాకుండా అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్ కూడా టీమ్ ఇండియాతో కలిసి దుబాయ్‌కి ఫ్లైట్‌ని పట్టుకోవచ్చు. అర్ష్‌దీప్ లెఫ్ట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్ కాబట్టి జట్టులో స్థానం దక్కవచ్చు.

# దివ్యాంగులకు ఉపాధి కల్పించడమే జాబ్ మేళా లక్ష్యం

..: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు .

దివ్యాంగుల జాబ్ మేళా ను ప్రారంభించిన కలెక్టర్.



**సంగారెడ్డి, జనవరి 08 ప్రజ బలం ప్రతినిధి :** జిల్లాలోని దివ్యాంగులకు ప్రైవేట్ సెక్టార్ లో ఉద్యోగాలు ఇప్పించి వారికి ఉపాధి కల్పించడం హర్షించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు బుధవారం జిల్లాలోని దివ్యాంగుల కు ఉపాధి కల్పించడం కోసం జిల్లా ఉపాధి కల్పన శాఖ మహిళా శిశు వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ లు సంయుక్తంగా ఏర్పాటు చేసిన జాబ్ మేళాను సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు . .ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిల్లాలోని దివ్యాంగులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఉపాధి కల్పనా శాఖ, జిల్లా మహిళా శిశు సంక్షేమ, వయోవృద్ధులు వికలాంగుల సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో జిల్లాలోని వివిధ కార్పొరేట్ కంపెనీలు ప్రైవేట్ సెక్టార్ కంపెనీలలో వారి అర్హతల మేరకు ఉద్యోగాలు కల్పించడం కోసం ప్రత్యేకంగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు . ఈ అవకాశాన్ని జిల్లాలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దివ్యాంగులు సాధారణ పౌరుల వలె మెరుగైన జీవితం గడపడం కోసం ప్రభుత్వం వివిధ రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకొని దివ్యాంగులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. జాబ్ మేళాలు సుమారు 200 ఉద్యోగాలను 32 కంపెనీలు కల్పించడానికి ముందుకు వచ్చాయన్నారు. జాబ్ మేళాకు సుమారు 156 మంది దివ్యాంగులు హాజరయ్యారని, షార్ట్ లిస్ట్ అయిన అభ్యర్థులు 57, ఎనిమిది మంది అభ్యర్థులకు నియామకం పత్రాలు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో సుమారు ఐదువేల వరకు వివిధ రకాల కంపెనీలు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. వచ్చే నెలలో నిర్వహించే జాబ్ మేళాకు జిల్లాలోని అన్ని కంపెనీలు భాగస్వామ్యం అయ్యేలా చూడనున్నట్లు తద్వారా ఎక్కువమంది దివ్యాంగులకు ఇతర నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. తక్కువ సమయంలో జాబ్ మేళా ఏర్పాటుకు కృషిచేసిన జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి అనిల్ కుమార్జి,ల్లా మహిళా సంక్షేమ అధికారిని లలిత కుమారి లను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, యూత్ ఫర్ జాబ్స్ మేనేజర్ అశ్విన్ , వివిధ కంపెనిల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ మోసాలపై జాగృక్త దివస్ అవగాహన




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 8** :సైబర్ క్రైమ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలోని సింగరేణి మహిళ ఇంటర్ అండ్ డిగ్రీ కాలేజ్ లో సైబర్ మోసాలపై చైతన్య పరిచేందుకు బుధవారం జాగృక్త దివాస్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డి.ఎస్.పి ఎం. వెంకటరమణ మాట్లాడుతూ ముఖ్య%శీ%గా ప్రస్తుత కాలంలో ఎక్కువగా ప్రజలు మోసపోయి చాలా డబ్బులు పోగొట్టుకున్న డిజిటల్ అరెస్టు కు సంబంధించిన సైబర్ క్రైమ్ ఎలా జరుగుతుంది ప్రజలు ఎలా మోసపోతున్నారు అనే దాని గురించి వారికి వివరించారు. అసలు డిజిటల్ అరెస్టు పోలీసులు చేయరని ఒకవేళ అలాంటి డిజిటల్ అరెస్టు కాల్స్ వస్తే వాటికి సైబర్ క్రైమ్ %ఞఞ. ఏఎవతీఏతీఅఎవ. స్త్రశీజ.ఱఅ%, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రస్తుత నేరాల తీరు పై అవగాహన పెంచుకోవాలని తెలియని నెంబర్స్ నుంచి పోన్ కాల్స్ వస్తే సమాచారం ఇవ్వొద్దన్నారు. ముఖ్యంగా వాట్సప్ వీడియో కాల్స్ కు అప్రమత్తంగా ఉండాలని. అత్యధిక లాభాలు వస్తాయనగానే అశపడొద్దు డిజిటల్ అరెస్టులకు భయపడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏ.ఎస్.ఐ మాజీద్ ఖాన్ పోలీస్ సిబ్బంది, కళాశాల యాజమాన్యం విద్యార్థినిలు పాల్గొన్నారు.

# సిరిసిల్ల ఆర్డీవో బదిలీ

**రాజన్న సిరిసిల్ల జిల్లా, 08 జనవరి ,2025,ప్రజాబలం ప్రతినిధి**,నూతన రెవెన్యూ డివిజనల్ అధికారిగా సైదులు.సిరిసిల్ల రెవెన్యూ డివిజనల్ అధికారిగా సైదులు నియామకమయ్యారు. పలువురు ఆర్డీవోలు బుధవారం బదిలీ అయ్యారు. సిరిసిల్ల ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి కీసర కు బదిలీ కాగా, అక్కడ విధులు నిర్వర్తిస్తున్న సైదులు ఇక్కడి రానున్నారు

# కన్సుమర్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ గా ప్రముఖ న్యాయవాది కె.కవిత శ్రీ రెడ్డి




उपभोक्ता आधिकार संरक्षण परिषद
CONSUMER RIGHTS PROTECTION COUNCIL
(Constituted by Consumer Rights Protection & Awareness Trust) Regd. No. : 153/BKIV/2016
Certificate of Appointment
Mr. & Mrs. / Smt. Koppula Kavitha Sri
Consumer Rights Protection Council, appoints you Granted Post as a President (Quality Control)
For the Location : Telangana State
Further I expect you abide all responsibilities to enhance & develop the Consumer Rights Protection in the Society.
Date : 05-01-2025
CRPC No. : 30
JAGO GRAHAK JAGO
National Chairman
CRP Council

ఖమ్మం ప్రతినిది జనవరి 8 (ప్రజాబలం) ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ న్యాయవాది కొప్పుల కవిత. రెడ్డి ని సంస్థ నేషనల్ చైర్మన్ స్వామి కన్సుమర్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ గా నియమించారు . గతంలో కవిత. శ్రీ రెడ్డి చేసిన సేవలను గుర్తించి వారికి ఈ అవకాశం ఇచ్చినట్లుగా సంస్థ నేషనల్ స్వామి తెలిపారు . తనను నమ్మి , సంస్థ లో కీలక భాధ్యతలు అప్పగించినందుకు స్వామికి కృతజ్ఞతలు తెలిపారు . సంస్థ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని , వచ్చే నెల నుంచి జిల్లాల వారీగా కమిటీలు వేస్తామని , వినియోగదారులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య వంతులను చేస్తామని నూతనంగా ఎన్నుకోబడ్డ కన్సుమర్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ కవిత శ్రీ రెడ్డి పేర్కొన్నారు

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

## స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి

## త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం

## కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ జనవరి 8:**స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజాభవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు.

మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ %తీవసఎశీ% ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది.. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు.

దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని, కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు.

అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు.

ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు.

గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది ... భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు.

హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు.

ప్రధానమంత్రి పి ఎం కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది.. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. టి జి రెడ్కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని... దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, జిల్లా కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా నుండి జిల్లా కలెక్టరు గౌతం, అదనపు కలెక్టరు రాధికా గుప్తా, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపల్లి హిందూ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేసి నీటి, లైట్ల వసతి కల్పించాలి.

.....అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి



**సంగారెడ్డి జనవరి 08 ప్రజ బలం ప్రతినిధి:** సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పోతిరెడ్డిపల్లి హిందూ స్మశాన వాటికలో సమస్య లను పరిశీలించిన ఫోరమ్ నాయకులు ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ, పోతిరెడ్డిపల్లి స్మశాన వాటికకి పోతిరెడ్డిపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలు, రెడ్డికాలనీ, విద్య నగర్, బ్యాంకు కాలనీ, 10,11,12 వార్డు లకు చెందిన ప్రజలు అంత్యక్రియలు చేయడానికి పోతిరెడ్డిపల్లి స్మశాన వాటికకు వస్తారని, ఇక్కడ కనీసం నీటి వసతి, చీకటి పడితే లైటింగ్ సదుపాయాలు లేవని, ఉన్న చేతి పంపు బోర్ చెడి పోయిందని, హైమాస్ లైట్ ఉన్న పని చేయడం లేదని వెంటనే అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి పోతిరెడ్డిపల్లి హిందూ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేసి, అంత్యక్రియలకు వచ్చే వారికీ నీటి వసతి, లైటింగ్ సౌకర్యం, రోడ్డు వసతి కల్పించాలని ఫోరమ్ ఫర్ బెట్టర్ సంగారెడ్డి డిమాండ్ చేస్తుందని అన్నారు ఇట్టి కార్యక్రమం లో ఫోరమ్ ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహా కార్యదర్శి పాండురంగం, స్థానికులు మధు, పాండు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక శోభతో ఘనంగా మహా శివరాత్రి జాతర నిర్వహించాలి::ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ 08 జనవరి 2025, ప్రజా బలం ప్రతినిధి, మహాశివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం ఓపెన్ స్లాబ్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు.ఫిబ్రవరి 25 నుంచి ఫిబ్రవరి 27 వరకు 3 రోజుల పాటు మహా శివరాత్రి జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా వేములవాడలో నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు,

భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్ అధికారులకు సూచించారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా అదనపు బస్సులు, పారిశుద్ధ్యం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, కళ్యాణ కట్ట, ధర్మ గుండం, బద్ది పోచమ్మ ఆలయం, హెల్ప్ సెంటర్ , సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేసుకున్న ప్రణాళికను వివరించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని ఆయన సూచించారు.ఫిబ్రవరి 26 న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వేములవాడలో ఫిబ్రవరి 25 నుంచి ఫిబ్రవరి 27 వరకు 3 రోజుల పాటు మాహా జాతర ను వైభవోపేతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.రాజన్న సన్నిధికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. గత మహా శివరాత్రి ఉత్సవాలకు 2 లక్షల 50 వేల మంది భక్తులు వచ్చారని, ప్రస్తుత సంవత్సరం 4 లక్షల కంటే ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఆ స్థాయిలో మనం జాతర ఏర్పాట్లు చేయాలని అన్నారు.జాతరకు వచ్చే భక్తులకు నీడ, త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అన్నారు. జాతర సందర్భంగా పక్కన మున్సిపాలిటీలు, గ్రామాల నుంచి కార్మికులను డిప్యూట్ చేసుకొని జోన్ల వారీగా విభజించే పారిశుధ్య పక్కగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. శివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు స్వచ్ఛంద సంస్థల సహకారంతో మజ్జిగ ప్యాకెట్లు, పాలు అందించేలా దేవస్థాన సంస్థ ఏర్పాట్లు చేయాలని అన్నారు. క్యూ లైన్లలో చేరిన భక్తులకు దర్శనం కోసం అధిక సమయం పట్టే నేపథ్యంలో వారికి పాలు అందించేలా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ సూచించారు.

క్యూలైన్లలో వచ్చే భక్తులకు ప్రధాన ఆలయం ఎంటర్ కాకముందే అవసరమైన మేర టాయిలెట్స్ ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. టాయిలెట్స్ దగ్గర ప్రత్యేక పారిశుధ్య సిబ్బంది కేటాయించి ప్రతి 15 నిమిషాలకు శుభ్రం చేసే విధంగా చూడాలని అన్నారు. శివరాత్రి జాతరకు ఏ ఒక్క భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగడానికి వీలు లేదని, ఈ బాధ్యతను మనమంతా తీసుకోవాలని అన్నారు.శివరాత్రి సందర్భంగా దేవాలయానికి వచ్చే వి.ఐ.పి. లను ప్రత్యేక లైన్ లో తీసుకొని వెళ్ళాలని అన్నారు. ధర్మ గుండం వద్ద గజ ఈత గాళ్లను ఏర్పాటు చేయాలని, అక్కడ నీరు రెగ్యులర్ గా చేంజ్ చేస్తు ఉండాలని తెలిపారు. భక్తులకు వీలైనంత తక్కువ సమయంలో రాజన్న దర్శనం జరిగేలా ఏర్పాట్లు ఉండాలని ఆయన అధికారులకు సూచించారు. జాతరకు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చిన నేపథ్యంలో ఫోన్ సిగ్నల్స్ సమస్య దృష్టిలో ఎయిర్టెల్, బిఎస్ఎన్ఎల్, జియో మొదలగు ఆపరేటర్లతో చర్చించి తాత్కాలిక టవర్ల ఏర్పాటు చేయాలని అన్నారు.

మహాశివరాత్రి జాతర సందర్భంగా ఫిబ్రవరి 25 నుంచి ఫిబ్రవరి 27 వరకు వేములవాడ కు గతం కంటే 30% అధికంగా బస్సు సర్వీసులు నడపాలని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటి కప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని ప్రభుత్వ విప్ సూచించారు.సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, ప్రభుత్వ విప్ అందించిన సూచనలు పాటిస్తూ అధికారులు వివిధ శాఖల మధ్య ఉన్న చిన్న సమన్వయ లోపాలను పరిష్కరించుకొని పకడ్బందీగా జాతర నిర్వహించేందుకు కృషి చేయాలని ఆదేశించారు.

వేములవాడలో ఆలయానికి సమీపంలో అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలు, పొలాలను రైతుల సంపూర్ణ సహకారంతో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, వేములవాడ పట్టణానికి వచ్చే అన్ని ప్రధాన రోడ్లలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చి వేయాలని రోడ్డుకు ఇరు వైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. జాతర విధులు నిర్వహించడానికి వచ్చే సిబ్బందికి, మహాశివరాత్రి జాతర సందర్భంగా వచ్చే ముఖ్య అతిథులకు, వి.వి.ఐ.పి, వి.ఐ.పి లకు వసతి సౌకర్యం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. భక్తుల కోసం అవసరమైన మేర పందిర్లు ఏర్పాటు చేయాలని, ప్రతి పందిరి దగ్గర అవసరమైన భద్రత కల్పించాలని అన్నారు.జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చల్లి వేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరాలలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.మహాశివరాత్రి సందర్భంగా భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని అదనపు కళ్యాణ కట్టలు ఏర్పాటు చేయాలని, బద్ది పోచమ్మ ఆలయం , నాంపెల్లి ఆలయం వద్ద అదనపు క్యూ లైన్లు సిద్ధం చేయాలని, అవసరమైన భద్రత కల్పించాలని, విద్యుత్ అలంకరణ పనులు ఆకర్షణీయంగా చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రధాన ఆలయం, తిప్పాపూర్ బస్టాండ్, కోరుట్ల బస్టాండ్ ,జగిత్యాల రోడ్డు, పార్కింగ్ దగ్గర అవసరమైన హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయాలని అన్నారు. మహా జాతర జరిగే సందర్భంగా మద్యం అమ్మకాలను వేములవాడ పరిసరాలలో నిషేధించాలని అన్నారు.

మహాశివరాత్రి జాగారం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని దానికోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. మహా భారతం, శివ పురాణం మొదలగు భక్తి పర్యంతమైన కార్యక్రమాలు జరిగేలా చూడాలని, జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, ప్రసాదం కౌంటర్ లు మరిన్ని చోట్ల పెట్టాలని అన్నారు. గతం కంటే అధికంగా పార్కింగ్ ప్లేస్ ఏర్పాటు చేయాలని, అక్కడ పోలీసుల కోసం టెంట్, త్రాగు నీటి సరఫరా ఉండాలని అన్నారు. బద్ది పోచమ్మ ఆలయం వద్ద రోడ్డు ఆక్రమణలు కాకుండా డ్రైవ్ పెట్టాలని అన్నారు.

తిప్పాపూర్ చౌరస్తా దగ్గర సాయంత్రం ఉండే మార్కెట్ జాతర సమయంలో ఉండకుండా ముందస్తు సమాచారం సంబంధిత వ్యాపారులకు అందజేయాలని ఎస్పీ మున్సిపల్ అధికారులకు సూచించారు.

వేములవాడ ఆలయం ప్రధాన అర్చకులు భీమ శంకర శర్మ మహాశివరాత్రి జాతర సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను వివరించారు. ఫిబ్రవరి 25, 2025 న రాత్రి ఏడు గంటలకు ప్రభుత్వం, రాత్రి 7 గంటల 30 నిమిషాలకు పట్టు వస్త్రాల సమర్పణ, తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే పట్టు వస్త్రాల సమర్పణ ఉంటుందని, ఫిబ్రవరి 26,2025 తెల్ల వారుజామున 12 గంటల నుంచి 2.30 గంటల వరకు పుర జనులకు సర్వదర్శనం, తెల్లవారు జామున 2.30 గంటల నుంచి ఉదయం 3.30 గంటల వరకు ప్రజా ప్రతినిధులు స్థానిక అధికారులకు దర్శనం, ఉదయం 3.30 నుంచి 3.40 గంటల వరకు మంగళ వాయిద్యంలో ప్రదర్శన, ఉదయం 3.40 నుంచి 4.30 గంటల వరకు సుప్రభాతం సేవ మరియు ఆలయ శుద్ధి, ఉదయం 4.30 నుంచి 6 గంటల వరకు ప్రాతకాల పూజ/అనువంశిక అర్చకుల దర్శనం ఉంటుందని తెలిపారు.

మహాశివరాత్రి ఫిబ్రవరి 26, 2025 , సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు శివదీక్ష స్వాముల దర్శనం, సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మహా లింగార్చన (స్వామివారి కళ్యాణ మండపంలో) అనువంశిక బ్రాహ్మణోత్తముల దర్శనం , రాత్రి 11.35 నిమిషాలకు లింగోద్భావ కాలం నందు శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వాక ఏకాదశ రుద్రాభిషేకము నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, అదనపు ఎస్పీ శేషాద్రి రెడ్డి, ఈ.ఓ వినోద్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారి రాజేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు,సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ప్రజా ప్రతినిధులు సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో లడ్డూ తయారీ కేంద్రాన్ని తనిఖీ



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ, 08 జనవరి 2025,ప్రజా బలం ప్రతినిధి,శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం తనిఖీ చేశారు. మహాశివరాత్రి జాతర సమన్వయ సమావేశం అనంతరం విప్, కలెక్టర్, ఎస్పీ తదితరులు ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ ఈవో వినోద్ రెడ్డి శాలువాలతో సన్మానించి, స్వామి వారి ప్రసాదాన్ని అందజేయగా, అర్చకులు ఆశీర్వచనం చేశారు. అనంతరం విప్, కలెక్టర్ తదితరులు లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. స్టోర్ రూం, లడ్డూ తయారీకి వినియోగించే పదార్థాలు, నెయ్యి, తయారీ విధానం, పరిసరాలు తనిఖీ చేశారు. రోజు ఎంత నెయ్యి వినియోగిస్తున్నారు, ఎన్ని లడ్డూలు రోజు సిద్ధం చేస్తారు? ఎంత మంది సిబ్బంది పని చేస్తున్నారో ఆరా తీశారు. లడ్డూ ప్రసాదం తయారీ కేంద్రాన్ని పూర్తిగా ఆధునీకరించాలని, భక్తుల సంఖ్యకు అనుగుణంగా ప్రసాదం అందేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. నాణ్యత, పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు.

## టోల్ ప్లాజా సిబ్బందికి రోడ్ సేఫ్టీ పై అవగాహన




ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 8:మందమర్రి పట్టణంలోని టోల్ ప్లాజా సిబ్బందికి రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పించారు. బుధవారం టోల్ ప్లాజా వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టోల్ ప్లాజా సిబ్బందికి రోడ్డు భద్రతపై సరేనా అవగాహన కలిగి ఉండాలన్నారు. నేషనల్ హైవే పై ఎలాంటి యాక్సిడెంట్లు జరగకుండా సరైన భద్రత సేఫ్టీ గుర్తులను రోడ్లపై పెట్టాలని కోరారు. యాక్సిడెంట్లు జరిగినప్పుడు నేషనల్ హైవే పెట్రోలింగ్ సిబ్బంది వెంటనే ప్రమాదం జరిగిన చోటుకు వెళ్లి అక్కడ సరైన గుర్తులు పెట్టాలని వెంటనే అంబులెన్స్ లో వారిని హాస్పిటల్ కు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాసిపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ నేషనల్ హైవే సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన శిక్షలు -బెల్లంపల్లి సబ్ డివిజన్ అదనపు ఎస్సై నూనె శ్రీనివాస్




ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 8:బడికి వెళ్లాల్సిన పిల్లలను పని పిల్లలుగా ఎవరైనా పెట్టుకుంటే వారికి కఠిన శిక్షలు తప్పవని బెల్లంపల్లి సబ్ డివిజన్ అదనపు ఎస్సై నూనె శ్రీనివాస్ హెచ్చరించారు. జనవరి 31 వరకు పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించే ఆపరేషన్ స్మైల్ లో భాగంగా గురువారం మందమర్రి మార్కెట్ ఏరియాలోని దుకాణాలలో సిబ్బందితో కలిసి శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణ సముదాయాలలో మైనర్ బాలలను పనిలో పెట్టుకోకూడదని, పసి పిల్లలతో పనులు చేపిస్తూ వ్యాపారాలు చేస్తున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులలో భాగంగా పనులకు వెళ్తున్న పిల్లలను గుర్తించి పాఠశాలకు పంపించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. విద్యాలయాలకు దూరమై కూలి పనులకు వెళ్తున్న బాల బాలికలను గుర్తించి ఇద్దరిని తంగళ్ళపల్లి పాఠశాల, నలుగురిని రామకృష్ణాపూర్ పాఠశాలలో చేర్పించామన్నారు. ఎవరైనా స్కూలుకు వెళ్లకుండా పనికి వెళ్తే వారిని గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 112 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా కమిటీ నియామకం



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 8:తెలంగాణ రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా పృథ్వి మంగళవారం రాత్రి నియమితులయ్యారు. అసోసియేట్ అధ్యక్షులుగా నవీన్ రెడ్డి, సంపత్, ఉపాధ్యక్షులుగా సునీల్, దుర్గాభవాని, శెర్పాల్ నాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సైదిరెడ్డి ఫారుక్ కార్యదర్శులుగా చంద్రకళ, నవీన్, మహేందర్, అభిలాష్. సంయుక్త కార్యదర్శిగా బలరాం వినయ్, రవి, విజయ్ కుమార్, కోశాధికారిగా శ్యామ్ సన్వాల్, నియమితులయ్యారు, కార్యవర్గ సభ్యులుగా మహేందర్, వినయ్, నరసింహ, రతన్ రాజా ఎన్నికయ్యారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిక్షం ప్రకటించారు. ఈ ఎన్నికల కార్యక్రమానికి తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రాములు, ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, సెక్రెటరీ జనరల్ జనరల్ పూల్ సింగ్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువచ్చేలా కృషి చేస్తూ సంఘం సభ్యుల సమస్యల పరిష్కారానికి ఉంచాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేలా కృషి చేస్తూ ప్రభుత్వంతో సమన్వయంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిజిటిఏ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రాజేష్, సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్, అసోసియేట్ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

